అనుదినం... జనస్వరం


www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 29-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 241 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



క్యాబినెట్ వివరాలు వెల్లడిస్తున్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

జహీరాబాద్‌కు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ

3,245 ఎకరాల్లో రూ.2,361 కోట్లతో మౌలిక సదుపాయాలు

రాష్ట్రంలో 10 సిటీల్లో 31 ప్రయివేటు

ఎఫ్ఎం ఛానళ్లు : కేంద్రమంత్రివర్గం ఆమోదం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. జహీరాబాద్ టౌన్‌కు ఈశాన్యంలో 9 కిలో మీటర్ల దూరంలో ఈ స్మార్ట్ సిటీని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపింది. బుధవారం నాడిక్కడ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్రమంత్రి వర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎన్ఐసీడీపీ) ...13లో

విద్యుత్ అమరుల స్ఫూర్తితో ఐక్యపోరాటం

వామపక్ష నేతల పిలుపు

కాంగ్రెస్ ప్రజారంజక పాలన అందించాలి : కూనంనేని

ప్రపంచబ్యాంకు ఆదేశాలు అమలు చేయొద్దు : జూలకంటి

బషీర్‌బాగ్ అమరవీరుల స్థూపానికి నివాళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యపోరాటాలు చేయాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. ప్రజలపై భారాలు వేయొద్దనీ, రైతులు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ అమరవీరుల 24వ వర్ధంతి సందర్భంగా వామపక్ష, కమ్యూనిస్టు పార్టీల నేతలు బుధవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఉన్న షహీద్‌చౌక్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 'జోహార్ రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి అమరవీరులకు జోహార్ జోహార్, ప్రపంచబ్యాంకు విధానాలు నశించాలి' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. 2000, ఆగస్టు 28న విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలను రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష శ్రేణులు స్మరించుకున్నాయి.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ...13లో



నేనెలాంటి తప్పూ చేయలేదు

నిజం నిలకడమీద తెలుస్తుంది

న్యాయం, ధర్మం కచ్చితంగా గెలుస్తాయి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



నిజం నిలకడ మీద తెలుస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. తానెలాంటి తప్పూ చేయలేదని ఆమె అన్నారు. న్యాయం, ధర్మం కచ్చితంగా గెలుస్తాయని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి కవితకు సుప్రీంకోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె బుధవారం సాయంత్రానికి హైదరాబాద్‌కు చేరుకున్నారు. తొలుత శంషాబాద్ విమానాశ్రయంలో, ఆ తర్వాత బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో బీఆర్ఎస్ శ్రేణులు కవితకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... న్యాయమైన పోరాటం ఎప్పటికైనా విజయం సాధిస్తుందని అన్నారు. లిక్కర్ కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాక్షేత్రంలో ఇంకా బలంగా పని చేస్తాననీ, నిజం తేలేవరకూ నికరంగా పోరాటం చేస్తానని ...5లో

నా కుటుంబం కబ్జా చేసినా కూల్చేయిస్తా..

చెరువుల ఆక్రమణలపై నిజనిర్ధారణ కమిటీ

ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఎవరి నిర్మాణాలున్నా ఉపేక్షించం

జలాశయాల్లో నిర్మాణాలకు అనుమతిచ్చిన అధికారులపై విచారణ

లోక్‌సభ ఎన్నికలకు, కవిత బెయిల్‌కు సంబంధముంది :

మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో నా కుటుంబ సభ్యులు కబ్జా చేసినా దగ్గరుండి కూల్చేయిస్తా. కూల్చివేతలపై ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గేది లేదు. పార్టీలకు సంబంధం లేకుండా హైడ్రా పని చేస్తుంది. సీడబ్ల్యూసీ సభ్యులు పల్లంరాజు నిర్మాణాన్నే హైడ్రా మొదట కూల్చేసింది. జన్వాడ ఫామ్‌హౌస్ లీజుకు తీసుకున్నట్టు అఫిడవిట్‌లో కేటీఆర్ ప్రస్తావించలేదు. లోక్‌సభ ఎన్నికలకు, కవిత బెయిల్‌కు సంబంధముందన్న చర్చ జరుగుతోంది" అని హైదరాబాద్ లోని సచివాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాసంస్థల ముసుగులో కబ్జా చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. చెరువుల్లో ఆక్రమణల తొలగింపే తొలి ప్రాధాన్యమని తేల్చి చెప్పారు. ప్రస్తుతానికి హైదరాబాద్‌కు మాత్రమే హైడ్రా పరిమితం అని స్పష్టం చేశారు. ఒవైసీ కాలేజీ విషయంలో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని విద్యాసంవత్సరం నష్టపోకుండా సమయం ఇచ్చామని తెలిపారు. జలాశయాల్లోని ఆక్రమణలపై అధ్యయనం చేస్తున్నామని సీఎం తెలిపారు. ప్రజాప్రతినిధులు ఆదర్శంగా ఉండాలనీ, అందుకే వారి నిర్మాణాలపై దృష్టి పెట్టామని చెప్పారు. హైడ్రా ఏర్పాటుకు చట్టం అవసరం లేదనీ, జీవో ఉంటే చాలని పేర్కొన్నారు. జీవో 111పై సుప్రీంకోర్టు, ఎన్‌జీటీ మార్గదర్శకాల మేరకు నడుచుకుంటామని ...13లో

మిలియన్ మార్చ్ తరహాలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

డిసెంబరు 9న లక్షలాది మంది సమక్షంలో వేడుక 6లో..

పదేండ్లు అధికారంలో ఉన్న పాలకులకు ఎందుకు గుర్తుకురాలేదు :తెలంగాణ తల్లి విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో సీఎం రేవంత్



ప్రభుత్వోద్యోగులపై యూపీఎస్ వల

నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై బీజేపీ నజర్

ఉద్యోగుల్లో కమలానికి తగ్గుతున్న ఆదరణ

సార్వత్రిక సమరంలో

ఇండియా బ్లాక్‌కే అధిక పోస్టల్ ఓట్లు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్)పై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. జాతీయ పెన్షన్ పథకం (ఎన్‌పీఎస్)పై ప్రభుత్వోద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తిని చల్లార్చేందుకే యూపీఎస్‌ను కేంద్రం తెరపైకి తీసుకొచ్చిందని విమర్శించాయి. ఎన్‌పీఎస్ కంటే యూపీఎస్ మెరుగైనదని చెప్పుకునేందుకు ఎన్డీఏ ప్రభుత్వం అష్టకష్టాలు పడుతోంది. నిన్న మొన్నటి వరకూ ప్రభుత్వోద్యోగుల్లో అత్యధికులు బీజేపీ మద్దతుదారులే అయినందున వారిలో ఆగ్రహాన్ని చల్లార్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రభుత్వంపై ఆగ్రహం కారణంగానే ఉద్యోగులు ప్రతిపక్షాల వైపు చూస్తున్నారని బీజేపీకి ...13లో



పీఎంఎల్ఏ కేసులోనూ ఆ సూత్రం వర్తిస్తుంది

సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు

న్యూఢిల్లీ : 'బెయిల్ అనేది ఓ నిబంధన. జైలు అనేది మినహాయింపు' అనే సూత్రం మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద నమోదైన కేసులకూ వర్తిస్తుందని సుప్రీంకోర్టు బుధవారం చారిత్రక తీర్పు చెప్పింది. దేశవ్యాప్తంగా ఈడీ కేసుల్లో అరెస్టయి జైళ్లలో మగ్గుతున్న నిందితులకు సంబంధించిన కేసులపై ఈ తీర్పు ప్రభావం చూపుతుంది. అక్రమ మైనింగ్ కేసులో అరెస్టయిన ప్రేమ్ ప్రకాష్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేకే విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌కు ప్రేమ్ ప్రకాష్ సహాయకుడన్న ఆరోపణలు ఉన్నాయి. పిటిషనర్ ప్రకాష్ గత 18 నెలల నుండీ జైలులోనే ఉన్నారని న్యాయస్థానం గుర్తు చేసింది. 'బెయిల్ అనేది నిబంధన. జైలు అనేది మినహాయింపు అనే సూత్రం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద ఉన్న ప్రాథమిక హక్కుల్లో ఓ భాగం. చట్టంలోని నిబంధనలను పాటించిన తర్వాత మాత్రమే స్వేచ్ఛ లేకుండా ...13లో



మళ్లీ తెరుచుకున్న సాగర్ గేట్లు

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి

ప్రజాపంపిణీ ద్వారా తొమ్మిది రకాల సరుకులివ్వాలి

కేంద్ర బడ్జెట్‌లో ఉపాధికి రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి:

ఏఐఏడబ్ల్యూయూ సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశ సంపదలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయ కార్మికులకు మేలు చేసేందుకు దేశవ్యాప్తంగా ...13లో

వంట నూనెలపై దిగుమతి సుంకం పెంపు..



నిటి ఆయోగ్ ప్రతిపాదన

పండుగలకు ముందు మరో బాదుడు

మోడీ సర్కారు తీరుపై గృహిణులు, మహిళా సంఘాల ఆగ్రహం

న్యూఢిల్లీ : పండుగలకు ముందు గృహిణులపై భారం పడనున్నది. ఇప్పటికే జేబులపై నిత్యావసరాల ధరలు శిరోభారమయ్యాయి. దీనికి తోడు ఇప్పుడు నూనెలపై అదనపు భారం పడనున్నట్టు సంకేతాలు వస్తున్నాయి. వంట నూనెల దిగుమతులపై సుంకాన్ని పెంచాలని నిటి ఆయోగ్ సూచించింది. పైకి మాత్రం భారత్‌లో వంట నూనెల చమురు ఉత్పత్తిని పెంచడానికి రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటుగా ఆయోగ్ క్లస్టర్ ఆధారిత సీడ్ హబ్ విధానం, బయో ఫోర్టిఫైడ్ నూనెగింజల రకాలను ప్రోత్సహించడం, కొత్త టెక్నాలజీల స్వీకరణ, ప్రాసెసింగ్, రిఫైనింగ్ ద్వారా విలువ జోడింపు వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించాలని కేంద్రానికి సూచించినట్టు చెబుతోంది. దేశంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి బహుముఖ వ్యూహం చేపట్టాలని తెలిపింది. వాస్తవానికి భారత్‌లో వినియో గించే ఆహార చమురు కోసం 55-60 శాతం దిగుమతులపై ఆధారపడుతుంది. గత దశాబ్దంలో తలసరి ఎడిబుల్ ఆయిల్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. ఈ పెరుగుదల దేశీయ ఉత్పత్తిని అధిగమించిందని ఆందోళన వ్యక్తం చేసింది. 2022-23లో నూనెల దిగుమతి పరిమాణం 67 శాతం పెరిగి 16.5 మెట్రిక్ టన్నులకు చేరుకుంది.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఊరట

ఆయన ఇంజినీరింగ్ కాలేజీలకు 'హైడ్రా' నోటీసులు

హైకోర్టులో రిట్ పిటిషన్

ఏడ్రోజుల వరకు కూల్చివేతలు చేపట్టొదంటూ హైకోర్టు ఉత్తర్వులు

13లో..



ఆక్రమణదారుల వివరాలు సేకరించాలి

జీహెచ్ఎంసీ అధికారులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలు

రాంనగర్ మణెమ్మ గల్లీలో పర్యటన

5లో..



క్రికెట్‌పై నేతల కన్ను



సంఘాలపై ఆధిపత్యం కోసం తాపత్రయం

బంధువులు, సన్నిహితులతో కలిసి పెత్తనం

ప్రేక్షక పాత్రకే పరిమితమవుతున్న ఆటగాళ్లు



న్యూఢిల్లీ : మన దేశంలో ప్రజలను అర్థం చేసుకోవాలంటే మీకు క్రికెట్, బాలీవుడ్, రాజకీయాలు...ఈ మూడింటిపై కనీస అవగాహన అవసరం. ఎందుకంటే ఏవైనా రెండు కొత్త ముఖాలు బస్సులోనో, రైలులోనో లేదా విమానంలో నూ కలిశాయనుకోండి... ఈ మూడింటిలో ఏదో ఒక దానిపై చర్చ మొదలు కావాల్సిందే. ఇక్కడ క్రికెట్ అంటే మతం. సచిన్ టెండూల్కర్ దేవుడు. విరాట్ కోహ్లీ మహారాజు. ఈ దేశంలో డబ్బు, పవర్, పేరు ప్రతిష్టలకు క్రికెట్ గ్యారంటీ ఇస్తుంది. ఈ మూడూ గ్యారంటీగా దొరికినప్పుడు రాజకీయ నాయకులు అక్కడి నుంచి ఎందుకు దూరంగా వెళతారు? ఇదీ మన దేశంలో క్రికెట్‌కు ఉన్న హోదా, పలుకుబడి. అసలు దేశంలో క్రికెట్‌కు ఉన్న శక్తి ఏమిటో తెలుసుకుంటే రాజకీయ నాయకులకు సైతం అదంటే ఎందుకంత మోజో అర్థమవుతుంది.

ఎన్ఎఫ్ఎల్ తర్వాతి స్థానం ఐపీఎల్‌దే

ప్రపంచంలో అతి పెద్ద క్రికెట్ లీగ్ ఐపీఎల్. 2003 నుంచి 2027 వరకూ ఐపీఎల్ ప్రసార హక్కులను అక్షరాలా రూ.48,390 కోట్లకు విక్రయించారు. ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐకి రూ.118 కోట్లు ముడతాయి. ప్రపంచంలో ...3లో



ఢిల్లీ మద్యం కేసులో సీబీఐ చార్జిషీట్‌పై విచారణ వాయిదా

న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌పై విచారణ వాయిదా పడింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌పై విచారణను సెప్టెంబర్ 11 తేదీకి వాయిదా వేసినట్లు ఢిల్లీ రౌస్ అవెన్యూ ట్రయిల్ కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా బుధవారం తెలిపారు. బుధవారం ట్రయల్ కోర్టు చేపట్టిన విచారణకు ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఇతర నిందితులు వర్చువల్‌గా హాజరయ్యారు. సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌లో కొన్ని డాక్యుమెంట్స్ సరిగా లేవని, కోర్టు రికార్డుల నుంచి బెస్ట్ క్వాలిటీతో ఉన్న పత్రాలను ఇవ్వాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరారు. సెప్టెంబర్ 4 లోపు నిందితుల తరపున న్యాయవాదులు అడుగుతున్న డాక్యుమెంట్లను అందజేయాలని న్యాయమూర్తి కావేరి భవేజా సీబీఐని ఆదేశించారు. అనంతరం విచారణను సెప్టెంబర్ 11కి వాయిదా వేశారు.

డీఎంకే ఎంపీకి ఈడీ రూ. 908 కోట్ల జరిమానా

చెన్నై : విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ఉల్లంఘన కేసులో ఐదు సార్లు డీఎంకే ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి,వ్యాపారవేత్త అయిన జగత్రక్షకన్‌కు ఈడీ రూ.908 కోట్ల పెనాల్టీ విధించింది. ఫెమా చట్టంలోని 37వ సెక్షన్ ప్రకారం 2020 సెప్టెంబర్‌లో సీజ్ చేసిన రూ.89.19 కోట్ల మొత్తాన్ని జప్తు చేసినట్లు ఈడీ తెలిపింది. ఈ నెల 26న వచ్చిన తీర్పు మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం అరక్కోణం లోక్‌సభ స్థానం నుంచి 76 ఏళ్ల జగత్రక్షకన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జగత్రక్షకన్, ఆయన కుటుంబానికి తమిళనాడులో కాలేజీలు, ఆసుపత్రులు ఉన్నాయి. ఇటీవల చేసిన దాడుల్లో ఎంపీ నివాసం, కార్యాలయాల నుంచి రూ 20 కోట్ల లెక్కల్లో లేని నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.

సందీప్ ఘోష్‌పై ఐఎంఎ వేటు

కొల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన నేపథ్యంలో ఆర్‌జి కర్ మెడికల్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌పై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) కీలక నిర్ణయం తీసుకొంది. సందీప్ ఘోష్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. జూనియర్ వైద్యురాలి మృతదేహాన్ని గుర్తించిన వెంటనే అతడు పోలీసులకు సమాచారం అందించడంలో విఫలం కావడంతో పాటు అతని అవినీతి చర్యలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. అనాథ శవాలను కూడా సందీప్ ఘోష్ విక్రయించేవాడని.. బంగ్లాదేశ్‌కు అక్రమంగా ఔషధాలను ఎగుమతి చేసేవాడని విమర్శలు వెల్లువెత్తున్న తరుణంలో.. ఐఎంఏ ఈ నిర్ణయం తీసుకుంది. క్రమశిక్షణా కమిటీ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని నిర్ణయించడంతో ఈ చర్యకు ఉపక్రమించినట్లు ఐఎంఎ ప్రకటనలో పేర్కొంది. ఈ ఆరోపణల నేపథ్యంలో ఇప్పటికే అతడిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఇటీవల అతడి ఇంట్లో 11 గంటల పాటు సోదాలు నిర్వహించింది. ఘోష్‌ను ప్రశ్నించింది.

వర్క్ పర్మిట్ల కుదింపుపై కెనడాలో భారత విద్యార్థుల ఆందోళన

ఒట్టావా : బయట దేశాల నుంచి వచ్చే విద్యార్థుల వర్క్ పర్మిట్లను బాగా కుదించివేస్తూ కెనడా ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కొత్త విధానంపై వందలాది మంది భారతీయ విద్యార్థులు రాజధాని అట్టావా వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. ట్రూడో విధానాలు తమ భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇమ్మిగ్రేషన్ విధానంలో తెచ్చిన మార్పుల వల్ల 70 వేల మందికి పైగా వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు కెనడా నుంచి బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమైన ట్రూడో ప్రభుత్వం వలస కార్మికులే దీనికి కారణమన్నట్లు చూపుతోంది. ప్రపంచ వ్యాపితంగా మితవాద ప్రభుత్వాలు అనుసరిస్తున్న సంకుచిత జాతీయవాదాన్నే కెనడాలోని మితవాద ట్రూడో ప్రభుత్వం అనుసరిస్తోంది. నిరసనల్లో భారతీయ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని స్థానిక మీడియా తెలిపింది.

REN AGRO CHEMICALS PVT LTD

NOTICE: In Order to make the Indian Farming Commodity Internationally Comparative ren Agro Chemicals Pvt Ltd as brings the Following 100% Water Soluble Mixture Fertilizers as per the Orders Dated 24-10-2015 Issued by the Ministry of Agriculture & Farmer Welfare Govt of India, New Delhi.

S.No	Name of the Fertilizer	Total N (%)	Total P (%)	Total K (%)
1	NPK 19:19:19	19	19	19
2	NPK 13:40:13	13	40	13

Salient Features: 1.100% Water Soluble **2.** Improves the Quality and yield of the produce. **3.** Suitable to use through Drip irrigation and foliar spray application. Packing Available 1kg To 50kg.

ren Agro Chemicals Pvt Ltd, 5-9-19/18, Upstairs, Besides Hotel Anmol, Opp: Secretariat,Saifabad, Hyderabad- 500063. Telangana.

SOUTH INDIAN Bank

బ్రాంచ్ చిరునామా: డోర్ నెం.2-32/4, కరుణగిరి షాపింగ్ కాంప్లెక్స్, పెద్ద తాండ గ్రామపంచాయతీ, గాంధీ చౌక్, ఖమ్మం, తెలంగాణ-507003. బ్రాంచ్ మెయిల్ ఐడి:br1022@sib.co.in

బ్రాంచ్‌లో తనఖాపెట్టిన బంగారం వేలం

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత ... 102265300000426 మరియు 102265300000085 కొరకు **31-08-2024**న మ.12.00గం.ల నుండి మ.03.00గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును. మరింత సమాచారం కోసం దయచేసి ఆక్షన్ టైగర్ వారిని 6352632523 పై సంప్రదించండి.

సం/- మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

AVN INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
Accredited by NAAC & NBA
An Autonomous Institute, Affiliated to JNTU Hyderabad.
Koheda Road, Ibrahimpatnam (M), R.R.Dist, T.S. 501510
Ph: 9248011441/2/6/8, Website: www.avniet.ac.in

TGEAPCET SPOT ADMISSIONS A.Y. 2024-25

Few seats are available in I year B.Tech
in **CSD | CSC | AI&DS | ECE | Civil | MECH**

Interested candidates are requested to attend on **02-09-2024 at 10.00 A.M.** with all original certificates at college campus. Above seats will be filled as per Spot admission guidelines given by Convenor TGEAPCET-2024.

Sd/- CHAIRMAN
AVN Group of Institutions

దేవాదాయ ధర్మాదాయశాఖ తెలంగాణ ప్రభుత్వము

శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానము

వెలుగుగుట్ల, ఐడిఎ, ఉప్పల్ మం. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ

కమీషనర్ కార్యాలయం, దేవాదాయ ధర్మాదాయశాఖ, తెలంగాణ, హైదరాబాద్.
అనుబంధం-1, నమూనా ఫారం-1, నిబంధన 4 (1) చూడగలరు.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, దేవాదాయశాఖ చట్టం 1987 (సవరించబడిన చట్టం (30/87) తెలంగాణ ఆర్డినెన్స్ నెం. 3/2017ననుసరించి) సెక్షన్ 15 ఉప సెక్షన్ (2)కు లోబడి వంశపారంపర్యంకాని ధర్మకర్తల మండలి నియామకం ఈ దేవాలయమునకు నియమించబడును.

కావున ఆసక్తిగల అభ్యర్థులు ధర్మకర్తల నియామకం కొరకు దరఖాస్తులను సెక్షన్ 17 సంబంధి ఉప-సెక్షన్ (3) ననుసరించి నిర్ణీత ఫారం (ఫారం-II) ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి (20) రోజులలోపు శ్రీయుత కమీషనర్ దేవాదాయ, ధర్మాదాయశాఖ, హైదరాబాద్/ శ్రీయుత సహాయ కమీషనర్ దేవాదాయ, ధర్మాదాయశాఖ (రంగారెడ్డి) మేడ్చల్ జిల్లా వారికి పంపవలెను. మెమో నెం. ఎఫ్ 4/9674/2024, తేది : 22-08-2024, శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానము, వెలుగుగుట్ల, ఉప్పల్ (మం) మేడ్చల్ జిల్లా.

DIPR. R.O.No.3349-PP/CL/ADVT/1/2024-25, Dt. 28-08-2024

సం/- ఎం.ఎం.డి. కృష్ణవేణి, అడిషనల్ కమీషనర్.

SAMSKRUTI COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY
(Approved by AICTE-New Delhi & Affiliated by JNTUH)
AN AUTONOMOUS INSTITUTION
Accredited by NBA & NAAC With 'A' Grade

TGEAPCET-2024 SPOT ADMISSIONS

Eligible and interested candidates may obtain application form from the college or download it from the website (**www.samskruti.ac.in**) between **30-08-2024** and **01-09-2024**.This is for the spot admissions against vacant seats in the following programs:

CSD / CSIT/ ECE / EEE

The last date for submission of application is **01-09-2024** up to **4.00 P.M.** Candidates who have submitted their applications are required to attend the spot admissions on **02-09-2024** at the college campus. Please bring your original certificates and the required fees. Spot admissions will be conducted as per the guidelines of the Convenor, TGEAPCET-2024.

Ghatkesar Municipality, Medchal District, Hyderabad-501301.
Date: 29-08-2024 **Mob : 9701368992** Sd/ principal

SRI INDU Institute of Engg. & Tech. College Code **INDI**
(An Autonomous Institution under UGC, New Delhi)
Estd. 2007 Accredited by NBA and NAAC with A+ Grade | Recognized under 2(f) of UGC Act 1956. | A Non Minority Institution
Approved by AICTE, New Delhi. | Affiliated to JNTUH, Hyderabad.
Main Road, Sheriguda (V), Ibrahimpatnam (M), R. R. Dist. | Ph: 9347187999, 9640590999.

B.TECH I YEAR SPOT ADMISSIONS NOTIFICATION 2024 - 25

Vacancies in the following branches in B. Tech are available under Spot Admissions:

CIVIL	ECE	CSE-CS	CSE-IOT

Applications are invited from eligible candidates who can attend with all the Original certificates on or before **02.09.2024 by 03.00 PM** in the college premises. The students who have not taken admission anywhere so far are only eligible. Selected candidates have to pay the tuition fee of **Rs. 95,000/-** excluding Admission fee. Eligibility – TGEAPCET 2024 qualified and passed intermediate or equalent with MPC group.

Date: 28-08-2024 Sd/- Principal

POTIS POWER PROJECTS LIMITED
(CIN NO.L05004TG1992PLC014040)
Regd Off: Plot No.172, Road No.8, Dhanalaxmi Colony, Mahendra Hills, East Marredpally, Secunderabad-500026 Ts India, Tel No.040-43460684, Email: pppl93@yahoo.com

Notice of 32nd the Annual General Meeting u/s 96 of Companies Act, 2013
Book Closure dates under Section 91 of Companies Act, 2013
The Notice of AGM is hereby given that:

.The 32nd Annual General Meeting (AGM) of the Company will be held on Monday the 30th September, 2024 at 12.00 Noon at plot no.9, P&T Colony,2nd Floor, Trimulgherry, (Land Mark, opp: to RTA OFFICE ROAD, 3rd LEFT, SECUNDERABAD-500 015. TS India, To transact the business specified in the Notice of AGM.

2. Electronic Copies of the Notice of AGM and Annual Report for the year 2023-2024 have been sent to all the Members whose email id's are registered with the Company / Depository Participant. Physical copies of the Notice of AGM and Annual Report for the Year 2023-2024 have been sent to all the Members to their registered address in the permitted mode.

A) BOOK CLOSURE:

3. The Register of Members and the Share Transfer books of the Company will remain closed on 29th & 30th September, 2024, for Annual Closing for the purpose of Annual General Meeting to be held on Monday, 12.00 Noon the 30th September, 2024.

FOR POTIS POWER PROJECTS LIMITED
Sd/- (O.KRISHNA REDDY)
MANAGING DIRECTOR
Place : Secunderabad
Date : 27-08-2024

Can Fin Homes Ltd — కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచ్ ఆఫీస్: 2-52/88, సాయి తేజ ఎన్‌క్లేవ్, జీపీఆర్ఏ క్వార్టర్స్ రోడ్, ఇందిరానగర్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032. ఫోన్: 040-40179219/ 23000030.
ఇ-మెయిల్: gachi.bowli@canfinhomes.com, CIN: L85110KA1987LC008699

అనుబంధం-4-ఎ (రూల్ 8(6) కి సంబంధించిన నిబంధనలను చూడుము)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ... **27-08-2024** ... రూ.60,34,830/- ... **తేది: 11-09-2024**న ... రూ.58,50,000/- ... రూ.5,85,000/- ...

తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ... సర్వే నెం. 218, 219లో 1350 చ.అ.ల ... 4వ అంతస్తులో ... తూర్పు: ... దక్షిణం: ... పడమర: ...

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలు ... (https://www.canfinhomes.com/SearchAuction.aspx) ... https://sarfaesi.auctiontiger.net ...

తేది: 29.08.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

AURORA SCIENTIFIC AND TECHNOLOGICAL INSTITUTE, GHATKESAR
Aushapur(V), Ghatkesar(M), Medchal Dist., Telangana-501301(Code: AURG, Estd: 2003)

EAPCET SPOT ADMISSION NOTIFICATION

Courses Offered : CSE, AI&ML, ECE, MECH

Applications are invited from eligible candidates those who are qualified / not qualified in **EAPCET 2024** need to submit the application form on or before **02-09-2024** at above college or **Aurora Consortium**, St. No.12, Chikkadpally, Hyderabad - 20. Spot admissions will be held on **02-09-2024**

Contact: 91000 00049 / 91000 00499
www.aurora.in — Seats will be allotted as per the spot guidelines of EAPCET-2024

ERGON POWER CORPORATION LIMITED
(CIN NO.L40300AP1988PLC008213)
Regd Off: Plot No.9, P&T Colony, 2nd floor Trimulgherry, Secunderabad-500 015, Ts India, Tel No.040-43460684, Email: epcl2011@yahoo.com

Notice of 36th Annual General Meeting u/s 96 of Companies Act, 2013
Book Closure dates under Section 91 of Companies Act, 2013
The Notice of AGM is hereby given that:

1.The 36thAnnual General Meeting (AGM) of the Company will be held on Monday the 30th September, 2024 at 11.30 AM, at plot No.9, P&T Colony,2ND Floor, Trimulgherry, (Land Mark, opp: to RTA OFFICE ROAD, 3RD LEFT, SECUNDERABAD-500 015 TS India, To transact the business specified in the Notice of AGM.

2. Electronic Copies of the Notice of AGM and Annual Report for the year 2023-2024 have been sent to all the Members whose email id's are registered with the Company / Depository Participant. Physical copies of the Notice of AGM and Annual Report for the Year 2023-2024 have been sent to all the Members to their registered address in the permitted mode.

A) BOOK CLOSURE:

3. The Register of Members and the Share Transfer books of the Company will remain closed on 29th and 30th September, 2024, for the purpose of Annual General Meeting to be held on 30th September, 11.30 AM, Monday 2024.

FOR ERGON POWER CORPORATION LIMITED
Sd/- (O.KRISHNA REDDY)
MANAGING DIRECTOR
Place : Secunderabad
Date : 27-08-2024

FEDBANK FINANCIAL SERVICES LIMITED — ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: యూనిట్ నెం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నెం.71ఏ, పోవై, పాస్పోలి, ముంబయి-400087

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసు లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు ది సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ... 19.06.2024 ... రూ.30,29,748/- ... 22 ఆగస్ట్, 2024 ... SARFAESI ... 27 ఆగస్ట్, 2024 ... 19.06.2024 ... రూ.30,29,748/- ...

ప్రదేశం: హైదరాబాద్
తేది: 27-08-2024 — సం/- (అధీకృత అధికారి) ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
సిపి (సిఏఏ) నెం. 28/230/ హెచ్‌డిబి/2024
దీనితో అనుసంధానమైన
సిఏ (సిఏఏ) నెం. 12/230 హెచ్‌డిబి/2024
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230-232 మరియు అన్ని ఇతర వర్తించు నియమాల విషయంలో
మరియు
స్కీం ఆఫ్ అరేంజ్‌మెంట్ విషయంలో
వీరి మధ్య
థర్మోప్యాడ్ ప్రైవేట్ లిమిటెడ్ (డీమెర్జ్డ్ కంపెనీ)
మరియు
థర్మో క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ)
మరియు
వారి సంబంధిత వాటాదారులు
మెసర్స్ థర్మోప్యాడ్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U24110TG1992PTC013781) ...
... 14 అక్టోబర్, 2024 ...
తేది: ఆగస్టు 29 2024, హైదరాబాద్ — సం/- (ప్రకాష్ కుమార్ జైన్) పిటిషనర్ కంపెనీ తరపున న్యాయవాది
... బి 202, ... 1-10-74/6, ... బేగంపేట, హైదరాబాద్ - 500016 ... ఫోన్ నెం. 040-40032244/9553688330

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
సిపి (సిఏఏ) నెం. 28/230/ హెచ్‌డిబి/2024
దీనితో అనుసంధానమైన
సిఏ (సిఏఏ) నెం. 12/230 హెచ్‌డిబి/2024
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230-232 మరియు అన్ని ఇతర వర్తించు నియమాల విషయంలో
మరియు
స్కీం ఆఫ్ అరేంజ్‌మెంట్ విషయంలో
వీరి మధ్య
థర్మోప్యాడ్ ప్రైవేట్ లిమిటెడ్ (డీమెర్జ్డ్ కంపెనీ)
మరియు
థర్మో క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ)
మరియు
వారి సంబంధిత వాటాదారులు
మెసర్స్ థర్మో క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U64990TS2023PTC172313) ...
... 14 అక్టోబర్, 2024 ...
తేది: ఆగస్టు 29 2024, హైదరాబాద్ — సం/- (ప్రకాష్ కుమార్ జైన్) పిటిషనర్ కంపెనీ తరపున న్యాయవాది
... బి 202, ... 1-10-74/6, ... బేగంపేట, హైదరాబాద్ - 500016 ... ఫోన్ నెం. 040-40032244/9553688330

నవతెలంగాణ క్లాసిఫైడ్స్

SAREES

మా వద్ద కంచి, ఆరణి, ధర్మవరం, గద్వాల్, పోచంపల్లి, ఉప్పాడ, వెంకటగిరి, మంగళగిరి, బేనారస్, జరీ కోటా, చందేరి పట్టు చీరలు హోల్ సేల్ రేట్లకే లభించను. ఫోన్ : 7901477499

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో **"నవతెలంగాణ"** పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

B.V. RAJU INSTITUTE OF TECHNOLOGY
VISHNU — UGC - Autonomous NBA, NAAC - Accredited Vishnupur, Narsapur, Medak Dist - 502313
www.bvrit.ac.in Mail: info@bvrit.ac.in Ph: 08458 - 222005 , Cell : 9492911646.

TG EAPCET – 2024 SPOT ADMISSIONS FOR
1st YEAR B. TECH FROM 30.08.2024 to 02.09.2024

Final / consequential vacant seats will be filled in spot admissions as per the guidelines given by the convener, TGEAPCET-2024 from 30.08.2024 to 02/09/2024, in our college campus. Interested students along with original certificates, prescribed tuition fee should report in the college by 10.00A.M.

28-08-2024 PRINCIPAL

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన

ఎం. హరనాథ బాబు, బ్యాంక్రప్ట్ విషయంలో

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఎం. హరనాథ బాబు మధ్య విషయంలో ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 123 క్రింద సిపి(ఐబి) నం.227/123/హెచ్‌డిబి/2023లో గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 చేత జారీచేసిన ఆదేశం)

ఇందుమూలంగా యావన్మందికి ప్రకటన ఇవ్వడమేమనగా, శ్రీ ఎం. హరనాథ బాబు (బ్యాంక్రప్ట్) యొక్క ఆస్తులను ఇ-ప్లాట్‌ఫారం https://bankeauctions.com ద్వారా ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ డెటర్స్ వ్యక్తిగత హామీదారుల కొరకు బ్యాంక్రప్టసీ ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 క్రింద షెడ్యూలు-2 యొక్క పార్ట్ ఎ యొక్క నియమాలలో విక్రయించు ప్రతిపాదన.

బిడ్డింగ్‌ను ఆన్‌లైన్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా https://bankeauctions.com వద్ద చేపట్టబడుతుంది.

క్ర.సం.	వివరాలు	వివరాలు
1	బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	12-09-2024 up to 5.00 p.m.
2	అర్హతగల బిడ్డర్ల డిక్లరేషన్	13-09-2024
3	సైటు పరిశీలన/ సైటు దర్శనం తేది	14-09-2024 to 20-09-2024 between 10.00 a.m. to 5.00 p.m.
4	ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	21-09-2024 before 5.00 p.m.
5	ఇ-వేలం తేది	23-09-2024
6	బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా& ఇమెయిల్	ఎంఎంటిసి లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఐడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, Email: irppgchadalavada@gmail.com Mob No: 9848271555

ఇ-వేలం క్రింద ఆస్తుల వివరాలు:

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల విలువ(రూ)	వేలం తేది & సమయం
ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. వద్ద ఎలక్షన్ డివిజన్ నం.46, జల్లూరి సీతారామ రాజు వీధి వద్ద విస్తీర్ణం 216.80చ.గ.లుగల సర్వే నం.164 & 164/1, డోర్ నం. 5-356, అసెస్మెంట్ నం.2330తో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్& మొదటి అంతస్తు నివాసిత భవనము.	82,57,500	8,25,750	1,00,000	23.09.2024 ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 12.00గం.ల (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

గమనికలు: 1. ఏదేని హామీ ఆఫర్‌చేయకుండా అమ్మకం నిర్వహించబడుతుంది.
2. అమ్మకం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, ఎక్కడ అది ఐలాగే" మరియు రికోర్స్ లేకుండా నిర్వహించబడుతుంది.
3. మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ విషయంలో పై ఆస్తుల ఒరిజినల్ పత్రాలు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కస్టడీలో ఉన్నవి.
4. బ్యాంక్రప్ట్ యొక్క ఆస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు వివరాలు, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్‌ఫారం, ప్రకటన మరియు అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ వేలం యొక్క సాధారణ షరతులు 'ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం'లో అందుబాటులో ఉంటాయి. https://www.bankeauctions.com వద్ద (మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) వద్ద అందుబాటులోని ఏదైతే 'ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం'తోపాటు అమ్మకపు ప్రకటను చదువగలరు లేదా సంప్రదించంవచ్చు: శ్రీ ధరణి కృష్ణ 9948182222, మెయిల్: telangana@c1india.com. ఇమెయిల్: irppgchadalavada@gmail.com., చేయండి.
5. ...
6. ...
7. ...
8. ...

తేది: 29.08.2024, ప్రదేశం: హైదరాబాద్ — మలిని మధుసూధన రెడ్డి, బ్యాంక్రప్టసీ ట్రస్టీ
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన

శ్రీ సిహెచ్. ఎద్దయ్య, బ్యాంక్రప్ట్ విషయంలో

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు సిహెచ్. ఎద్దయ్య మధ్య విషయంలో ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 123 క్రింద సిపి(ఐబి) నం. 225/123/హెచ్‌డిబి/2023లో గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 చేత జారీచేసిన ఆదేశం

క్ర.సం.	వివరాలు	వివరాలు
1	బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	12-09-2024 up to 5.00 p.m.
2	అర్హతగల బిడ్డర్ల డిక్లరేషన్	13-09-2024
3	సైటు పరిశీలన/ సైటు దర్శనం తేది	14-09-2024 to 20-09-2024 between 10.00 a.m. to 5.00 p.m.
4	ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	21-09-2024 before 5.00 p.m.
5	ఇ-వేలం తేది	23-09-2024
6	బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా & ఇమెయిల్	ఎంఎంటిసి లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఐడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, Email: irppgchadalavada@gmail.com Mob No: 9848271555

ఇ-వేలం క్రింద ఆస్తుల వివరాలు:

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల విలువ (రూ)	వేలం తేది & సమయం
ఆస్తి నం. 1 ... సర్వే నం. 43/2, 43/3, 49/1, 4912, ...	26,56,000	2,65,600	50,000	23.09.2024 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ఆస్తి నం. 2 ... సర్వే నం. 254, ... 2-163.	35,97,000	3,59,700	50,000	23.09.2024 మ॥ 12.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ఆస్తి నం. 3 ...	2,95,14,750	29,51,475	2,00,000	23.09.2024 మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

గమనికలు : 1. ఏదేని హామీ ఆఫర్‌చేయకుండా అమ్మకం నిర్వహించబడుతుంది. ...

తేది : 29.08.2024, ప్రదేశం : హైదరాబాద్ — మలిని మధుసూధన రెడ్డి, బ్యాంక్రప్టసీ ట్రస్టీ
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన

శ్రీ సిహెచ్. వరలక్ష్మి, బ్యాంక్రప్ట్ విషయంలో

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు సిహెచ్. వరలక్ష్మి మధ్య విషయంలో ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 121 క్రింద సిపి(ఐబి) నం.111/121/హెచ్‌డిబి/2023లో గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 చేత జారీచేసిన ఆదేశం

క్ర.సం.	వివరాలు	వివరాలు
1	బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	12-09-2024 up to 5.00 p.m.
2	అర్హతగల బిడ్డర్ల డిక్లరేషన్	13-09-2024
3	సైటు పరిశీలన/ సైటు దర్శనం తేది	14-09-2024 to 20-09-2024 between 10.00 a.m. to 5.00 p.m.
4	ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	21-09-2024 before 5.00 p.m.
5	ఇ-వేలం తేది	23-09-2024
6	బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా & ఇమెయిల్	ఎంఎంటిసి లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఐడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, Email: irppgchadalavada@gmail.com Mob No: 9848271555

ఇ-వేలం క్రింద ఆస్తుల వివరాలు:

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల విలువ (రూ)	వేలం తేది & సమయం
మంగమూరు గ్రామం, ... ప్రకాశం జిల్లా, ... సర్వే నం.16 ...	2,41,48,125	24,14,813	2,00,000	23.09.2024 ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 12.00గం.ల (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

గమనికలు : 1. ఏదేని హామీ ఆఫర్‌చేయకుండా అమ్మకం నిర్వహించబడుతుంది. ...

తేది: 29.08.2024, ప్రదేశం: హైదరాబాద్ — మలిని మధుసూధన రెడ్డి, బ్యాంక్రప్టసీ ట్రస్టీ
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024

ఇకనైనా మేల్కోండి

రాష్ట్రపతి పిలుపు



న్యూఢిల్లీ : 'జరిగిందేదో జరిగింది. ఇకనైనా మేల్కొనండి. మహిళలపై జరిగే నేరాలను అడ్డుకునే సమయం వచ్చింది. మహిళలు బలహీనులు, అసమర్థులు, మేధస్సు లేనివారు అనే తప్పుడు అభిప్రాయాన్ని తొలగించడానికి ప్రయత్నించండి' అని బుధవారం పీటీఐ వార్తాసంస్థకు రాసిన వ్యాసంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. కోల్‌కతా ఘటన భయానకమైనదని, తనను కలచివేసిందని ఆమె తెలిపారు. సోదరీమణులు, కుమార్తెలు ఇలాంటి అఘాయిత్యాలకు గురికావడాన్ని ఏ నాగరిక సమాజం అనుమతించదని చెప్పారు. 'ఒకవైపు దేశవ్యాప్తంగా నిరసనలు మిన్నుముడుతుంటే మరోవైపు నేరస్థులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారు. బాధితుల్లో అనేక మంది చిన్నారులూ ఉన్నారు. నిర్భయ ఘటన జరిగి పుష్కర కాలం గడిచింది. ఈ కాలంలో సమాజం ఎన్నో అత్యాచార ఘటనలను మరచిపోయింది. ఇది చాలా దారుణం. ఆటవిక చర్యలను ఎదుర్కొనేందుకు సమాజం భయపడుతోంది. కానీ ఇప్పుడు చరిత్రను సమూలంగా మార్చే సమయం ఆసన్నమైంది. సమస్య పరిష్కారానికి మనమంతా ప్రయత్నిద్దాం' అని రాష్ట్రపతి సూచించారు.

ఆటవిక అఘాయిత్యాలపై నిష్పాక్షిక విచారణ

900కు పైగా సంస్థల డిమాండ్

దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఆటవిక లైంగికదాడి ఘటనలకు సంబంధించిన కేసులను త్వరితగతిన, నిష్పాక్షికంగా, స్వతంత్రంగా విచారణ జరపాలని కార్మిక సంఘాలు, మహిళా-విద్యార్థి గ్రూపులు, ప్రముఖులతో కూడిన 900కు పైగా సంస్థలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు అవి ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'వరుసగా చోటుచేసుకుంటున్న భయానక ఘటనల్లో కోల్‌కతా ఉదంతం తాజాగా జరిగిందన్న విషయాన్ని మరచిపోకూడదు. మహిళలకు రక్షణ కల్పించడానికి చట్టాలు చేశారు. అయితే ఆ చట్టాల అమలును పర్యవేక్షించే యంత్రాంగం కేవలం కాగితాలపై మాత్రమే కన్పిస్తోంది. అది కేంద్రమైనా, రాష్ట్ర ప్రభుత్వమైనా...లైంగిక హింసకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. వేధింపులకు పాల్పడే వారు తప్పించుకునే అవకాశం ఇస్తున్నాయి' అని ఆ ప్రకటన వేలెత్తి చూపింది.

వ్యవస్థలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, పోలీసులు, అధికారులు విఫలమైతే వారిని బాధ్యులను చేసేందుకు సుప్రీంకోర్టు జోక్యం ఉపయోగపడుతుందని ఆ ప్రకటన ఆశాభావం వ్యక్తం చేసింది. 'సమాజంలో మహిళలకు స్వేచ్ఛ ప్రాథమిక గ్యారంటీగా ఉండేలా చేసేందుకు మేము కృషి చేస్తాము. మార్పుకు ఇప్పుడు సమయం వచ్చింది. బాధితులు, వారి బంధువుల పక్షాన నిలవడంలో ప్రభుత్వాలు దారుణంగా విఫలమవుతున్నాయి. చట్టాన్ని కఠినంగా అమలు చేయలేకపోతున్నాయి' అని ఆయా సంస్థలు అభిప్రాయపడ్డాయి.

పీడీపీ నుంచి 17 మంది

- అభ్యర్థులను ప్రకటించిన ఆ పార్టీ చీఫ్ మెహబూబా ముఫ్తీ



జమ్మూకాశ్మీర్ : పదేండ్ల తర్వాత జమ్మూకాశ్మీర్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తొలి దశలో దక్షిణ కాశ్మీర్‌లోని పుల్వామా, షోపియాన్ తదితర జిల్లాల్లోని 24 అసెంబ్లీ స్థానాల్లో 280 నామినేషన్లు దాఖలయ్యాయి. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) 17 మంది అభ్యర్థుల జాబితాను బుధవారం విడుదల చేసింది.

ఇందులో ఈద్గా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మహ్మద్ ఖుర్షీద్ ఆలం, గందర్‌బల్ నుంచి బషీర్ అహ్మద్ మీర్, నౌషెరా నుంచి హక్ నవాజ్ బరిలో నిలిచారు. పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ, ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన కిష్త్వార్‌కు చెందిన అనిల్ పరిహార్ కుటుంబానికి చెందిన షగుణ్ పరిహార్, మాజీ మంత్రులు సునీల్ శర్మ, శక్తిరాజ్ పరిహార్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వికార్ రసూల్ వానీ, జీఏ మీర్. ఎన్సీ మాజీ నాయకులు హస్నేన్ మసూది, సీపీఐ(ఎం) నేత ఎంవై తరిగామి, మాజీ ఎమ్మెల్యే జీఎం సరూరి నామినేషన్ దాఖలు చేశారు.

క్రికెట్‌పై నేతల కన్ను



(మొదటిపేజీ తరువాయి)

అతి పెద్ద క్రీడా పోటీ అయిన ఎన్ఎఫ్ఎల్ (నేషనల్ ఫుట్‌బాల్ లీగ్) ఒక్కో మ్యాచ్‌కు రూ.133 కోట్లు పొందుతుంది. దీనిని బట్టి చూస్తే మ్యాచ్ ప్రాతిపదికన ప్రపంచంలో ఐపీఎల్ రెండో అతి పెద్ద క్రీడా వేదిక అవుతుంది. దీనిని బట్టి బీసీసీఐ వద్ద ఎంత డబ్బు ఉంటుందో ఊహించండి. ప్రపంచంలోనే అది అత్యంత సంపన్నమైన బోర్డు. 2022లో బీసీసీఐ ఖర్చులు పోనూ రూ.2.367 కోట్ల ఆదాయం పొందింది. ఒక సంవత్సరం వ్యవధిలోనే దాని నికర ఆదాయం 116 శాతం పెరిగింది.

పేరుకు పేరు... డబ్బుకు డబ్బు

మన దేశంలో అతి పెద్ద క్రికెట్ స్టార్లు ఉన్నారు. రోనాల్డో మాదిరిగానే ప్రపంచంలోని పది మంది టాప్ క్రీడాకారుల్లో విరాట్ కోహ్లీ కూడా ఒకడు. ఆటగాళ్ల కాంట్రాక్టులు కోట్లలో ఉంటాయి. సమాజంలో వారికి సూపర్ స్టార్ హోదా లభిస్తోంది. బాలీవుడ్ తర్వాత క్రికెట్ ఆటగాళ్లకు ప్రజాదరణ ఆకాశమే హద్దుగా లభిస్తోంది. ఇక డబ్బుకు లోటేముంది? అన్ని వైపుల నుంచి వచ్చి పడుతుంది. ఎవరైనా ఆటగాడితో నాలుగు సార్లు కనిపిస్తే చాలు... ఆ వ్యక్తికి కూడా పేరొస్తుంది.

బ్యాటు, బాలు పట్టుకోకపోయినా...

క్రికెట్‌ను పర్యవేక్షించే సంస్థ వ్యవహారాల్లో ఆటగాళ్లు పెద్దగా జోక్యం చేసుకోరు. మైదానంలో వారి నిర్ణయమే ఫైనల్ కావచ్చు కానీ వారి భవిష్యత్తు గురించి నిర్ణయం తీసుకునే వారు మాత్రం వేరే ఉంటారు. ప్రారంభంలో క్రికెట్‌ను ప్రేమించే బడా వ్యాపారులు లేదా సమాజంలో పలుకుబడి కలిగిన వారు ఆ క్రీడపై పెత్తనం చెలాయిస్తారు. దానికి ఉన్న పవర్, ఆదాయం, పేరు చూసి ఆ తర్వాత క్రమేపీ రాజకీయ నాయకులు రంగ ప్రవేశం చేస్తారు. అప్పుడు కూటములు ఏర్పడతాయి. రాజకీయ తరహా విన్యాసాలు మొదలవుతాయి. చాలా మంది బడా రాజకీయ నాయకులు ముందు నేరుగానే ఈ రంగంలో కాలు పెడతారు. ఆ తర్వాత తమ కుటుంబ సభ్యులను కలుపుకుంటారు. అక్కడితో వ్యవహారం ముగిసిపోదు. లేటరల్ ఎంట్రీ ద్వారా సన్నిహితులు ప్రవేశిస్తారు. అంతే... క్రికెట్‌లో బంధుప్రీతి తారాస్థాయికి చేరుతుంది. లేటరల్ ఎంట్రీ ద్వారా వచ్చి అవకాశవాదం కన్పిస్తుంది. సంపన్నమైన బీసీసీఐపై పెత్తనం కోసం పోటీ ప్రారంభమవుతుంది. ఎలాగైనా క్రికెట్‌ను తమ చెప్పుచేతల్లోకి తీసుకోవడమే వారి ఏకైక లక్ష్యం. ధన బలం జోక్యం పెరుగుతుంది. కనీసం బ్యాటు, బాలు పట్టుకోని వారు కూడా ఎవరు బ్యాటింగ్ చేయాలి, ఎవరు బౌలింగ్ చేయాలి అనేది నిర్ణయిస్తారు. డబ్బును ఎప్పుడు, ఎలా ఖర్చు చేయాలో చెబుతారు. మైదానంలో క్రికెట్ ఆడే వారు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తారు.

బీసీసీఐ కార్యదర్శి పదవి కోసం...

బీసీసీఐ కార్యదర్శి పదవి కోసం పలువురు రాజకీయ నేతలు, వారి తనయులు పోటీ పడుతున్నారు. ముంబయి బీజేపీ అధ్యక్షుడు, బీసీసీఐ కోశాధికారి అశిష్ షెలార్, ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అధ్యక్షుడు రోహన్ జైట్లీ బీసీసీఐ కార్యదర్శి పదవి రేసులో ఉన్నారు. రోహన్ జైట్లీ బీజేపీ సీనియర్ నేత అరుణ్ జైట్లీ కుమారుడు. ప్రస్తుతం రేసులో అందరి కంటే ఆయనే ముందున్నారు. బీజేపీకి చెందిన మాజీ ముఖ్యమంత్రి ప్రేమ్ కుమార్ ధూమల్ కుమారుడు, కేంద్ర మాజీ మంత్రి, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు అనురాగ్ ఠాకూర్ సోదరుడు అరుణ్ ధూమల్ పేరు కూడా బీసీసీఐ కార్యదర్శి పదవికి విన్పిస్తోంది. ఆయన ఐపీఎల్ ఛైర్మన్‌గా, బీసీసీఐ కోశాధికారిగా వ్యవహరిస్తున్నారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సన్నిహితుడు, బీసీసీఐ సంయుక్త కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా కూడా బీసీసీఐ కార్యదర్శి పదవిని ఆశిస్తున్నారు.

ఈవెంట్ జరిగితే డబ్బే డబ్బు

2023లో ఐపీఎల్‌కు వచ్చిన మొత్తం ఆదాయం రూ.11,769 కోట్లు. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే అది 78 శాతం పెరిగింది. క్రికెట్ వ్యవహారాలను పర్యవేక్షించే అంతర్జాతీయ సంస్థ ఐసీసీ సైతం మన దేశంలో జరిగే మ్యాచ్‌ల ద్వారానే ఎక్కువ డబ్బు సంపాదిస్తోంది. రాబోయే నాలుగు సంవత్సరాలు మన బోర్డు ప్రతి ఏటా ఐసీసీ నుంచి రూ.230 మిలియన్ డాలర్ల చొప్పున పొందుతుంది. ఇది బీసీసీఐ బడ్జెట్‌లో 38.4 శాతం. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ (ఈసీబీ) ఆదాయానికి ఇది ఆరు రెట్లు అదనం. ఈసీబీ 41 మిలియన్ డాలర్లు (6.89 శాతం), క్రికెట్ ఆస్ట్రేలియా 37.53 మిలియన్ డాలర్లు (6.25 శాతం) మాత్రమే పొందుతున్నాయి. అంటే ఆదాయంలో ఇంగ్లండ్ రెండో స్థానంలో, ఆస్ట్రేలియా మూడో స్థానంలో ఉన్నాయన్న మాట. బీసీసీఐకి కోట్లాది రూపాయల ప్రసార హక్కులు ఉన్నాయి. మన దేశంలో ఏదైనా ఓ పెద్ద క్రికెట్ ఈవెంట్ జరిగిందనుకోండి. బీసీసీఐ, ఐసీసీ ఖజానాలకు కాసుల పంటే.

ఐసీసీ అధ్యక్షుడిగా అమిత్ షా తనయుడు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడు జే షా ఐసీసీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ప్రస్తుతం బీసీసీఐ కార్యదర్శిగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడుగా కూడా వ్యవహరిస్తున్నారు. ఐసీసీలో శాశ్వత సభ్యత్వం కలిగిన 16 దేశాల్లో 14 దేశాలు జే షాకు మద్దతు ఇవ్వడంతో ఆయనపై ఎవరూ పోటీ చేయలేదు. జే షా ఐసీసీ పదవికి ఎన్నిక కావడంతో బీసీసీఐ కార్యదర్శి పదవి ఎవరిని వరిస్తుందన్న ఊహాగానాలు మొదలయ్యాయి. ఇప్పటికే కొందరి పేర్లు చక్కర్లు కొడుతున్నాయి.

రాజకీయ ఉచ్చులో...

ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలిస్తే డబ్బు ఎక్కడ ఉంటుందో రాజకీయ నాయకులు అక్కడ గద్దల్లా వాలిపోతారని అర్థమవుతుంది. దానిపై పెత్తనం చెలాయించాలని చూస్తారు. కోరిన కోరికలు తీర్చే అల్లావుద్దీన్ అద్భుత దీపం వంటి ఆటను ఎవరు వదులుకుంటారు? ఆయా సంఘాల్లో ఒంటరిగానే ప్రవేశించి బంధువులు, సన్నిహితులను రప్పిస్తారు. అదే రాజకీయ బంధుప్రీతి. లేటరల్ ఎంట్రీ. ఏదేమైనా దేశంలోని క్రికెట్ సంఘాలు రాజకీయాల ఉచ్చులో కూరుకుపోయాయి. అలాంటప్పుడు జరిగేదేమిటో అందరికీ తెలిసిందే

కాంగ్రెస్ నాయకుడు, బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా సైతం ఈ పదవిని కోరుతున్నారు. ఆయన గతంలో బోర్డులో అనేక ముఖ్యమైన పదవులు నిర్వహించారు.

ఏ రాష్ట్రంలో చూసినా...

ఈ పేర్లన్నీ చూస్తుంటే మీకు ఏమనిపిస్తుంది? వీరంతా ఎవరు? రాజకీయ క్రీడా అడ్మినిస్ట్రేటర్లు ! సీనియర్ నేతల బంధుగణం !. క్రికెట్‌లో ఎక్కడచూసినా బంధుప్రీతే కన్పిస్తుంది. దానికి ప్రాంతాలు, రాష్ట్రాలతో సంబంధం లేదు. ఉదాహరణకు ఒక్క రాజస్థాన్ వ్యవహారాలనే చూద్దాం. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గెహ్లాట్ ఆ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడయ్యారు. పోయిన సంవత్సరం శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం పొందడంతో ప్రస్తుతం కోశాధికారి పదవితో సరిపెట్టుకుంటున్నారు. కాంగ్రెస్ మాజీ మంత్రి యష్ జైన్ గత సంవత్సరం నవంబరులో బారన్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడయ్యారు. రాష్ట్ర మంత్రి గజేంద్ర సింగ్ ఖిన్వ్సార్ కుమారుడు ధనంజయ్ సింగ్ ఖిన్వ్సార్ నాగౌర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు. ప్రస్తుతం రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్‌కు ఆయనే కార్యనిర్వాహక అధ్యక్షుడు కూడా. బీజేపీ సీనియర్ నేత రాజేంద్ర రాథోడ్ కుమారుడు పరాక్రమ్ సింగ్ రాథోడ్ చురు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు. అయితే ఆయన ఎన్నికపై ప్రస్తుతం వివాదం నడుస్తోంది. విద్యా మంత్రి మదన్ దిలావర్ కుమారుడు పవన్ దిలావర్ బారన్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారిగా ఎంపికయ్యారు. అసెంబ్లీ మాజీ స్పీకర్ సీపీ జోషీ రాజసమంద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు.

పది రాష్ట్రాల్లో 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీలు

- 234 కొత్త నగరాల్లో 730 ప్రయివేట్ ఎఫ్ఎం ఛానళ్లు
- రూ.6,456 కోట్లతో మూడు రైల్వే ప్రాజెక్టులు
- వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి విస్తరణ
- ఈశాన్య రాష్ట్రాల్లో జల విద్యుత్ ప్రాజెక్టులకు సీఎఫ్ఏ
- కేంద్ర మంత్రి వర్గం నిర్ణయాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా పది రాష్ట్రాల్లో 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీలకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐదు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేంద్ర మంత్రి వర్గ నిర్ణయాలను వెల్లడించారు.

దేశవ్యాప్తంగా పది రాష్ట్రాల్లో రూ. 28,602 కోట్లతో 12 గ్రీన్‌ఫీల్డ్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ అభివృద్ధి చేసేందుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఆరు ప్రధాన పారిశ్రామిక కారిడార్ల పరిధిలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, బీహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 12 ఇండస్ట్రీయల్ సిటీ (నోడ్)లను అభివృద్ధి చేస్తారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని ఓర్వకల్లు, కొప్పర్తి, తెలంగాణలోని జహీరాబాద్, కేరళలోని పాలక్కడ్, మహారాష్ట్రలోని డిఘి పోర్ట్ ఇండస్ట్రీయల్ ఏరియా, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్, ఆగ్రా, పంజాబ్‌లోని రాజ్‌పురా పటియాల, బీహార్‌లోని గయా, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ పాలి మార్వార్, ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా ఇండస్ట్రీయల్ నోడ్‌లకు కేంద్రం మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.



234 నగరాల్లో 730 ప్రయివేట్ ఎఫ్ఎం ఛానల్స్

దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 234 కొత్త నగరాల్లో 730 ఛానెల్స్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.784.87 కోట్ల అంచనా రిజర్వ్ వ్యయంతో ఇప్పటి వరకు ఎఫ్ఎం కవర్ కానీ ప్రాంతాల్లో పెట్టనుంది. ఈ నిర్ణయంతో మాతృభాషలో స్థానిక కంటెంట్‌ను పెంచడానికి, కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయపడింది. అలాగే జీఎస్టీ మినహా స్థూల ఆదాయంలో 4 శాతం ఎఫ్ఎం ఛానెల్స్‌కు వార్షిక లైసెన్స్ రుసుము (ఎఎస్ఎఫ్) వసూలు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో 22 నగరాల్లో 68, తెలంగాణలో 10 నగరాల్లో 31 ప్రయివేట్ ఎఫ్ఎం ఛానల్స్ పెట్టనున్నారు.

రూ.6,456 కోట్లతో మూడు రైల్వే ప్రాజెక్టులు

ఇండియన్ రైల్వేల్లో రెండు కొత్త మార్గాలతో పాటు ఒక మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దాదాపు రూ.6,456 కోట్ల వ్యయంతో మూడు ప్రాజెక్టులకు ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం (సిసిఇఎ) ఆమోదాన్ని తెలిపింది. ఒరిస్సా, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ఏడు జిల్లాల్లో ఏర్పాటయ్యే ఈ మూడు ప్రాజెక్టులు ఇండియన్ రైల్వేకు ప్రస్తుతం ఉన్న వ్యవస్థకు దాదాపుగా 300 కిలో మీటర్ల మేరకు విస్తరిస్తుంది. ఈ ప్రాజెక్టుల అమలుతో మరో 14 కొత్త స్టేషన్లు వస్తాయి.

వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి విస్తరణ

కేంద్ర ప్రభుత్వ రంగ పథకం 'వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి' (ఎఐఎఫ్) విస్తరణకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. 2020 నుంచి ఈ నిధి తోడ్పాటుతో 6,623 గిడ్డంగులు, 688 శీతల గిడ్డంగులు, 21 గాదెల నిర్మాణం పూర్తయింది. దీంతో దేశవ్యాప్తంగా 500 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటి) అదనపు నిల్వ సామర్థ్యం సమకూరింది. ఇందులో 465 'ఎల్ఎంటి' సాధారణ నిల్వ, 35 'ఎల్ఎంటి' శీతల నిల్వ సామర్థ్యం ఏర్పడ్డాయి. దీనివల్ల ఏటా 18.6 'ఎల్ఎంటి' మేర ఆహార ధాన్యాలు, 3.44 'ఎల్ఎంటి'ల ఉద్యాన ఉత్పత్తులు ఆదా అవుతాయి. కాగా, 'ఎఐఎఫ్' కింద ఇప్పటిదాకా 74,508 ప్రాజెక్టులకు రూ.47,575 కోట్లదాకా నిధులు మంజూరయ్యాయి. మరోవైపు ఈ ప్రాజెక్టుల వల్ల వ్యవసాయ రంగంలో రూ.78,596 కోట్ల పెట్టుబడుల కూడా సమకూరాయి. ఇందులో రూ.78,433 కోట్లు ప్రయివేట్ సంస్థల నుంచి సమీకరించారు. వీటన్నిటికీ తోడు 'ఎఐఎఫ్' కింద మంజూరైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వ్యవసాయ రంగంలో 8.19 లక్షలకుపైగా గ్రామీణ ఉపాధి అవకాశాలు లభించాయి.

ఈశాన్య రాష్ట్రాల్లో జల విద్యుత్ ప్రాజెక్టులకు సీఎఫ్ఏ

ఈశాన్య రాష్ట్రాల్లో జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాల వాటా కింద కేంద్ర ఆర్థిక సహాయం (సీఎఫ్ఎ) అందించేందుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం 2024-25 నుంచి 2031-32 మధ్యకాలంలో రూ.4,136 కోట్ల అంచనా వ్యయంతో అమలు కానుంది. ఈశాన్యంలోని వివిధ రాష్ట్రాల పరిధిలో నిర్మించే ఈ జల విద్యుత్ కేంద్రాల సంచిత ఉత్పాదక సామర్థ్యం దాదాపు 15,000 మెగావాట్ల దాకా ఉంటుంది.

ప్రచారానికి ప్రోత్సాహం...విమర్శకు శిక్ష

డిజిటల్ మీడియా పాలసీని ఆమోదించిన యోగి ప్రభుత్వం



లక్నో : తాను సాధించిన విజయాలను గోరంతలు కొండంతలు చేసి చెప్పుకోవడం ఏ ప్రభుత్వమైనా చేసే పనే. అయితే ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో కొత్తగా తీసుకొచ్చిన డిజిటల్ మీడియా పాలసీకి ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ విజయాలను గురించి ప్రచారం చేసేందుకు ఈ విధానం దోహదపడుతుంది. ఇందులో విశేషమేముందని అంటారా?. యోగి స్టయిలే వేరు కదా. ఈ విధానం ప్రకారం ప్రభుత్వానికి అనుకూలంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసే ఇన్‌ఫ్లుయన్సర్లకు భారీగా నజరానా లభిస్తుంది. ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేస్తే మాత్రం జైలు శిక్ష పడుతుంది.

ప్రభుత్వ విజయాలపై సానుకూల కవరేజీ ఇచ్చే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయన్సర్లు, డిజిటల్ వేదికలకు ఈ విధానం ద్వారా ప్రోత్సాహకాలు లభిస్తాయి. అదే సమయంలో అభ్యంతరకరంగా, దేశానికి వ్యతిరేకంగా ఉండే కథనాలపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటారు. 'సమాచారం ఎట్టి పరిస్థితులలోనూ అసభ్యకరంగా, అభ్యంతరకరంగా, దేశానికి వ్యతిరేకంగా ఉండకూడదు' అని ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ముఖ్య కార్యదర్శి సంజయ్ ప్రసాద్ ఓ ప్రకటనలో హెచ్చరించారు.

రాష్ట్ర మంత్రిమండలి మంగళవారం సమావేశమై నూతన డిజిటల్ మీడియా పాలసీకి ఆమోదముద్ర వేసింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, యూట్యూబ్ వంటి సైట్లలో అభ్యంతరకర సమాచారాన్ని అప్‌లోడ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఈ పాలసీ చెబుతోంది. మరోవైపు ప్రభుత్వ అనుకూల ప్రచారం నిర్వహిస్తే ప్రకటనల రూపంలో ఆర్థికంగా చేయూత అందిస్తానని తెలిపింది. డిజిటల్ ఇన్‌ఫ్లుయన్సర్లకు పెద్ద సంఖ్యలో ఫాలోవర్లు ఉంటారు. దీనిని దృష్టిలో పెట్టుకొనే బీజేపీ తన రాజకీయ లక్ష్యాల సాధన కోసం వారికి వల వేస్తోంది. అయినప్పటికీ కొన్ని స్వతంత్ర సోషల్ మీడియా వేదికలు, కొందరు వ్యక్తులు ప్రభుత్వానికి కొరకరాని కొయ్యలుగా మారారు. వారిని కట్టడి చేసేందుకు ఈ నూతన పాలసీ వీలు కల్పిస్తుంది.

యూపీ ప్రభుత్వ నూతన విధానం ప్రకారం సర్కారు పథకాలు, అభివృద్ధి పనులను గురించి వీడియోల ద్వారా గొప్పగా ప్రచారం చేసే డిజిటల్ మీడియా వేదికలు, ఇన్‌ఫ్లుయన్సర్లకు నెలకు ఎనిమిది లక్షల రూపాయల వరకూ ఆదాయం లభిస్తుంది. నూతన విధానం కింద ప్రభుత్వం కొన్ని ఏజెన్సీలు, సంస్థలతో ఓ జాబితాను రూపొందిస్తుంది. ట్వీట్లు, వీడియోలు, ఫొటోలు, రీల్స్ ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రచారం చేయడానికి వీటికి ప్రకటనలు జారీ చేస్తారు. ఆయా సంస్థలకు ఉన్న ఫాలోవర్లను బట్టి ప్రోత్సాహకాలు ఇస్తారు. ప్రభుత్వ నూతన విధానంపై కాంగ్రెస్ మండిపడింది. ఎలాంటి భయం, సంకోచం లేకుండా ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకొచ్చిందని విమర్శించింది. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదం కాక మరేమిటని ప్రశ్నించింది. బీజేపీ మాత్రం ఈ పాలసీని స్వాగతించింది. ఇది దేశంలోని మిగిలిన ప్రాంతాలకు ఓ నమూనాగా నిలుస్తుందని చెప్పుకుంది.

కాశ్మీర్ బరిలో కోటీశ్వరులు

- పార్టీలన్నింట్లోనూ సంపన్నులు..నేరచరితులే
- విద్యావంతులూ అంతంతే..

శ్రీనగర్ : చట్టసభల్లో అడుగుపెడుతున్న ప్రజాప్రతినిధుల తీరు మారుతోంది. గతంలో సమాజసేవనో..లేక ప్రజల అభిమానాన్ని చూరగొన్నవారే ఎమ్మెల్యేలు..ఎంపీలుగా ఎన్నికయ్యారు. కానీ ఇప్పుడు కోటీశ్వరులు.. నేరచరితులనే పార్టీలు అక్కున చేర్చుకుంటున్నాయి. వారికే సీట్లు ఇస్తున్నాయి. ఇక ఓటరు కూడా మందు, మనీ, బిర్యానీలకు అలవాటుపడటం మొదలయ్యాక..రాజకీయాలు మరింతగా దిగజారాయని స్పష్టమవుతోంది. ఇపుడు జమ్మూకాశ్మీర్ ఎన్నికల్లోనూ అదే తీరు కనిపిస్తోంది. దశాబ్దకాలం తర్వాత జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, ఎన్సీ, పీడీపీల నుంచి కోటీశ్వరులైన అభ్యర్థులు ఉన్నారు. ఆప్‌కి చెందిన మహారాజ్‌పై ఆరు కేసులు, పీడీపీకి చెందిన ఇంతియాజ్‌పై ఒక కేసు నమోదైంది.

ఎక్కడెక్కడ...?

దోడా, రాంబన్, బనిహాల్ స్థానాల నుంచి పీడీపీ, కాంగ్రెస్ అభ్యర్థులుగా కోటీశ్వరులే బరిలోకి దిగారు. ఎన్సీ అభ్యర్థి వద్ద సంపద లేకపోయినా.. ఆప్ అభ్యర్థి మాత్రం ఆరు కేసులతో అగ్రస్థానంలో ఉన్నారు. పీడీపీ అభ్యర్థిపై ఇతను నామినేషన్ దాఖలు చేశారు.

దోడా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్సీ టికెట్‌పై అహ్మద్ మానస్ బండే తన నామినేషన్ లో 12వ తరగతి ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. అతని వద్ద రూ.20 వేల నగదు, భార్య వద్ద రూ.10 వేలు, చరాస్తులు రూ.41,152, అతని భార్య వద్ద రూ.7,24,679, మొత్తం రూ.85 లక్షల విలువైన స్థిరాస్తులతో పాటు ప్రస్తుతం రూ.75 లక్షల విలువైన 16.75 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నాయి.

కాంగ్రెస్ టికెట్‌పై రాంబన్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన రియాజ్ అహమ్ 10వ తరగతి పాస్ అయ్యారు. ఆయనకు రూ.1,75,53,950 విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. భార్య పేరిట రూ.26 లక్షలా 90 వేల ఆస్తి ఉంది. డీపీఏపీ దోడా నుంచి పోటీ చేసిన అబ్దుల్ మజీద్ వానీ రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. కోటి రూపాయలకుపైగా విలువైన చరాస్తులకు యజమాని. భార్యకు రూ.20 లక్షలా 40 వేల ఆస్తులున్నాయి. 66.14 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. రూ.3.50 కోట్ల విలువైన 4.1 సెంట్ల వ్యవసాయేతర భూమి ఉంది. మొత్తం మీద రూ.7.40 కోట్ల విలువైన స్థిరాస్తిని కలిగి ఉన్నాడు. 10వ తరగతి పాస్ అయిన అబ్దుల్ మజీద్ వార్షిక ఆదాయం రూ.9,63,230. ప్రభుత్వ వ్యవస్థ పనితీరును వ్యతిరేకిస్తూ ఎప్పుడూ వార్తల్లో నిలిచే మహారాజ్ దిన్ ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. చర ఆస్తులుగా బ్యాంకు ఖాతాలో రూ.29,070 ఉంది. అతనిపై ఆరు కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేయడం, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శనలు వంటి కేసులు ఇందులో ఉన్నాయి.

మహరాజ్ దీన్ 2012లో జమ్మూ యూనివర్సిటీ నుంచి ఎంఏ ఉత్తీర్ణత సాధించారు. బనిహాల్ నుంచి పీడీపీ టికెట్‌పై నామినేషన్ దాఖలు చేసిన ఇంతియాజ్ అహ్మద్ షాన్ కోట్ల ఆస్తికి యజమాని. అతనిపై 2008లో గూల్ పోలీస్ స్టేషన్‌లో మహిళపై దాడి, అల్లర్లు, బెదిరింపుల కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. కమిషన్‌కు సమర్పించిన ఆస్తుల పత్రంలో షాన్



తన మొత్తం ఆస్తులు రూ.7 కోట్లా 76 లక్షలా 15 వేలా 22గా పేర్కొన్నాడు. భార్య ఆస్తుల విలువ రూ.9 లక్షలా 9 వేలా 767. షాన్‌కు రూ.1.95 కోట్ల విలువైన వ్యవసాయ భూమి ఉంది.

బీజేపీ అభ్యర్థి పదర్ నాగసేని, ఇంద్రవాల్ కాంగ్రెస్ అభ్యర్థి కోటీశ్వరులే. కిష్త్వార్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన షగుణ్ పరిహార్ తొలిసారి రాజకీయాల్లోకి వచ్చారు. ఆమె అమరవీరుడు అజిత్ పరిహార్ కుమార్తె. పంజాబ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ నుంచి ఎంటెక్ చేశారు. ప్రస్తుతం ఆయన పేరిట రూ.2.40 లక్షల చరాస్తులు, రూ.90 లక్షల స్థిరాస్తులు ఉన్నాయి.

కిష్త్వార్‌లోని పదర్ నాగసేని స్థానం నుంచి ఎన్సీ అభ్యర్థి పూజా ఠాకూర్ ఎంబీఈడీ చేశారు. ఆమె పేరిట రూ.25.60 లక్షలు, భర్త వద్ద రూ.25.35 లక్షల చరాస్తులు ఉన్నాయి. దంపతుల పేరిట ఎలాంటి స్థిరాస్తి లేదు. సునీల్ కుమార్ శర్మ, పదర్ నాగసేని నుంచి బీజేపీ అభ్యర్థి కిష్త్వార్ మాజీ ఎమ్మెల్యే , మంత్రి కూడా ఉన్నారు. ప్రస్తుతం అతని వద్ద రూ.5 లక్షలా 44 వేల విలువైన నగలు రూ.16 లక్షలా 17 వేల 93 ఉన్నాయి. భార్య వద్ద రూ.27 లక్షలా 20 వేల విలువైన నగలు, రూ.46 లక్షలా 47 వేల 566 విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. ఆయనకు రూ.2.97 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి.

ఇంద్రావాల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గులాం మహ్మద్ సరూరి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం అతని వద్ద రూ.2,50,656 విలువైన చరాస్తులు ఉండగా, అతని భార్యకు రూ.26,86,231 చరాస్తులు ఉన్నాయి. రూ.5 కోట్లా 19 లక్షలా 24 వేలా 450ల విలువైన స్థిరాస్తి ఉంది. భార్య పేరిట రూ.84 లక్షలా 7 వేల 755ల విలువైన స్థిరాస్తి ఉంది.

రాంబన్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ అభ్యర్థి రాకేష్ సింగ్ బీసీఏ గ్రాడ్యుయేట్. రూ.6 లక్షల విలువైన ఆభరణాలతో కలిపి రూ.13,45,11,912 విలువైన చరాస్తులు, ఆయన భార్య వద్ద రూ.60 లక్షల విలువైన నగలు కలిపి రూ.76,50,000 చరాస్తులు ఉన్నాయి. రాకేష్ సింగ్‌కు కూడా రూ.4.50 కోట్ల స్థిరాస్తి ఉంది. అదేవిధంగా, నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన అర్జున్ సింగ్ రాజు రాంబన్ సీటు నుంచి బీఏఎల్ఎల్‌బీ చేశారు. ఆయనకు రూ.3.5 లక్షల విలువైన నగలు కలిపి రూ.13,20,000, ఆయన భార్య వద్ద రూ.7 లక్షల విలువైన ఆభరణాలతో కలిపి రూ.20,99,106 చరాస్తులు ఉన్నాయి.

2012లో ఉత్తరప్రదేశ్ మోడల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు బనిహాల్ నుంచి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న కాంగ్రెస్ వికార్ రసూల్ వానీపై కేసు నమోదైంది. ఆయనకు రూ.25,80,205 విలువైన చరాస్తులు, ఆయన భార్య వద్ద రూ.35 లక్షల విలువైన ఆభరణాలు కలిపి రూ.37,48,513 విలువైన చరాస్తులు ఉన్నాయి. రూ.2,50,74,111 విలువైన స్థిరాస్తి ఉంది. భార్య పేరిట రూ.9,95,415 విలువైన స్థిరాస్తి ఉంది.

దక్షిణ కాశ్మీర్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల్లో గులాం అహ్మద్ మీర్ అత్యంత ధనవంతుడు. దక్షిణ కాశ్మీర్‌లోని దుర్రు నుంచి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల్లో కాంగ్రెస్‌కు చెందిన గులాం అహ్మద్ మీర్ అత్యంత ధనవంతుడు. ఆయనకు రూ.15.80 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయి. అబ్దుల్ రెహమాన్ వీరికి రూ.2.30 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. హస్నైన్ మసూదీకి రూ.1.75 కోట్లు, ఇల్తిజా ముఫ్తీకి రూ.28 లక్షల విలువైన చరాస్తులు, రూ.25 లక్షల విలువైన బంగారం ఉన్నాయి. వహీద్ ఉర్ రెహ్మాన్ పర్రా ఆస్తుల విలువ రూ.2.58 కోట్లు.

భాదర్వా , దోడాలో కాంగ్రెస్-ఎన్సీకి అత్యధిక విద్యావంతులైన అభ్యర్థులు

భదర్వా స్థానం నుంచి ఎన్సీ అభ్యర్థి మెహబూబ్ ఇక్బాల్ కైమీస్ట్రీలో ఎంఎస్సీ. ఓ ప్రభుత్వ అధికారి ఆదేశాలను బేఖాతరు చేయడం, రోష్నీ చట్టంలోని అక్రమాలపై రెండు కేసులు నమోదయ్యాయి. ఆయన వద్ద రూ.2.08 కోట్లు, భార్య విలువ రూ.1.94 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయి. ప్రస్తుతం ఆయనకు రూ.5.2 కోట్లు, రూ.1.29 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. అదేవిధంగా, దోడా వెస్ట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ప్రదీప్ కుమార్ ఆంగ్లంలో పీహెచ్‌డీ. ప్రస్తుతం అతని వద్ద రూ.28,06,639 విలువ చేసే చరాస్తులు, ఏడు లక్షల విలువైన ఆభరణాలు సహా రూ.1.70 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయి. భార్య వద్ద రూ.44,65,400 విలువ చేసే చరాస్తులు, రూ.35 లక్షల విలువైన స్థిరాస్తులతో పాటు రూ.42 లక్షల విలువైన ఆభరణాలు ఉన్నాయి. ఆ దంపతులకు రూ.50 లక్షల రుణం కూడా ఉంది.

బీజేపీ టికెట్‌పై దోడా వెస్ట్ నుంచి పోటీ చేస్తున్న శక్తి రాజ్ పరిహార్ 12వ తరగతి పాసయ్యారు. ఆమెకు రూ.55,25,000 విలువైన ఆభరణాలతో పాటు రూ.1,49,61,383 విలువైన చరాస్తులు ఉన్నాయి. భార్య వద్ద రూ.54 లక్షల విలువైన నగలతోపాటు రూ.89,44,635 విలువైన చరాస్తులు ఉన్నాయి. ఇది కాకుండా పరిహార్ రూ.1,85,50 వేల విలువైన స్థిరాస్తికి యజమాని. భార్య పేరిట రూ.7,93,750 విలువైన స్థిరాస్తి ఉంది.

నవతెలంగాణ

పొగడ్తలు, ప్రశంసలు, మనిషి జీవితంలో రాబోయే విజయానికి అడ్డుపడే ప్రతిబంధకాలు - ఫ్రాంక్లిన్

గురువారం 29 ఆగస్టు 2024
www.navatelangana.com

సంపాదకీయం

'హైడ్రా'మా కాకూడదు

'ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క...' అన్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక విషయంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో చెరువులు, కుంటలను ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టిన కబ్జారాయుళ్ల భరతం పడుతోంది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) పేరిట ఓ సంస్థను ఏర్పాటు చేసిన సర్కారు... శరవేగంతో అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తోంది. సీనియర్ ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలోని ఈ సంస్థ సినీనటుడు నాగార్జునకు చెందిన ఎస్-కన్వెన్షన్‌తోపాటు కాంగ్రెస్ సీనియర్ నేత పల్లంరాజు, మరికొందరు బడా బాబులు బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన పలు అక్రమ నిర్మాణాల పని పట్టిన సంగతి విదితమే. ఇదే ఊపులో జన్వాడలో మాజీ మంత్రి కేటీఆర్‌కు చెందినదిగా చెప్పుకుంటున్న ఫామ్ హౌస్‌ను కూడా రేపోమాపో కూల్చేస్తారనే ప్రచారం ఊపందుకుంది. ప్రతిగా ఆయన కూడా సీఎం రేవంత్‌తోపాటు మంత్రి పొంగులేటి, కాంగ్రెస్ సీనియర్లు మధుయాష్కీ గౌడ్, వివేక్, పట్నం మహేందర్‌రెడ్డి తదితరులకు చెందిన పలు నిర్మాణాలు కూడా చెరువులను ఆక్రమించి కట్టినవేనంటూ ఆరోపిం చటం మాటల యుద్ధానికి దారితీసింది. కాంగ్రెస్ నేతలు సైతం 'నిబంధనలకు విరుద్ధంగా మా నిర్మాణాలుంటే దగ్గరుండి మరీ కూల్చివేయిస్తాం...' అంటూ ప్రతి సవాళ్లు విసురుకోవటం ఇప్పటిదాకా జరిగిన కథ.

> హైడ్రాపై 'అదేముందిలే, మబ్బుల్లో పుట్టి మబ్బుల్లోనే పోతుంది...' అనే రాజకీయ విమర్శలు కూడా వెల్లువెత్తుతుండటం గమనార్హం. కాంగ్రెస్, ఇంకా చెప్పాలంటే ముఖ్యమంత్రి రేవంత్ తన రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకునేందుకు, వారి ఆర్థిక మూలాలను దెబ్బతీసేం దుకే ఈ సంస్థను ఏర్పాటు చేశారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇలాంటి వ్యాఖ్యానాలు, కామెంట్లన్నింటికీ చెక్ పెట్టాలంటే ఆక్రమణదారులు ఎంతటివారైనా సరే, వదిలిపెట్టకుండా కూల్చివేతలు కొనసాగించటం ద్వారా హైడ్రా తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుంది.



వాస్తవానికి ఉమ్మడి రాష్ట్రంలో ఒక్క హైదరాబాద్‌లోనే కాకుండా అనేక జిల్లాలు, మున్సిపాల్టీల్లోని చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాకు గురయ్యాయన్నది కాదనలేని సత్యం. తెలంగాణ వచ్చిన తర్వాత వీటన్నింటినీ రక్షిస్తాం, పరిరక్షిస్తామంటూ కేసీఆర్ సర్కారు గొలుసుకట్టు చెరువుల కోసం 'మిషన్ కాకతీయ'ను చేపట్టింది. దాంతో ప్రయోజనాలు ఒనగూరినా 'కమీషన్ కాకతీయ' అనే అపవాదును కూడా మూటగట్టుకోవటం కొసమెరుపు.

హైదరాబాద్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ కిందికి వచ్చే ప్రాంతంలో చెరువును అక్కినేని నాగార్జున ఆక్రమించి ఎస్-కన్వెన్షన్‌ను నిర్మించారనే ఆరోపణలతో దాన్ని కూల్చివేసేందుకు అప్పట్లో బుల్డోజర్లు సైతం వెళ్లాయి. కానీ ఏం జరిగిందో తెలియదుగానీ... అవి వెంటనే వెనక్కి వచ్చేశాయి. అప్పటి నుంచి ఇప్పటి దాకా పదేండ్ల కాలంలో దాన్ని ఎవ్వరూ ముట్టుకోలేదు. అంతేకాదు... ఇప్పుడు హైడ్రా కూల్చేస్తామని చెబుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన అనేకమంది నేతల అక్రమ నిర్మాణాలకు కూడా బీఆర్ఎస్ హయాంలోనే అనుమతులొచ్చిన విషయాన్ని మనం గుర్తెరగాలి. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో 'అందరూ శాఖాహారులే అయితే.. రొయ్యల బుట్ట ఎలా మాయ మైంది...' అన్నట్టు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలందరూ 'మావి అక్రమ నిర్మాణాలైతే దగ్గరుండి కూల్చేయిస్తాం...' అని చెప్పటం వింతల్లో మరీ వింతలాగా ఉంది. అందరూ చెరువు శిఖం భూములు, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపడితే ఎంఐఎం ఓవైసీ సోదరులు ఏకంగా సల్కం చెరువులోనే విద్యా సంస్థను నెలకొల్పటం పలు వివాదాలకు తావిచ్చింది. ఈ క్రమంలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్...'మాకు అక్బరుద్దీన్ అయినా ఒకటే, మల్లారెడ్డి అయినా ఒకటే...' అని చెప్పటం సామాన్యుల్లో ఆ సంస్థ పట్ల విశ్వసనీయతను పెంచింది. అందుకే హైదరాబాద్‌లో మాదిరిగానే రాష్ట్రమంతటా కబ్జాలకు గురైన చెరువులు, కుంటలను కాపాడాలి, అందుకోసం హైడ్రా తరహాలోనే ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేయాలనే డిమాండ్లు ఊపందుకున్నాయి. అంటే నీటి వనరుల ఆక్రమణలతో హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకూ ప్రజలు ఎంతగా విసిగిపోయారో, ఎన్ని ఈతి బాధలు పడ్డారో అర్థం చేసుకోవచ్చు.

అయితే హైడ్రాపై 'అదేముందిలే, మబ్బుల్లో పుట్టి మబ్బుల్లోనే పోతుంది...' అనే రాజకీయ విమర్శలు కూడా వెల్లువెత్తుతుండటం గమనార్హం. కాంగ్రెస్, ఇంకా చెప్పాలంటే ముఖ్యమంత్రి రేవంత్ తన రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకునేందుకు, వారి ఆర్థిక మూలాలను దెబ్బతీసేం దుకే ఈ సంస్థను ఏర్పాటు చేశారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇలాంటి వ్యాఖ్యానాలు, కామెంట్లన్నింటికీ చెక్ పెట్టాలంటే ఆక్రమణదారులు ఎంతటివారైనా సరే, వదిలిపెట్టకుండా కూల్చివేతలు కొనసాగించటం ద్వారా హైడ్రా తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుంది. రాజకీయ ప్రమేయం కాని, లేని నిఖార్సయిన సంస్థ అనే విధంగా అది తన సత్తా చాటాలి. తద్వారా ఇది పొలిటికల్ 'హైడ్రా'మా కాదని చెప్పగలగాలి. అలా చాటగలిగినప్పుడే ప్రభుత్వానికి, హైడ్రాకు ప్రజల మద్దతు ఉంటుంది. హైడ్రాతో సంబంధం లేకపోయినా హైదరాబాద్‌లోని మూసీ పరివాహక ప్రాంతంలో నాలాల పక్కనున్న పన్నెండు వేల కుటుంబాలను కూడా తరలించనున్నారనే వార్తలు వెలువడుతున్న వేళ... వారందరికీ నష్టపరిహారం, పునరా వాసం తదితరాంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కరించాల్సిన అవసరముంది.

ఏకీకృత పెన్షన్- మరో అసంపూర్ణ పథకం!



జి.తిరుపతయ్య
9951300016

యూనిఫైడ్ పెన్షన్ స్కీం(యుపిఎస్) అనే పేరున కొత్త పెన్షన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఎంతో అట్టహాసంగా రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించబడిన నూతనపెన్షన్ విధానం (ఎన్పీఎస్) అత్యంత లోపభూయిష్టం, నిష్ప్రయోజనకరమైనదని కేంద్ర ప్రభుత్వం బహిరంగంగా అంగీకరించినట్లయింది. ప్రకటించ బడిన యుపిఎస్ స్కీం మెరుగైనదే తప్పా ఓపిఎస్‌కు సరితూగేది కాదు. కాంట్రిబ్యూషన్లతో సంబంధం లేకుండా పెన్షన్ కావాలని డిమాండ్ చేస్తే కాంట్రిబ్యూషన్లు తప్పనిసరి చేస్తూ, ఆ కాంట్రిబ్యూషన్‌లలో కేవలం చివరి ఐదునెలల జీతం మాత్రమే చెల్లించే పద్ధతి ప్రకటించింది.అదే ఎన్పీఎస్‌లో మొత్తం కాంట్రిబ్యూషన్లలో అరవైశాతం పదవీ విరమణ సందర్భంగా విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంది. యుపిఎస్ ప్రకటనతో ఎన్పీఎస్ సరైనది కాదని మాత్రం దేశం అంగీకరించినట్లయింది. గత ఇరవైయేండ్లుగా దేశవ్యాప్తంగా అనేక డిపార్ట్‌మెంట్లు, రంగాల్లోని సంఘాలు, వీటికి తోడు కేంద్ర కార్మిక సంఘాలు, ఇండిపెండెంట్ ఫెడరేషన్లు కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా వామపక్ష పార్టీలు,వాటి అనుబంధ సంఘాలు ఈ అంశంపై నిర్విరామంగా చేస్తున్న పోరాట ఫలితమిది. దీనిపై నిర్విరామ పోరాటం చేసిన ప్రతిఒక్కరూ అభినందనీయులే. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో గతేడాది జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అనే పేరు మీద జిల్లాల వారీగా సెమినార్లు రాష్ట్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అనేకమంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులను కదిలించి ప్రభుత్వాలు గుర్తించేలా చేసిన ప్రయత్నం గొప్పది. ఇందులో కూడా స్థానిక ఆల్ ఇండియా ఇన్సురెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐ ఇఏ) క్యాడర్, సభ్యులు తీవ్రంగా కృషి చేశారు. ఎన్పీఎస్‌ను బీజేపీ అనుబంధ సంఘమైన బీఎంఎస్ లాంటి సంఘం ఏనా డూ వ్యతిరేకించలేదు. దాని స్థానంలో కొత్త పథకాన్నీ కోరలేదు. అసలు తమ వైఖరేంటో కూడా చెప్పలేదు. కానీ ఇప్పుడు సంబ రాలకు సిద్ధమవడం హాస్యాస్పదం. ఎంతోమంది కార్మికులు, ఉద్యోగులు, ఏండ్లుగా చేసిన పోరాటాల త్యాగ ఫలితమిది.

అయితే ఎన్పీఎస్ మంచిది కాదని అంగీకరించినప్పుడు ఎంతోఆదరణ పొందిన ఓపిఎస్‌ను పునరుద్ధరించకుండా మళ్లీ కొత్తపేరుతో యుపిఎస్‌ను తీసుకురావడం వెనుక కచ్చితంగా యాజమాన్యం తన బాధ్యతను గిరి గీసుకుంటున్నదన్నది స్పష్టం. ఒక ఉద్యోగిని నియమించుకున్న తర్వాత జీవితకాలం మరే ఉపాధి చేపట్టకుండా సంకెళ్లు విధించి తమ సంస్థకు మాత్రమే ఉపయోగించుకున్న ఈ యాజమాన్యం పదవీ విరమణ అనంతరం, వృద్ధాప్యంలో సరైన చేయూతను ఇవ్వాల్సిన బాధ్యతపై ఇలాంటి తిరకాసులు పెట్టడం గర్హనీయం.

అందుచేతనే ఉద్యోగి కాంట్రిబ్యూషన్‌తో సంబంధం లేకుండా డిఫైన్డ్ పెన్షన్ పద్ధతి ఉండాలన్నది విశ్వవ్యాప్త అభిప్రాయం. ప్రకటిం చిన యుపిఎస్‌లో కాంట్రిబ్యూషన్స్ కూడా ప్రస్తావించడంతో ఈ స్కీములో ఆశాజనకంగా గోచరిస్తున్న యాభైశాతం అనే అంశం సందేహాత్మకమౌతుంది.

ఓపిఎస్‌తో సరితూగని యుపిఎస్

యుపిఎస్‌లో డిఫైన్డ్ యాభై శాతం పూర్తి పెన్షన్ కోసం 25 ఏండ్ల కనీస సర్వీస్ చేసి ఉండాలి. పెన్షన్ కోసం కనీసం పదేండ్ల సర్వీస్ అయినా ఉండాలి. 10నుండి 25 సం.ల మధ్య సర్వీస్ చేసిన వారికి ప్రపోర్షనేట్‌గా పెన్షన్ వర్తిస్తుంది. సూపర్ యాన్యుయేషన్‌కు ముందు 12 నెలల్లో తీసుకున్న సగటు ప్రాథమిక వేతనంలో యాభై శాతం పెన్షన్‌గా ఇస్తారు. పెన్షనర్ మరణానికి ముందు చివరిగా తీసుకున్న పెన్షన్‌లో 60శాతం పెన్షన్ కచ్చితంగా కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు. కనీసం పదేండ్ల సర్వీసు తర్వాత సూపర్ యాన్యుయేషన్‌పై నెలకు కనీస పెన్షన్ రూ.10వేలు హామీ ఇవ్వబడుతుంది. హామీ ఇవ్వబడిన పెన్షన్‌పై, కుటుంబ పెన్షన్‌పై, హామీ ఇవ్వబడిన కనీస పెన్షన్‌పై సర్వీస్‌లో ఉన్నఉద్యోగులు లాగే పారిశ్రామిక కార్మికులకు ఆల్‌ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (ఏఐసిపిఐ) ఆధారంగా డియర్‌నెస్ అలవెన్స్ కూడా వర్తిస్తుంది. కనీస పెన్షన్ యాభైశాతం పెన్షన్‌గా ప్రకటించి దానిపై కరువు భత్యాన్ని కూడా ఇవ్వాలనే ప్రతిపాదన ఆహ్వానించదగినదే. కానీ ఫుల్ పెన్షన్ పొందడానికి విధించిన 25 సంవత్సరాల సర్వీస్ అర్హత గతంలో ఇది ఇరవైయేండ్లుగా వుండేది. గ్రాట్యూటీకి అదనంగా చెల్లించ ప్రతిపాధించిన (25 ఏండ్ల సర్వీసుంటే ఇది చివరి ఐదు నెలల జీతానికి సమానం, పదేండ్ల సర్వీసుంటే రెండు నెలల జీతానికి సమానం) దాని ద్వారా ఓపిఎస్‌లో వచ్చే కమ్యుటేషన్‌కి, ఎన్పీఎస్‌లో వచ్చే అరవైశాతం విత్‌డ్రాయల్‌కి చరమగీతం పాడినట్లయింది. పదేండ్ల సర్వీస్ ఉంటే కనీసం పదివేల రూపాయల కనీస పెన్షన్ యుపిఎస్‌లో ఉన్నది. అయితే ఓపిఎస్‌లో కనీస పెన్షన్ తొమ్మిదివేలే ఉన్నప్పటికీ కనీసంగా పద్నాలుగు వేలకు పైగా డిఎతో వస్తుంది. పదేండ్ల కన్న తక్కువ సర్వీసుంటే యుపిఎస్‌లో ఎలాంటి చెల్లింపు ఉండదు. పెన్షనరు మరణానంతరం అరవై శాతం ఫ్యామిలీ పెన్షన్ కూడా ప్రకటించబడింది. ఓపిఎస్‌లో అమల్లో వున్న వందశాతంపై (ఫుల్ పెన్షన్)పై 30 శాతం కూడా దీనికి సమానమే! అయితే కనీస ఫ్యామిలీ పెన్షన్ యుపిఎస్‌లో లేదు. కనీస పెన్షన్ పదవీ విరమణకే తప్ప ఫ్యామిలీ పెన్షన్‌కి కాదు. ఓపిఎస్‌లో పెన్షనరైనా ఫ్యామిలీ పెన్షనరైనా ఎనభైయేండ్లు దాటితే అదనపు పెన్షన్‌గా 20శాతం, 85 దాటితే 30శాతం, 90దాటితే 40శాతం, 95 దాటితే 50శాతం, 100 దాటితే వందశాతం చెల్లించే అవకాశమున్న అంశాన్ని యుపిఎస్ ప్రస్తావించలేదు. యుపిఎస్ ప్రతిపాదనలన్నీ ఎన్పీఎస్ కన్నా మెరుగైనవిగా ఉన్నట్టు కనిపిస్తున్నా సర్వామోదమైన ఓపిఎస్‌కు సరితూగేవి కావు. 31 జులై 2024న 99, 77, 165 ఎన్పీఎస్ సభ్యులతో రూ.10,53, 850 కోట్ల కలిగిన ఫండ్‌కు మరింత జోడించి ప్రయివేటు పెట్టుబడిదారులకు అప్పజెప్పడమే ఇది.

2003 పెన్షన్ అంశం..పూర్వాపరాలు

వృద్ధాప్య పెన్షన్ల పేర్ల మార్పుపై వున్న శ్రద్ధ దాని పునరుద్ధరణపై కేంద్రానికి లేదు. 2003లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంగా నామకరణం చేసి, ఆ తర్వాత డిఫైన్డ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం- న్యూ పెన్షన్ స్కీం అంటూ చివరికి నేషనల్ పెన్షన్ సిస్టంగా కొనసాగిస్తున్నారు. ఇప్పుడు యూనిఫైడ్ పెన్షన్ స్కీం అంటున్నారు. ఈ ఎన్పీఎస్‌ను 2003లో అప్పటి వాజ్‌పేయి ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా రహస్యంగా తీసుకువచ్చి నిరసనలకు కూడా అవకాశమివ్వలేదు. ఓల్డ్ పెన్షన్ స్కీం (ఓపిఎస్) సివిల్ సర్వీసెస్ నిబంధనలు- 1972 అనుగుణంగా అమలు జరుగుతున్నాయి. 2004 నుండి అమల్లోకి తెచ్చిన ఎన్పీఎస్ కోసం పిఎఫ్ఆర్‌డిఎ బిల్లును 2013 సెప్టెంబర్ పార్లమెంటులో పాస్ చేయించారు. అప్పటివరకు జమైన మొత్తమంతా కేంద్ర ప్రభుత్వ ఖజానాలోనే ఉండేది. సివిల్ సర్వీసెస్ నిబంధనలకు కొన్ని సవరణలను 2021లో చేసినప్పటికీ పెన్షన్‌పై మాత్రం సవరణలు చేయలేదు. ఎన్పీఎస్‌పై నిరసనలు వెల్లువెత్తడంతో కావాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు మార్చుకోవచ్చని సన్నాయి నొక్కులు నొక్కుతూ ఇన్నాళ్లూ ఎన్పీఎస్‌కు జమకాబడిన మొత్తాలను కేంద్రం తిరిగి ఇవ్వదని స్పష్టం చేసింది. అలాంటప్పుడు రాష్ట్రాలు ఎందుకు ముందుకొస్తాయి? అయితే పోరాటాలు మరింత పెరగడంతో ఫైనాన్స్ సెక్రెటరి టి.వి.సోమనాథన్ ఆధ్వర్యంలో గతంలోనే కమిటీ వేసింది. కానీ కమిటీ రిపోర్ట్ ఇంకా ఇవ్వలేదని ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రతిపక్ష పార్టీల ప్రశ్నలకు సమాధానంగా ప్రకటించింది. కాపిటల్‌గైన్స్ టాక్స్, లిటరల్ ఎంట్రీ ద్వారా సివిల్ సర్వెంట్‌లను నియమించాలనుకోవటం వంటి వాటిల్లో తీవ్ర వ్యతిరేకత రావటం, త్వరలో జరగనున్న జమ్మూకాశ్మీర్, హర్యానా రాష్ట్రాల ఎన్నికలు, ఆ తర్వాత మరికొన్ని రాష్ట్రాల ఎన్నికల దృష్ట్యా యుపిఎస్‌ను ప్రకటించారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.అంటే రాజకీయ ప్రయోజనాలు ప్రజల ఆర్థిక జీవన విధానాలను ప్రభావితం చేస్తున్నప్పుడు అది మంచి ప్రజాస్వామ్య లక్షణం అనిపించుకోదు.



ప్రావిడెంట్ ఫండ్ విధానానికి పాతర

ఎన్పీఎస్ అమలు జరుగుతున్నప్పటి నుండి ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని పూర్తిగా రద్దు చేశారు. ఇప్పుడు యుపిఎస్‌లో కూడా ప్రావిడెంట్ ఫండ్ గురించిన మాటెత్తలేదు. ఎన్పీఎస్‌కు ఉద్యోగి తన జీతం నుండి పదిశాతం కాంట్రిబ్యూట్ చేస్తే యజమాని 14శాతం కాంట్రిబ్యూట్ చేసి రెండింటిని ఫండ్ మేనేజర్లకు అప్పచెబుతున్నారు. ఈ ఫండ్ మేనేజర్లు నిబంధనల ప్రకారం స్టాక్ మార్కెట్‌లతో పాటు ఇతర ప్రదేశాల్లో పెట్టుబడులుగా పెట్టి జమగాబడిన మొత్తాన్ని ఉద్యోగి పదవి విరమణ సందర్భంగా అరవై శాతాన్ని పన్ను మినహాయించిన తర్వాత తీసుకునే అవకాశం ఉంది. మిగతా నలభై శాతం పెన్షన్ కోసమై వినియోగించాలి. ప్రకటించబడిన యుపిఎస్ కు కూడా పదిశాతం ఉద్యోగి కాంట్రిబ్యూట్ చేస్తారు. యాజమాన్యం 14శాతం నుండి అంచలంచెలుగా 18.5శాతానికి పెంచే అవకాశం ఉందని కూడా ప్రకటించ బడింది. అయితే ఇదంతా కూడా మళ్లీ ఫండ్ మేనేజర్ల దగ్గరికి వెళుతుందా లేదా యాజమాన్యమే అభివృద్ధి పరుస్తుందా అనేది స్పష్టత లేదు. డిఫైన్డ్(నిర్ధారిత) యాభైశాతం పెన్షన్ ఇవ్వాలనుకున్నప్పుడు కాంట్రిబ్యూషన్లు సరిపోకపోతే సదరు లోటును ఎవరు భర్తీ చేస్తారు? ఉదాహరణకు ఓపిఎస్‌లో ఉద్యోగుల జీతాల నుండి పదిశాతం కాంట్రిబ్యూషన్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా చేరుతుంది.ఆ ప్రావిడెంట్ ఫండ్ ఇంట్రెస్ట్‌తో కలిపి పదవి విరమణ సందర్భంగా చెల్లించబడుతుంది. కేంద్ర ప్రభుత్వము ఎలాంటి కాంట్రిబ్యూషన్లు చేయకుండా పెన్షన్ బాధ్యత ఏర్పడినప్పుడు ప్రభుత్వ నిధుల నుంచి వితరణ చేస్తుంది. అదే ప్రభుత్వరంగాలైతే ఉద్యోగులనుండి ఎంత మేరకైతే రికవరీ చేయబడిందో దాన్నంతా పిఎఫ్‌కి జమచేసి, యాజమాన్యం అంతే మొత్తాన్ని పెన్షన్ ఫండ్‌గా ప్రత్యేక అకౌంటు ద్వారా తమ లెక్కల్లో చూపిస్తుంది. అయితే పెన్షన్ ప్రాధాన్యత ఏర్పడినప్పుడు మాత్రం ఈ ఫండ్‌లో ఎంత ఉందన్న దానిపై సంబంధం లేకుండా డిఫైన్డ్ పెన్షన్‌ను ఉద్యోగికి చెల్లిస్తోంది. ప్రావిడెంట్ ఫండ్ షరామామూలే. ప్రకటించిన యుపిఎస్‌లో ఇలాంటి వెసులుబాటు కనపడలేదు. ప్రకటించిన యుపిఎస్‌లో మరో ప్రమాదకరంగా కనిపిస్తున్నది. అది ఏంటంటే ఉద్యోగి, యాజమాని కలిసి చేసిన కాంట్రిబ్యూషన్లు దీర్ఘకాలం కొనసాగినప్పుడు చివరి వేతనంలోని యాభైశాతం కన్నా ఎక్కువ మొత్తం పెన్షన్ స్థిరపడే అవకాశం కూడా ఉన్నది. ఈ లోపభూయిష్టత ఉన్నది కాబట్టే వద్దనుకునేవాళ్లు ఎన్పీఎస్‌లో కొనసాగవచ్చు అనే ప్రకటన కూడా చేయబడింది. వెరసి, ఓపిఎస్- ఉద్యోగి కాంట్రిబ్యూషన్లను ప్రావిడెంట్ ఫండ్ రూపంలో వెనక్కి ఇస్తూ ఏర్పడే డిఫైన్డ్ పెన్షన్. యుపిఎస్- ఉద్యోగి, యాజమాన్యం కలిసి చేసిన కాంట్రిబ్యూషన్ల వివరాలను ప్రకటించకుండా ఏర్పడే డిఫైన్డ్ బట్ డిఫెక్టివ్ పెన్షన్‌లా గోచరిస్తున్నది.

> పదేండ్ల సర్వీస్ ఉంటే కనీసం పదివేల రూపాయల కనీస పెన్షన్ యుపిఎస్‌లో ఉన్నది. అయితే ఓపిఎస్‌లో కనీస పెన్షన్ తొమ్మిదివేలే ఉన్నప్పటికీ కనీసంగా పద్నాలుగు వేలకు పైగా డిఎతో వస్తుంది. పదేండ్ల కన్న తక్కువ సర్వీసుంటే యుపిఎస్‌లో ఎలాంటి చెల్లింపు ఉండదు. పెన్షనరు మరణానంతరం అరవై శాతం ఫ్యామిలీ పెన్షన్ కూడా ప్రకటించబడింది. ఓపిఎస్‌లో అమల్లో వున్న వందశాతంపై (ఫుల్ పెన్షన్)పై 30 శాతం కూడా దీనికి సమానమే! అయితే కనీస ఫ్యామిలీ పెన్షన్ యుపిఎస్‌లో లేదు. కనీస పెన్షన్ పదవీ విరమణకే తప్ప ఫ్యామిలీ పెన్షన్‌కి కాదు. ఓపిఎస్‌లో పెన్షనరైనా ఫ్యామిలీ పెన్షనరైనా ఎనభైయేండ్లు దాటితే అదనపు పెన్షన్‌గా 20శాతం, 85 దాటితే 30శాతం, 90దాటితే 40శాతం, 95 దాటితే 50శాతం, 100 దాటితే వందశాతం చెల్లించే అవకాశమున్న అంశాన్ని యుపిఎస్ ప్రస్తావించలేదు. యుపిఎస్ ప్రతిపాదనలన్నీ ఎన్పీఎస్ కన్నా మెరుగైనవిగా ఉన్నట్టు కనిపిస్తున్నా సర్వామోదమైన ఓపిఎస్‌కు సరితూగేవి కావు.

సాధారణంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు మొదటగా అమలు జరపడం ఆనవాయితీయే. అయితే కేంద్ర ప్రభుత్వానికి అనుబంధంగా, ప్రభుత్వ రంగాలుగా, కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో స్వతంత్ర సంస్థలుగా, రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేస్తున్న వివిధ డిపార్ట్మెంట్‌లకు ఈ నిబంధనలు వర్తించడానికి ఆయా రంగాలవాళ్లు అనేక పోరాటాలు చేయాల్సి వస్తున్నది. అందుచేత కేంద్రం ఈ తప్పిదాన్ని పునరావృతం చేయరాదు. అయితే యుపిఎస్ ఎన్పీఎస్ కన్న మెరుగైనదిగానే కనిపిస్తున్నప్పటికీ దాన్ని ఎంచుకోవాల్సి వచ్చినప్పుడు సంఘాల సలహాలు తప్పనిసరి. అయితే అంతిమ లక్ష్యం ఓపిఎస్ కాబట్టి మరిన్ని పోరాటాలకు కార్మికవర్గం సిద్ధపడాల్సిందే.

భగ్గుమన్న 'భారతావని'



బి.హైమావతి
9490098023

పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా వైద్య కళాశాలలో జరిగిన ట్రెయినీ వైద్యవిద్యార్థిపై జరిగిన లైంగికదాడి, హత్య ఘటనపై గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఘోరాతి ఘోరమైన ఈ అమానవీయ ఘటన భారత ప్రజల విజ్ఞతను ప్రశ్నిస్తోంది. అన్ని తరగతుల నుంచి ఏదో రూపంలో నిరసన వ్యక్తమవు తోంది. ఇలాంటి దారుణ మారణ కాండపై ఎవరైనా స్పందించాల్సిందే మరి. అలా స్పందిం చిన ప్రజలందరికీ వందనాలు. అయితే ఇక్కడే కొన్ని ప్రశ్నలకు పౌర సమాజం సమాధానాలు వెతుక్కోవాల్సిన అవసర ముంది. ఎందుకంటే ఆగస్టు 15 భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని, దేశ ప్రజలంతా తెల్లదొరల బానిస సంకెళ్లను తెంచుకుని విముక్తి పొందారని ఎంతో సంబరంగా జెండా పండుగ చేసుకుంటున్నారు. కానీ అదే రోజు కోల్‌కతా నగరంలోని ఆర్‌జికార్ వైద్య కళాశాలలో, చదువుల తల్లి మౌమిత అనే వైద్య విద్యార్థిని అర్ధరాత్రి పది మంది మానవ మృగాల చేత లైంగికదాడికి గురై, హత్యగావించబడింది. కళాశాలలో జరుగుతున్న అరాచకాలు, డ్రగ్స్ విక్రయాలు యువతకు హాని చేస్తాయని, వాటిని కట్టడి చేయాలని పైఅధికారులకు ఫిర్యాదు చేయటం వల్లనే ఆమెపై ఇంతటి క్రూరత్వం జరిగిందని మీడియా అం దించిన సమాచారం. మన ప్రజాస్వామ్యం మేడిపండని చెప్పుకోడానికి తప్ప చేయడానికి, పాటించడానికి కాదని మనకు తెలిసినంత ఆ లేత మనసుకు తెలియదు కదా పాపం. 'ఆమె చేసింది కరెక్ట్ కాదంటే ఏమంటారు? అబ్బే, ప్రశ్నించాలండీ, లేకపోతే సమాజం ఏమైపోతుంది? అంటారు. కానీ, నేను నా పిల్లలు జాగ్రత్త. ఏదయినా చూసినా చూడనట్టుండనే నేర్పుతారు ఎక్కువమంది తల్లి దండ్రులు.' ఆడపిల్లల ను రక్షించుకోవాలంటే నేర్పాల్సింది పిరికితనం కాదు, ధైర్యసాహసాలని ప్రతిఒక్కరికీ అర్థం కావాలి.

మన దేశంలో ఇటువంటి అకృత్యాలు ఎన్నో జరిగాయి. నిర్భయ, కతువా, ఉన్నావో, హత్రాస్, దిశ, ఆయేషామీరా, బిల్కిస్ బానో లాంటి సంఘటనలు ప్రజానీకాన్ని మేల్కొల్పాయి. నిందితులను శిక్షించాలని పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి. అయినప్పటికీ ప్రభుత్వాలు సరైన జోక్యం చేసుకోకపోవడం వల్ల 'కోల్‌కతా' లాంటి ఘటనల్లో కామపిశాచాలు మరింత వికృత రూపాల్లో పెట్రేగాయి. ఇదే మొదలూ కాదు, ఇదే చివరిదీ కాదు. మరీ ఏం చేద్దాం? కానీ మన ఆలోచనల్లోనే లోపం ఉంది. రోగానికి తగిన మందు వేస్తే రోగం తగ్గుతుంది. రోగమొకటైతే మందు ఒకటి వేస్తున్నాం. పై ఘటనలు జరిగిన పలు సందర్భాల్లో, సామాజికవేత్తలు, మహిళాసంఘాలు అనేక అంశాలను గమనించి ప్రజల ముందు, ప్రభుత్వాల ముందుంచాయి. ఆ సమస్యల లోతుల్లోకి ఈ నిరసనకారులు తొంగిచూడరు. నిర్భయ ఘటనలో, దిశా ఘటనలో గమనిస్తే ముద్దాయిలు చదువులేని అల్లరి గ్యాంగు, మురికివాడల్లో పెరిగిన వాతావరణం, చిన్న వయసులో తాగుడుకు బానిసలై మైకంలో ఈ తప్పులు చేసినట్టు, వారు వాంగ్మూలం ఇచ్చినట్టు జైళ్లకెళ్లి వారిని ఇంటర్వ్యూ చేసిన పెద్దలు చెప్పారు. అంటే ఇక్కడ సమాజంలో అసమానత, దారిద్ర్యం కూడా ఓ కారణమే. మరో రకం, దేశంలో మతం ముసుగులో దొంగ బాబాలు, మూఢనమ్మకాల ఊబిలో చిక్కుకునే మహిళలు వారి విషకౌగిళ్లకు బలవ్వడం. డేరా బాబా ఆశ్రమ స్థలంలో వందకు పైగా అమ్మాయిల అస్థిపంజరాలు దొరికాయంటే మన దేశంలో మహిళల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మనం గొప్పగా చెప్పుకునే సాంప్రదాయాల ముసుగులో జరిగే ఈ ఘోరాల పట్ల సమాజం ఏమేరకు స్పందించింది? 'అయ్యో బాబాలను ఏమైనా అంటే పాపం కదా' అనేది ఇంకోవాదన తెరమీదకి వస్తోంది. మన పాల కుల విధానాలు, వారి రాజకీయ అవసరాల కోసం యువతను డ్రగ్స్ మాఫియాలుగా, గుండాలుగా, తాగుడుకు బానిసలను చేసి వాడుకుంటున్న తీరు చూస్తూనే ఉన్నారు కదా! ఎన్నికల్లో బిర్యానీ ప్యాకెట్లు, లిక్కర్ సీసాలు చేతికిచ్చి వారిని పెడతోవ పట్టించ డం వారిని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ల డమా? లేదంటే అధ:పాతళంలోకి తొక్కెయడమా? ఆదా యం కోసం మద్యాన్ని గల్లీగల్లీకి సరఫరా చేస్తున్నది ప్రభుత్వ పెద్దలు కాదా? దీని వెనుక గల పర్యవసనాల్ని పట్టించుకునేదెవరు? ప్రశ్నించాల్సిం దెవరు?



ఇవాళ కోల్‌కతా ఘటనలో, గతంలో అనేక సందర్భాలలో, ముద్దాయిలకు అండగా నిలిచింది అక్కడి పాలకులే. అంతేకాదు మన న్యాయవ్యవస్థ, చట్టాలు ఏవిధంగా పని చేస్తున్నాయో చూస్తే, మహిళల రక్షణ కోసం ఎందరో సంఘ సంస్కర్తలు, మహిళా సంఘాలు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలు చాలా సందర్భాలలో నిరుపయోగమ వుతున్నాయి. ముద్దాయిలకు శిక్ష పడేదాకా పోరాడటంలో పౌర సమాజం బాధితులకు అండగా నిలవడం లేదు. రాజకీయ నాయకులు, వారి అనుయాయుల బెదిరింపులకు భయపడి సాక్ష్యాలు తారుమారు చేస్తున్నారు. అవన్నీ చూస్తూ ఊరుకోవడం వల్లనే ఘోరాలు చేసినవాళ్లు తలెగరేసి తిరుగుతున్నారు. ఉదాహరణకు, అయేషామీరా కేసులో ఆ తల్లి ఆక్రందనలు ఎంతమంది పట్టించుకున్నారు? ఇంతమంది త్యాగాలతో సాధించిన చట్టాలను సద్వినియోగం చేసుకోవడం, వారిని రక్షించు కోవడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి. మన స్వంత సంపద, డబ్బు, బంగారం, ఇండ్లు, భూములు ఏవిధంగా భద్రంగా దాచుకుంటామో, చట్టాలను కూడా నిరంతరం గమనిస్తూ అమలు జరిపించు కోవాలి. అవి అమలు జరగనియెడల బాధితులే కాదు, ప్రజలంతా స్పందించాలి, అవసర మైన చోట ఉద్యమించాలి.

కేవలం ఒక ఘటన జరగ్గానే ఆందోళన చేసి, ఆ తర్వాత మర్చిపోతే ఉపయోగం లేదు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని అంటారు. నిండు నూరేండ్లు బతికి అనుభవిం చాల్సిన జీవితం మట్టిపాలైనాక, ఇంక ఆత్మకు శాంతి ఎట్లా ఉంటుంది? ఘోషిస్తుంది తప్ప. బాధితుల ఆత్మ శాంతించాలంటే, మరొక అమ్మాయిని బలి కానివ్వబోమని నినదించాలి. ప్రతి సమస్యకూ ఓ పరిష్కారం ఉంటుంది. సరిగ్గా ఆలోచిస్తే, అందరూ ఐక్యంగా కదిలితే మన బిడ్డలు రక్షించబడతారు. అంతేకాని ఆడపిల్లను ఆస్తిలాగా లాకర్లో పెట్టో, ఇంట్లో బంధించో కాపాడలేము. ఎందుకంటే వాళ్లు మన తోటి మనుషులు, వస్తువులు కాదు గదా దాచిపెట్టడానికి. పిల్లలకు నేర్పాల్సింది కన్నీరు కార్చటం కాదు, కన్నెర్రజేయటం. కాళికామాతను ఆరాధించే దేశంలో పుట్టాము. ఒక్కొక్కరు ఒక కాళికగా మారితేనే మహిషాసురులను మర్దించ గలం, మనల్ని మనం రక్షించుకోగలం.

పసలేని ప్రసంగం

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన పదకొండవ ప్రసంగం ఇప్పటి వరకూ ఆయన చేసిన వాటిలో అతి సుదీర్ఘమైంది. ఆయన కొలబద్దలతో చూసినా అత్యంత నిరుత్సా హకరమైంది. ఆ ప్రసంగంలో ప్రధాన భాగం తన సర్కారు విజయాల జాబితాను వల్లించడానికే సరిపోయింది. స్వచ్ఛ భారత్ నుంచి జల్ జీవన్ మిషన్ నుంచి పునరుత్పాదక ఇంధనం వరకూ, బ్యాంకింగు రంగాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన వాటితో సహా సంస్కరణల వరకూ అందులో ఏకరువు పెట్టారు. వీటన్నిటిని కూడా వికసిత్ భారత్ 2047 గురించిన అస్పష్ట భాషణలో పొందుపర్చారు. సాధించిన విజయాలుగా చెప్పు కున్న కొన్నిటికి వాస్తవ పునాది లేనే లేదు. ఉదాహ రణకు పునరుత్పాదక ఇంధనం విషయానికి వస్తే జి20 దేశాలన్నీ కలసి సాధించిన దానికంటే ఇండియా ఒక్కటే ఎక్కువ సాధించిందని ఆయన చెప్పుకున్నారు. ఈ గొప్పలకు ప్రాతిపదిక ఏమిటో తెలియదు.

ఉపాధి సమస్య, ఉత్పత్తి గొప్పలు

మూడోసారి అధికారంలోకి వచ్చాక చేసిన తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం గనక తన ప్రభుత్వం అమలు చేసే నూతన వైఖరులు, విధానాలు ఏమిటో మోడీ చెబుతారని ఎవరైనా ఆశిస్తారు. కాని అలాంటివాటి ఊసే లేదు. మనం స్వర్ణయుగ భారత్‌లోకి ప్రవేశించబోతున్నామన్న హామీ ఒక్కటే ఆయన ఇచ్చిన హామీ. లోక్‌సభ ఎన్నికలలో ప్రధానంగా ముందుకొచ్చింది ఉద్యోగ కల్పన సమస్య కాగా యువతకు ఇంటి ముంగిట్లో అసంఖ్యాకమైన ఉద్యోగావకాశాలు వచ్చేశాయని మోడీ ప్రకటించారు. కానీ ఈ అవకాశాలేమిటో మాత్రం నిర్దిష్టంగా చెప్పింది లేదు. ఆయన ప్రభుత్వం చేసిందల్లా ఒకటే. కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగాలతో ముడిపడిన కొన్ని ప్రోత్సాహకాలను ప్రకటిం చడమే. ఈ పథకాలు 500 అగ్రశ్రేణి కంపెనీలలో ఇంటర్న్‌షిప్ చేయడా నికి అవకాశం కల్పిస్తాయి. ఇందులోనూ వేతనాల మొత్తంలో కొంతభాగాన్ని ప్రభుత్వం సబ్సిడీగా తన ఖజానా నుంచి సమకూరుస్తుంది. ఏమైనా ఈ నియామకం కూడా ఏడాది పాటు మాత్రమే వుంటుంది. అంటే నిర్ణీత కాలానికి మాత్రమే వారిని తీసుకుంటారన్న మాట. శిక్షణ పొందిన వారిని ఏడాది తర్వాత క్రమబద్ధీకరించ కుండా మళ్లీ కొత్తవారిని నియమిం చుతారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యకు ఇది ఏ విధంగానూ పరిష్కారం చూపబోదు. అయితే ఉద్యోగాల గురించి వున్నది ఈ ఒక్క ప్రస్తావన మాత్రమే. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఉత్పత్తి రంగం కీలకమని మోడీ అంటా రు. భారతదేశం ఉత్పత్తి హబ్‌గా మారే రోజు ఎంతో దూరంలో లేదనీ చెబుతారు. అయితే ఉత్పత్తి రంగంలో, పారిశ్రామికా భివృద్ధిలో మన పరిస్థితి మాత్రం ఇందుకు సంబంధించి పెద్ద విశ్వాసం కలిగించదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం జీడీపీలో ఉత్పత్తి రంగం వాటా 2014లో 15 శాతం వుంటే 2024 ఆర్థిక సంవత్సరం నాటికి 13 శాతానికి పడిపో యింది. గత పదేళ్లలోనూ దాదాపు యాభై వేల చిన్న మధ్య తరహా పరిశ్రమల మూతల్లో 3,17,641 ఉద్యోగాలు లేకుండా పోయాయని సంబంధిత మంత్రి 2024 జులై 25న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కనుక ఇండియా అంతర్జాతీయ పారిశ్రామిక హబ్‌గా రూపొందు తుందని మోడీ గొప్పలు చెప్పుకోవడం బూటకమని అర్థమవుతుంది.



అవినీతిపై యుద్ధమంటే..?

అవినీతిపై యుద్ధం గురించి మాట్లాడే సందర్భంలో మోడీ ఒక విచిత్రమైన ప్రస్తావన చేశారు. అవినీతిపై పోరాటం కోసం ఒక మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు. తన ప్రతిష్టనే ఫణంగా పెట్టినట్టు చెప్పారు. ఇక అవినీతికి వ్యతిరేకంగా తన పోరాటం పూర్తి నిజాయితీతో వేగంగా కొనసాగుతుందన్నారు. ఈ మొత్తం ప్రసంగంలో మరీ కపట పూరితంగా వున్న భాగం ఇదే. గౌతమ్ అదానీ గ్రూపు కంపెనీలు కార్పొరేట్ అవినీతికి, చట్టాల ఉల్లంఘనకు పాల్పడితే ఆ తీవ్రారోపణల నుంచి కాపాడటానికి మోడీ ఎంతగా బరితెగించిందీ గత ఏడాది చూశాం. ఇప్పుడు కూడా ఆయన ప్రభుత్వం అదానీ గ్రూపుపై దర్యాప్తుల విషయంలో లాలూచీ పడిన సెబీ అధ్యక్షురాలిని కాపాడేందుకు ఆయన ప్రభుత్వం ఎంతకైనా సిద్ధపడుతున్నదీ చూస్తున్నాం. మోడీకి సంబంధించినంత వరకూ అవినీతిపై పోరాటం అంటే ఈడిని, సిబిఐని ప్రతిపక్ష నాయకులపై ప్రయోగించడం, వారిపై తప్పుడు కేసులు బనాయించడం మాత్రమే.

మహిళలు, ముస్లింలపై దాడికే కోడ్?

మోడీ ప్రధాని పదవి చేపట్టినప్పటికీ తన పార్టీ మాత్రం లోక్‌సభలో మెజార్టీ కోల్పోయింది. ఆరెస్సెస్-బీజేపీ ప్రధాన ఎజెండానే అనుసరిస్తా మనే సంకేతం ఇవ్వాలనుకుంటున్నారు. బీజేపీ మూల ఎజెండాలో నిర్దేశించుకున్న మూడు ముఖ్యాంశాలు-370 ఆర్టికల్ రద్దు, అయోధ్యలో రామమందిరం, ఏకరూప పౌరస్మృతి. మొదటి రెండూ అమలయ్యాయి గనక మోడీ ఇక ఏకరూప పౌరస్మృతి చేపడతామని ప్రకటించారు. గత 75 ఏళ్ల నుంచి అమలవు తున్న మతతత్వ పౌరస్మృతికి విరుద్ధంగా అది లౌకిక పౌరస్మృ తిగా వుంటుం దని ఆయన అంటున్నారు. బీజేపీ, ఆరెస్సెస్ లకు సంబంధిం చినంత వరకూ ఏకరూప పౌరస్మృతి విభిన్న మతాలలో స్త్రీపురుష సమానత్వం తీసుకు రావడం కోసం కాదు. అది వారి లక్ష్యమైతే ఆయా మతాల వ్యక్తిగత చట్టాలలో సంస్కరణలు తేవడం మొదటి అడుగవుతుంది. అందుకు భిన్నంగా ఈ ఏకరూప పౌరస్మృతి ముస్లిం మతాన్ని లక్ష్యంగా చేసుకుం టుంది. గిరిజనుల వ్యక్తిగత చట్టాలు ఈ సమీక్ష పరిధిలోకి రాబోవని బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఉత్తరాఖండ్ పౌరస్మృతినే తీసుకున్నట్ట యితే అది నేరుగా లైంగిక విషయాల్లో యుక్త వయస్కులైన మహిళల స్వయం నిర్ణయాధి కారాన్ని సూటిగా దెబ్బతీసేదిగా వుంది. వారిపైన నైతిక కాపలాకు నిఘాకు చట్టబద్ధమైన లైసెన్సునిస్తున్నది. అలాంటి తిరోగామి పౌరస్మృతిని బలవంతంగా రుద్దేందుకు జరిగే ఏ ప్రయత్నాన్నయినా లౌకిక ప్రజాస్వామిక శక్తులు అత్యంత తీవ్రంగా ప్రతిఘటి స్తాయి. లోక్‌సభ ఎన్నికల తీర్పు గుణపాఠా లను మోడీ, బీజేపీ జీర్ణం చేసుకున్నట్టు కనిపించదు. బీజేపీకే గనక 400కు పైన సీట్లు వస్తే రాజ్యాంగాన్ని, దాని మౌలిక లక్షణాలనూ సమూలంగా మార్చేస్తుం దనే భయం ఓటర్లలో వున్న కారణంగానే ఆ పార్టీ స్థానాలు కోల్పోయింది. మోడీ ఎంతో మోజు పడే 'ఒకే దేశం ఒకే ఎన్నిక' అనే తన నినాదాన్ని ఈ ప్రసంగంలో నొక్కిచెప్పడం అందుకే ఆశ్చర్యకరమ నిపిస్తుంది. ఆ పథకాన్ని అమలు చేయాలన్నట్టయితే రాజ్యాంగానికి దాని వెలుపల చట్టాలకూ సవరణల పరంపర అవసరమవుతుంది. ప్రస్తుతం బీజేపీ పార్లమెంటు ఉభయసభల్లో ఆ విధమైన సవరణలు ఆమోదించు కోగలిగిన స్థితిలో లేదు. ఎందుకంటే తన మిత్రపక్షాలతో కలిసినా దానికి మూడింట రెండు వంతుల మెజార్టీ లేదు. అయినా మోడీ మాత్రం 'స్వర్ణ భారతం' అనే తన కలనే పట్టుకు వేలాడు తున్నారు. దాని అర్థం హిందూత్వ నియంతృత్వ రాజ్యం తప్ప మరోటి కాబోదు.

(ఆగస్టు 21 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

ప్రొఫెసర్ పోస్టుల భర్తీ ఎట్లా?

- అటకెక్కిన యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు
- నియామక విధానం ప్రకటించని ప్రభుత్వం
- ప్రొఫెసర్ పోస్టుల్లో 70 శాతం ఖాళీలే...
- వర్సిటీల్లో పాత పద్ధతిలోనే నియామకాలు చేపట్టే అవకాశం
- ప్రభుత్వానికి పలువురు ప్రొఫెసర్ల విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇప్పుడు ఇది రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గతంలో విశ్వవిద్యాలయం యూనిట్‌గా ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి వర్సిటీలే నోటిఫికేషన్లను విడుదల చేసి నియామకాల ప్రక్రియను చేపట్టే విధానం ఉండేది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికింది. రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. అందుకనుగుణంగా తెలంగాణ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును రూపొందించింది. అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపించింది. ఆ బిల్లు ద్వారా విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని ప్రొఫెసర్ల నుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో ఆ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపించారు. ఇప్పటి వరకు ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదించలేదు, తిరస్కరించలేదు. దీంతో తెలంగాణ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు అటకెక్కినట్టేనని తెలుస్తున్నది. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం విశ్వవిద్యాలయాల్లో బోధనా సిబ్బంది పోస్టులను కూడా భర్తీ చేస్తామని ప్రకటించారు. విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీ కోసం ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి విధానాన్ని ప్రకటించలేదు. ఇంకోవైపు రాష్ట్రపతి వద్ద పరిశీలనలో ఉన్న కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును వెనక్కి తీసుకుంటామని వెల్లడించలేదు.

ప్రొఫెసర్ పోస్టులను ఎట్లా భర్తీ చేస్తారన్న ప్రశ్న అందరిలోనూ తలెత్తుతున్నది. ఆ బిల్లును వెనక్కి తీసుకుని పాత పద్ధతిలోనే విశ్వవిద్యాలయం యూనిట్‌గా ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.



తెలంగాణ వచ్చినా నియామకాల ఊసేలేదు

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల్లో దాదాపు 70 శాతానికిపైగా ఖాళీగా ఉన్నాయి. 12 విశ్వవిద్యాలయాల పరిధిలో మొత్తం 2,825 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 873 (30 శాతం) మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాత్రమే పనిచేస్తున్నారు. 1,977 (70 శాతం) ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో 1,267 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, వాటిలో 376 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఏకంగా 891 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండడం గమనార్హం. ఇక కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లో 409 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, 86 మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. దాదాపు 323 ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరిస్థితి ప్రతిష్టాత్మకమైన ఆ రెండు విశ్వవిద్యాలయాలకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉన్నది. ప్రతినెలా ప్రొఫెసర్లు ఉద్యోగ విరమణ పొందుతున్నారు. 11 ఏండ్లుగా నియామకాల ప్రక్రియ మాత్రం చేపట్టడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా 2013లో విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాల ప్రక్రియ సాగింది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత వర్సిటీల్లో నియామకాల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టకపోవడం గమనార్హం. తెలంగాణ వచ్చినా వర్సిటీల్లో పోస్టుల భర్తీ ఊసే లేదని విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పరిశోధనలు నామమాత్రమే...

ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకపోగా, పరిశోధనలు కూడా నామమాత్రంగానే సాగుతున్నాయన్న విమర్శ ఉన్నది. ప్రొఫెసర్ పోస్టుల ఖాళీలతో నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) గ్రేడ్‌లోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తక్కువ గ్రేడ్‌ను కేటాయించడం వల్ల వర్సిటీల ప్రతిష్ట దిగజారుతున్నది. మసకబారుతున్నది. ఇంకోవైపు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రభుత్వం సరిపోయినన్ని నిధులను కూడా కేటాయించడం లేదు. దీంతో మౌలిక వసతుల సమస్య కూడా వెంటాడుతున్నది. ఓయూ, కేయూలో హాస్టల్ గదుల్లో పై కప్పు పెచ్చులూడి విద్యార్థులకు గాయాలైన విషయం తెలిసిందే. ఇలా అనేక సమస్యలతో విశ్వవిద్యాలయాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు ప్రాధాన్యత ఇచ్చి నియామకాలతోపాటు మౌలిక వసతుల కల్పనపైనా దృష్టిసారించాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

కేటీఆర్‌కు మరోసారి అరుదైన గౌరవం

- 'ఫ్యూచరిస్టిక్' అంశంపై మాస్కోలో ప్రసంగించేందుకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి అరుదైన గౌరవం దక్కింది. రష్యాలోని మాస్కోలో స్కోల్కోవో స్టార్టప్ సంస్థ ఏర్పాటు చేయనున్న ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో పాల్గొని ప్రసంగించాలంటూ ఆయనకు ఆహ్వానం అందింది. 'ఫ్యూచరిస్టిక్' అనే అంశంపై భవిష్యత్‌లో ఉండే అవకాశాలు, వాటిని వినియోగించుకునే విధానాలపై ఆయన మాట్లాడనున్నారు. రష్యా ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 నుంచి 7 వరకు 'ఫెస్టివల్ ఆఫ్ ది ఫ్యూచర్ పోర్టల్ 2030-2050'లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

సీఎం రేవంత్‌తో సీపీఐ బృందం భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సీపీఐ రాష్ట్ర బృందం భేటీ అయింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల సీఎం నివాసంలో ఈ బృందం బుధవారం రాత్రి ఆయనతో సమావేశమైంది. టీఎస్ ఆర్టీసీ, సింగరేణి, మధ్యాహ్న భోజన కార్మికుల పథకం, గిరిజనులు, అంగన్‌వాడీ కార్మికుల సమస్యలపై ఈ సందర్భంగా రేవంత్‌తో సీపీఐ నేతలు చర్చించినట్టు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో సీపీఐ జాతీయ సమితి సభ్యురాలు బివి విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్, ఎన్.బాలమల్లేశ్, రాష్ట్ర సమితి సభ్యులు ఎమ్‌డీ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



త్వరలో సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల బదిలీలు చేపట్టాలి

- స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ నరసింహారెడ్డికి వినతి : రాష్ట్ర సమగ్ర శిక్షా సంఘం నేతలకు కమిషనర్ హామీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర శిక్షాలోని అన్ని విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులకు వారి సమ్మతం మేరకు త్వరలో బదిలీలు చేపడుతామని స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఈవీ నరసింహా రెడ్డి హామీ ఇచ్చినట్టు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలిపింది. టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అసోసియేషన్ నేతలు, సభ్యులు కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈవి.నరసింహా రెడ్డికి ఖాళీ పోస్టుల్లో తమ సమ్మతం మేరకు ఉద్యోగ బదిలీల ప్రక్రియ చేపట్టాలని వినతి పత్రం సమర్పించారు. అందుకు నరసింహా రెడ్డి స్పందిస్తూ.. కేజీబీవీ బదిలీల ప్రక్రియ ముగిసిన వెంటనే సమగ్ర శిక్షలో కాంట్రాక్టు ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న సీఆర్పీ, ఎంఐఎస్, సీసీవో, పీటీఐ, ఐఈఆర్పీ తదితర ఉద్యోగుల బదిలీలు, వారి సమ్మతం మేరకు క్లియర్ వెకెన్సీ ఉన్నచోటికి జిల్లా, అంతర్ జిల్లా బదిలీలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో.. రాష్ట్ర నాయకులు గంగుల కృష్ణారెడ్డి, తిరందాస్ సంతోష్ కుమార్, రాధారెడ్డి, నవనీత రెడ్డి, మొగిలిచర్ల శ్రీనివాస్, రవీందర్, లలిత, కె.భాస్కర్, మర్రి రవికుమార్ తదితరులు ఉన్నారు.

అనిల్ అంబానీ కేసులో అంతిమంగా నష్టపోయింది ప్రజలే

- డి.పాపారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనిల్ అంబానీపై సెబి జరిమానా విధించిన కేసులో అంతిమంగా ప్రజలే నష్టపోతున్నారని ఆర్థికవేత్త, సీనియర్ జర్నలిస్టు డి.పాపారావు తెలిపారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయంలో అనిల్ అంబానీపై సెబీ జరిమానా కథా కమామిషు పేరుతో వెబినార్ నిర్వహించారు. ఈ వెబినార్‌లో పాపారావు మాట్లాడుతూ రిలయెన్స్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్ఎఫ్ఎల్) నుంచి షెల్ కంపెనీల్లో నిధులు మళ్లించారని తెలిపారు. 2018-19, అంతకు ముందు 2017-18 ప్రధాన అవకతవకలు జరిగాయని చెప్పారు. సెబీ అనుమానస్పద లావాదేవీలుగా గుర్తించిందని తెలిపారు. అంతకు ముందు ఆర్‌హెచ్ఎఫ్ఎల్ బోర్డు సభ్యులు జనరల్ పర్పస్ వర్కింగ్ క్యాపిటల్ లోన్స్ ఇవ్వొద్దని ఆదేశిలిచ్చినట్టు వివరించారు. ఆ తర్వాత కూడా అనిల్ అంబానీ గ్రూప్ ఛైర్మెన్‌గా అలాంటి లోన్లను ఇచ్చారన్నారు. అనిల్ అంబానీలో వ్యాపారం కన్నా వ్యవహారం ఎక్కువగా కనిపిస్తుందని చెప్పారు. ఈ వ్యవహారంలో స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లుగా, బ్యాంకు ల్లో పొదుపు చేసుకున్న వారిగా ప్రజల సొమ్మునే నష్టపోయారని తెలిపారు.

నేనెలాంటి తప్పూ చేయలేదు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. అంతకుముందు కవిత, తన సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు రాఖీ కట్టారు. ఆయనతోపాటు ఇతర కుటుంబ సభ్యులను ఆలింగనం చేసుకున్న ఆమె తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తన తల్లి శోభకు పాదాభివందనం చేసి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కవిత నివాసం వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబురాలు చేసుకున్నారు.

ఆక్రమణదారుల వివరాలు సేకరించాలి

- జీహెచ్ఎంసీ అధికారులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలు
- రాంనగర్ మణెమ్మ గల్లీలో పర్యటన

నవతెలంగాణ - ముషీరాబాద్

నాలాలు, రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారి వివరాలు సేకరించాలని జీహెచ్ఎంసీ అధికారులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజక వర్గం రాంనగర్ చౌరస్తాలో మణెమ్మ గల్లీలో నాలాపై అక్రమ నిర్మాణాలు చేపట్టారని స్థానికుల ఫిర్యాదు మేరకు బుధవారం సాయంత్రం హైడ్రా కమిషనర్ వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ మేరకు సమస్య గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మణెమ్మ గల్లీలో రోడ్డు ఇరుకుగా మారిపోయిందని.. నాలాను, రోడ్డును ఆక్రమించారని స్థానికులు తెలిపారు. దాంతో వర్షం వచ్చిన ప్రతిసారీ ఇండ్లల్లోకి వరద నీరు వచ్చి నరకం అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో నాలా ,రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారి వివరాలు, సంబంధించిన స్థల పత్రాలను పరిశీలించాలని జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులకు హైడ్రా కమిషనర్ సూచించారు. ముషీరాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెరువులు కబ్జాకు గురయ్యాయని కార్పొరేటర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్.. చందన చెరువు, మంత్రాల చెరువు, పెద్ద చెరువులను బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు.

కేబుల్‌టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్లకు సాంకేతిక పరిజ్ఞానానికి దోహదం

- సీఎన్‌సీ 12వ ఎక్స్‌పో ప్రారంభంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

కేబుల్‌టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్లకు సాంకేతిక పరిజ్ఞానానికి సీఎన్‌సీ 12వ ఎక్స్‌పో ఎంతో దోహదం చేస్తున్నదని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ చెప్పారు. కేబుల్‌టీవీ, ఇంటర్నెట్, ఓటీటీ, ఐవోటీలకు ఒకే వేదికగా ఈ సంస్థ నిలుస్తున్నదని చెప్పారు. బుధవారం హైదరాబాద్, మాదాపూర్‌లోని హైటెక్స్‌లో12వ సీఎన్‌సీ ఎక్స్‌పోను స్పీకర్‌ను ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ సంస్థను ప్రారంభించారని గుర్తు చేశారు. ఇప్పుడు తాను ఎక్స్‌పోను ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. ఇందులో 300లకుపైగా బ్రాండ్స్‌తో 200కుపైగా స్టాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతియేటా 30వేల మంది సందర్శకులు వస్తూ మంచి ఆదరణ కలిగి ఉన్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం ఆధునిక సాంకేతికతతోపాటు అప్ టు డేట్ సమాచారాన్ని అందిస్తున్నదని తెలిపారు. కరోనా లాంటి సమయంలో ఈ సంస్థ ప్రజలకు వినోదం పంచిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 45000 మంది ఉపాధి అవకాశాలను పొందుతున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆరు లక్షల మందికి పైగా కేబుల్ ఆపరేటర్లు ఉన్నారని చెప్పారు.

నీలోఫర్‌లో మెరుగైన సేవలు

- టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తల్లులు, పిల్లలకు మరింత మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర వైద్యసేవల మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఎంఎస్ఐడీసీ) మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ బోర్కాడే తెలిపారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రిని సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన రోగులకు అందిస్తున్న మందులు, వైద్యుల సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. నిలోఫర్‌లో అందుతున్న ప్రత్యేక సేవలు పీఐసీయూ, ఎస్ఐసీయూ, నవజాత సంరక్షణ యూనిట్, గైనిక్, లేబర్ రూమ్, చిల్డ్రన్స్ సర్జరీ యూనిట్, డ్రగ్స్ స్టోర్ వివరాలు ఆరా తీశారు. ఎండీ అడిగిన వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ వివరించారు. ఈ పర్యటనలో ఎండీ వెంట ఈఈ సీహెచ్. చలపతి రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఎఫ్‌కి ధన్యవాదాలు

- తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆస్పత్రుల్లో భద్రతపై అధ్యయనం కోసం ఏర్పాటైన నేషనల్ టాస్క్‌ఫోర్స్ (ఎన్‌టీఎఫ్) చైర్మెన్‌కు, సభ్యులకు తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆ సంఘం సెక్రెటరీ జనరల్ డాక్టర్ కిరణ్ మాదాల ఒక ప్రకటన విడుదల చేశారు. తమ సంఘం చేసిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్నట్టు టాస్క్‌ఫోర్స్ తెలపడం పట్ల కిరణ్ హర్షం వ్యక్తం చేశారు. భద్రతపై మరింత కసరత్తు చేయాలని తమకు ఎన్‌టీఎఫ్ సూచించినట్టు తెలిపారు.

మళ్లీ చెప్తున్నాం... అధికారంలోకొచ్చాక తొలగిస్తాం

- కేటీఆర్ ట్వీట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికారంలోకి వచ్చాక తెలంగాణకు అక్కరకురాని వాళ్ళ బొమ్మలను తొలగిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన బుధవారం 'మళ్లీ చెప్తున్నాం...రాసి పెట్టుకో' అంటూ సీఎం రేవంత్ నుద్దేశించి ఘాటుగా వ్యాఖ్యానిస్తూ ట్వీట్ చేశారు. తెలంగాణ తల్లిని సమున్నతంగా ప్రతిష్ఠిస్తామని తెలిపారు. ' సోనియాగాంధీని దయ్యం, పిశాచి, బలిదేవత అన్న నువ్వా రాజీవ్ గాంధీ మీద ప్రేమ ఒలకబోసేది. దొడ్డి దారిన పీసీసీ ప్రెసిడెంటై ఇవాళ రాజీవ్ గాంధీ మీద కపట ప్రేమ ఒలకబోస్తున్నావు.. నీ అసలు రంగు అందరికీ తెలుసు..' అని విమర్శించారు. సీఎం ఆలోచనల్లో కుసంస్కారం దాగుందనీ, ఆయన మాటలు అష్ట వికారంగా ఉన్నాయని తప్పుపట్టారు. తెలంగాణ తల్లి కోసం నిర్ణయించిన స్థలంలో కాంగ్రెస్ నాయకుల విగ్రహాలేమిటని అడిగితే కారుకూతలు కూస్తావా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం గుండెల్లో గునపాలు దించిన నీ చేతులతో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టినా అది అవమానమే, అది గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎట్లుంటదో అట్లుంటదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

ద.మ.రైల్వే ముఖ్య ఆర్థిక సలహాదారుగా ఎస్ వివేకానంద్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ఆర్థిక సలహాదారుగా ఎస్ వివేకానంద నియమితులయ్యారు. బుధవారంనాడిక్కడి రైల్ నిలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. 1989 సివిల్ సర్వీస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఇండియన్ రైల్వే అక్కౌంట్స్ సర్వీస్ (ఐఆర్ఏఎస్)కు కేటాయించబడ్డారు. అక్కడి నుంచి ఆయన రైల్వేశాఖలో వివిధ హోదాల్లో అయన పనిచేశారు.సింగరేణి కాలరీస్‌లో డైరెక్టర్‌గానూ పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుంచి 2010 వరకు ఏపీ గోల్ఫ్ అసోసియేషన్‌కు వైస్ ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు.

రెడ్కో వీసీఎమ్‌డీగా వీ అనీల



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రెనెవెబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీరెడ్కో) వైస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా (వీసీఎమ్‌డీ)గా వావిళ్ల అనీల నియమితులయ్యారు. ఈ మేరకు ఇంధనశాఖ కార్యదర్శి డీ రోనాల్డ్‌రోస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఈ పోస్టులో ఉన్న ఎన్ జానయ్య తక్షణం బాధ్యతల్ని ఆమెకి అప్పగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వావిళ్ల అనీల 1995లో అప్పటి ఏపీఎస్ఈబీలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్)లో డివిజనల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ మిషన్‌లో నాలుగేండ్లు పని చేసిన అనుభవం ఉంది. క్షేత్రస్థాయి పోస్ట్ అయిన అసిస్టెంట్ ఇంజినీర్ ఆపరేషన్స్‌లో పని చేసిన మొట్టమొదటి మహిళగా ఆమెకు గుర్తింపు ఉంది. విషయం తెలిసిన వెంటనే ఆమె టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎమ్‌డీ ఆమెను అభినందించారు.

మిలియన్ మార్చ్ తరహాలో

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

డిసెంబరు 9న లక్షలాది మంది సమక్షంలో వేడుక

- పదేండ్లు అధికారంలో ఉన్న పాలకులకు ఎందుకు గుర్తుకురాలేదు
- మేధావుల సూచన మేరకే రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు :

తెలంగాణ తల్లి విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మిలియన్ మార్చ్ తరహాలో డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది లేదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారని గుర్తు చేశారు. కరీంనగర్‌లో ఇచ్చిన మాట మేరకు సోనియా గాంధీ 60 ఏండ్ల తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చారని కొనియాడారు. 2014లో తెలంగాణ ఏర్పాటు కావడం సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశమన్నారు. రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పాలించిన వారు ఎన్నెన్నో నిర్మించామనీ, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచామని గొప్పలు చెప్పకున్నారని, తెలంగాణ తల్లిని తెరమరుగు చేసే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.22.50 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టిన వారికి రూ.కోటి పెట్టి సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. తానే తెలంగాణ, తెలంగాణే తాననే విధంగా గత పాలకులు వ్యవహరించారని విమర్శించారు. ప్రగతిభవన్ పేరిట గడీ నిర్మించి వందలాది మంది పోలీసు పహారాలో తెలంగాణ ప్రజలను రాకుండా నిషేధించారని ఆరోపించారు. తాము అధికారంలో వచ్చాక ప్రగతి భవన్ పేరును ప్రజా భవన్‌గా మార్చామని గుర్తు చేశారు. నెక్లెస్‌రోడ్, ట్యాంక్‌బండ్ చుట్టుపక్కల అంబేద్కర్, ఇందిరాగాంధీ, అంజయ్య, పి.వి.నరసింహారావు, కాకా తదితర మహనీయుల విగ్రహాలున్నాయనీ, వీటి మధ్య రాజీవ్‌గాంధీ విగ్రహం లేని లోటుగా కనిపించిందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే సచివాలయం ఎదుట మేధావుల సూచన మేరకే తాము రాజీవ్ విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వారి విగ్రహం పెడితే తెలంగాణ తల్లి విగ్రహంతో ముడిపెట్టి దానిని వివాదం చేసేందుకు ప్రయత్నించారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా విగ్రహం

తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తున్నట్టు సీఎం తెలిపారు. దొరల గడీల ఆనవాళ్ళు ఉండకుండా ప్రజల అభిమతానికి తగ్గట్టుగా విగ్రహం రూపొందించే బాధ్యతను జేఎన్‌టీయూ ఫైన్‌ఆర్ట్స్ విభాగం కళాశాల ప్రిన్సిపల్‌కు అప్పగించామని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ డిసెంబరు 9న ప్రారంభమైందనీ, అదే రోజు రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ జన్మదినం కావడంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని సీఎం తెలిపారు. భూమి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలనుకున్నామనీ, సమయాభావంతో ఉప ముఖ్యమంత్రితో పాటు మంత్రుల ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉండటంతో హడావుడిగా కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చిందన్నారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేషన్ల ఛైర్మెన్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిగ్ అలర్ట్

- రేపటి నుంచి మూడ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన
- పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్
- హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బిగ్ అలర్ట్. రాష్ట్రంలో శుక్ర, శని, ఆదివారాల్లో భారీ నుంచి అతి భారీ, అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరికలు జారీ చేశారు. గురువారం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. మరోవైపు మంగళవారం జార్ఖండ్ పరిసర ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం ఈశాన్య మధ్యప్రదేశ్ ప్రాంతంలో కేంద్రీకృతమై బలహీనంగా ఉంది. ఈ అల్పపీడనాలు, నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల వర్షాలు పడే అవకాశాలున్నాయి. గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వానలు, ఆ తర్వాత మూడ్రోజులు ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు, కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ, అత్యంత భారీ వర్షాలు పడే సూచనలున్నాయి.

ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో వర్షం పడొచ్చు. రాబోయే 48 గంటల పాటు జీహెచ్ఎంపీ పరిధిలో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. నగరంలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుంది.

ఆరెంజ్ హెచ్చరిక (భారీ నుంచి అతి భారీ వర్షాలు)

30.08.24 : పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ.

31.8.24 : కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట

01.09.24 : ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల

ఎల్లో హెచ్చరిక (మోస్తరు నుంచి భారీ వర్షాలు)

29.08.24 : ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం

30.08.24 : ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, కామారెడ్డి

31.08.24 : హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నల్లగొండ, సూర్యాపేట, జనగాం, మెదక్, కామారెడ్డి

01.09.24 : హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, సిద్దిపేట, జనగాం, హన్మకొండ, వరంగల్, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్

కార్మిక నిధుల దోపిడీపై విచారణ జరపాలి

సీఎస్సీ హెల్త్ కేర్ ప్రయివేట్ లిమిటెడ్ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలి

- నిధుల కుంభకోణంపై ఏసీబీతో విచారణ జరిపించాలి :

సీఎం రేవంత్ రెడ్డికి సీపీఐ(ఎం) బహిరంగ లేఖ

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిర్మాణ కార్మికులకు ఆరోగ్య పరీక్షల పేరిట వారి నిధుల భారీ దోపిడీపై తక్షణమే విచారణ జరిపించాలని, సీఎస్సీ హెల్త్‌కేర్ ఒప్పందం రద్దుతో పాటు నిధుల కుంభకోణంపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)తో విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ బహిరంగ లేఖ రాశారు. భవన, ఇతర నిర్మాణ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు జరిపేందుకు సీఎస్సీ హెల్త్ కేర్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థకు తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డ్ (టీబీవోసీడబ్ల్యూ) 2022లో కాంట్రాక్ట్ ఇచ్చిందని, ఒక్కో కార్మికుడికి పరీక్షలు నిర్వహించి నందుకు సదరు కాంట్రాక్ట్ సంస్థకు రూ. 3,256 చెల్లిస్తుందన్నారు. గత ఏడాదిన్నర కాలంలో 9,50,000 మందికి పరీక్షలు నిర్వహించారని, రూ.298 కోట్లు కాంట్రాక్ట్ సంస్థకు చెల్లించినట్టు తెలిపారు. కార్మికుల దగ్గర రక్తపు నమూనాలు మాత్రమే సేకరించి 18 రకాల పరీక్షలు చేస్తున్నట్టు రిపోర్టులు ఇస్తున్నారని విమర్శించారు. హెల్త్ క్యాంపులు నిర్వహించకపోయినా.. నిర్వహిం చినట్టు దొంగ లెక్కలు రాసుకొని భారీ మొత్తంలో నిధులు క్లెయిమ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ కాంట్రాక్ట్ సంస్థ ఇచ్చే రిపోర్టులను డాక్టర్లు విశ్వసించడం లేదన్నారు. ఆరోగ్య పరీక్షల పేరుతో కాంట్రాక్ట్ సంస్థకు భారీ మొత్తంలో దోచి పెట్టడం తప్ప.. కార్మికులకు ఎలాంటి ప్రయోజనం జరగడం లేదని ఆవేదన



వ్యక్తం చేశారు. సీఎస్‌సీ హెల్త్ కేర్ లిమిటెడ్ సంస్థ 2022లో ఏర్పాటైందని, అదే ఏడాది ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చు కుందన్నారు. ఎలాంటి టెండర్ లేకుండా అనుభవం లేని కంపెనీతో ఒప్పందం ఎలా కుదుర్చుకుందో బీవోసీడబ్ల్యూ బోర్డు సమాధానం చెప్పడం లేదని, కార్మికులపై ఒత్తిడి తెచ్చి, బెదిరిం పులు చేస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆర్టీఐ కింద కాంట్రాక్ట్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం కాపీ ఇవ్వమని అడిగితే కార్మికశాఖ అధికారులు స్పందించడం లేదన్నారు. ఒప్పందం లోప భూయిష్టంగా, కార్మిక ప్రయో జనాలకు విరుద్ధంగా ఉందని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా నిధుల కుంభకోణంపై ఏసీబీతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రయివేటు సెక్యూరిటీకి పెరిగిన డిమాండ్

హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

- నేషనల్ ఫిజికల్ సెక్యూరిటీ సమ్మిట్-2024 లోగో ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్లోబల్ సిటీగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా భద్రతా చర్యలు, కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని, ప్రస్తుతం ప్రయివేటు సెక్యూరిటీ పాత్ర చాలా డిమాండ్‌గా మారిందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో 'నేషనల్ ఫిజికల్ సెక్యూరిటీ సమ్మిట్-2024' లోగోను బుధవారం సీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగేండ్ల క్రితం ప్రారంభమైన హెచ్‌సీఎస్‌సీ.. ఎలాంటి లాభాపేక్ష లేని సంస్థ అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మంది ప్రయివేటు సెక్యూరిటీగా పని చేస్తున్నారని,



వారి భద్రతకు పలు అంశాలపై నిపుణులు, లాయర్లు, ప్రతిభావంతులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు. ధృఢమైన, సురక్షితమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వంతోపాటు ప్రయివేటు సెక్యూరిటీ కూడా భాగం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నెల 30న బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నేషనల్ సమ్మిట్-2024ను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరు కానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్, హెచ్‌సీఎస్‌సీ సెక్రెటరీ జనరల్ సి.శేఖర్‌రెడ్డి, ఫిజికల్ సెక్యూరిటీ ఫోరం జాయింట్ సెక్రెటరీ కెఎస్.రావు, ఈసీ మెంబర్ భాస్కర్‌రెడ్డి, అడ్వైజర్ భరణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలకనుగుణంగా

ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్

- రేడియల్ రోడ్ల భూ సమీకరణ వేగవంతం చేయండి
- డ్రై పోర్ట్, బందరు-కాకినాడ పోర్టుల అనుసంధానంపై అధ్యయనం చేయండి
- అటవీ ప్రాంతాల్లో నైట్ సఫారీలకు ప్రణాళిక రూపొందించండి :

దక్షిణ భాగం సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం, రేడియల్ రోడ్ల నిర్మాణం, డ్రైపోర్ట్‌ను సీ పోర్ట్‌కు అనుసంధానించే గ్రీన్ ఫీల్డ్ రహదారిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ నూతనంగా ఏర్పడనున్న ఫోర్త్ సిటీలో నెలకొల్పనున్న పరిశ్రమలు, వాటిలో పని చేసే అధికారులు, సిబ్బందికి విద్యా వైద్యం ఇతర వసతులు అందుబాటులో ఉండేలా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు. గత వారం జరిగిన సమీక్షలో సూచించిన మార్పులపై ఆయన మరోసారి సమీక్షించి పలు సూచనలు చేశారు. నిర్దేశిత మార్పుల తర్వాత కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రైపోర్ట్ నిర్మాణంలో మచిలీపట్నం, కాకినాడ రేవులను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. దూరంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ మార్గానికి సుముఖంగా ఉంది, తెలంగాణ ప్రయోజనాలకు ఏ విధంగా లబ్ది చేకూరుతుంది తదితర అంశాలపై అధ్యయనం చేశాకే గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. రైలు, జల మార్గంతో కూడిన ఇన్‌ల్యాండ్ వాటర్ వేలకు కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలపగా, ఇప్పటి వరకు దేశంలో ఎక్కడైనా అలాంటిది ఉందా? సక్సెస్ రేట్ ఎలా ఉంది?తదితర అంశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ -ఆర్‌ఆర్‌ఆర్ మధ్య రావిర్యాల నుంచి అమన్‌గల్ వరకు నిర్మించనున్న రహదారిలో మూడు చోట్ల ఉన్న అటవీ ప్రాంతాలను నైట్ సఫారీలుగా మార్చే అంశంపై కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, నగరం, అటవీ ప్రాంతం సమీపంలోనే ఉండడం అరుదనీ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. బెంగళూర్‌లో జిందాల్ నేచర్ కేర్ పెట్టారనీ, మనకున్న అటవీ ప్రాంతం, అనుకూలతలు తెలియజేస్తే అటువంటివి ఎన్నో వస్తాయని అన్నారు. ఫోర్త్ సిటీలోని పరిశ్రమలకు అటవీ ప్రాంతాలను అనుసంధానిస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. అమెరికాలో యాపిల్ పరిశ్రమ అక్కడి యాపిల్ తోటలోనే ఉన్న అంశాన్ని సీఎం ప్రస్తావించారు. ఈ సందర్భంగా రాచకొండ పరిధిలోని లోయలు, ప్రకృతి సౌందర్యం సినీ పరిశ్రమను ఆకర్షించడానికి ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

సానుభూతితో వ్యవహరించండి..

ఓఆర్‌ఆర్ నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్ల భూ సేకరణలో సానుభూతితో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. సాధ్యమైనంత ఎక్కువ పరిహారం ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పరంగా అదనంగా ఏవిధమైన సహాయం చేయగలమో ఆలోచించాలని పేర్కొన్నారు. భూ సేకరణ విషయంలో అన్ని శాఖల అధికారులు కలిసి పని చేయాలని సూచించారు. ప్రతి సమీక్షకు ప్రగతి కనపడాలనీ, లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని హెచ్చరించారు. సమీక్షలో ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ బాబుతో ఐక్యరాజ్య సమితి అండర్ సెక్రెటరీ భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో ఐక్యరాజ్య సమితి అండర్ సెక్రెటరీ జనరల్ ఆర్మిడా సల్సియాహ్ అలి స్జాహ్బానా బుధవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అగ్రి ఫుడ్ వ్యవస్థల్లో మహిళలు, చిన్న తరహా పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఉన్న అవకాశాలపై ఐక్యరాజ్య సమితి రాష్ట్రంలో అధ్యయనాన్ని చేపట్టనుంది. ఈ క్రమంలో ఎకనమిక్, సోషల్ కమిషన్ ఫర్ ఆసియా పసిఫిక్ సంస్థ తెలంగాణాకు చెందిన పది సంస్థలకు ఇప్పటికే శిక్షణను ఇచ్చింది. తదుపరి కార్యాచరణ కోసం ప్రభుత్వం సహాయ, సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. భేటీలో జైళ్ల శాఖ డీజీపీ సౌమ్యా మిశ్రా, టీజీఐఐసీ సీఈఓ మధు సూదన్, ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం డైరెక్టర్ అఖిల్, లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈఓ శక్తి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

మీ ఆర్థికభద్రత మా బాధ్యత

- పోస్టల్‌శాఖ ఎస్ఎస్‌పీఓ జీ హైమవతి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రజల ఆర్థిక భద్రతను పరిరక్షించడాన్ని పోస్టల్‌శాఖ బాధ్యతగా భావిస్తుందని తపాలాశాఖ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ డివిజన్ సీనియర్ సూపరిటెండెంట్ జీ హైమవతి అన్నారు. దానికోసం డిజిటల్ అక్షరాస్యతపై ప్రత్యేక దృష్టి పెడుతుందని చెప్పారు. బుధవారం గోల్నాక మార్కెట్‌లో నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (డీసీడీపీ)లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోస్టల్‌శాఖకు ప్రజల మద్దతు అవసరమనీ, అనేక ప్రజోపయోగ కార్యక్రమాల్ని తాము నిర్వహిస్తున్నామన్నారు. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ అండ అప్‌డేషన్ కేంద్రాలు, డిజిటల్ అక్కౌంట్ కేంద్రాలు, లైఫ్ ఇన్సూరెన్స్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన సేవలు లభిస్తున్నాయన్నారు. దీనితో పాటు చిన్న మొత్తాల పొదుపును ప్రోత్సహించడం తపాలాశాఖ ప్రత్యేకత అని చెప్పారు. అత్యవసర సేవలు అందించడంలో తపాలాశాఖ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నా నల్లకుంట కార్పొరేటర్ వై అమృత మాట్లాడుతూ ప్రజలతో పోస్టల్‌శాఖ అనుసంధానమై ఉంటుందని చెప్పారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా తపాలాశాఖ అందించే కేంద్ర ప్రభుత్వ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలందరి క్షేమాన్ని, సాధికారతను తపాలాశాఖ ఉద్యోగులు కాంక్షిస్తారని చెప్పారు.

నీటిపారుదల శాఖలో ఏఈఈ పోస్టుల భర్తీ

- 31 నుంచి విద్యార్హత పత్రాల పరిశీలన

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల(ఏఈఈ) పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం కానుంది. టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థుల విద్యార్హతల పత్రాలను ఈనెల 31 నుంచి సెప్టెంబరు మూడు వరకు నిర్వహించనున్నారు. ఈమేరకు ఆ శాఖ ఈఎన్సీ జి అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని ఇర్రంమంజిల్ నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయంలో ధృవపత్రాల పరిశీలన జరగనుంది. ఈనెల 31న ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సివిల్ అభ్యర్థులు(మల్టీజోన్-1), సెప్టెంబరు రెండున మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు మెకానికల్(మల్టీజోన్-1 అండ్ 2), ఉదయం 9:30 గంటల మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఎలక్ట్రికల్ అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన చేస్తారు. అలాగే ఇదే తేదీన మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు (మల్టీజోన్-1 అండ్ 2) అగ్రికల్చర్ అభ్యర్థుల పత్రాలను తనిఖీ చేస్తారు. ఇకపోతే సెప్టెంబరు మూడు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు (మల్టీజోన్-1 అండ్ 2) సివిల్ అభ్యర్థుల విదార్హతలను పరిశీలిస్తారు. పదో తరగతి మెమో, ఇంటర్మీడియట్/డిప్లొమో సర్టిఫికెట్, డిగ్రీ, కమ్యూనిటీ, స్టడీ, టీజీపీఎస్సీ హాల్‌టికెట్, వికలాంగుల ధృవపత్రం(అర్హత ఉంటేనే), ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్(ఒరిజినల్) అందచేయాల్సి ఉంటుంది. అభ్యర్థులంతా విద్యార్హత, ఇతర పత్రాలకు సంబంధించి ఒక జిరాక్స్ సెట్‌ను సమర్పించాలని ఈఎన్సీ అనిల్‌కుమార్ సూచించారు. ఇతర వివరాల కోసం 9502500322, 9704314566 నెంబర్లల్లో సంప్రదించాలని గురువారం జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు.

డ్రయినేజీ పైప్ లైన్ పనుల మరమ్మతుకు కృషి

- కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

డ్రయినేజీ పైప్‌లైన్ మంచినీటి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం అంబర్‌పేట డివిజన్ పరిధి లోని చెన్నారెడ్డి నగర్‌లో సి బ్లాక్‌లో పగిలిపోయిన డ్రయినేజీ పైప్‌లైన్ మంచినీటి పైప్‌లైన్‌లను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించి ఈసందర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అధికారులు సమస్యను సత్వరమే పరిష్కరించాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా డ్రయినేజీ మంచినీటి పైప్‌లైన్ మరమ్మత్తులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

డెంగ్యూ కేసులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

డెంగ్యూ పాజిటివ్ కేసులు అధికంగా పెరుగుతుండడంతో బొగ్గులకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హైదరాబాద్ జిల్లా డిఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటి, కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పిహెచ్‌ఓ డాక్టర్ సాయిబాబా, నాంపల్లి మండల తహసీల్దార్ ప్రేమ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుష, అబీడ్స్ జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ సిబ్బంది తదితరులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. డెంగ్యూ పాజిటివ్ కేసులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ యేసు లత, ప్రకాష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి వాహనాలు..

- ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న రవాణాశాఖ
- భారీ వాహనదారులకు నోటీసులు పంపిస్తున్న అధికారులు
- మొత్తం14 కేంద్రాల్లో వాహనాలు అందుబాటులో..
- వచ్చే నెల 16న మండపాల నిర్వాహకులకు అందజేత





నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్‌వ్యాప్తంగా వినాయక నవరాత్రుల ప్రారంభం, నిమజ్జనం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ సామూహిక గణేష్ నిమజ్జనానికి కావాల్సిన వాహనాలు సమకూర్చేందుకు రవాణా శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. భాగ్యనగర్ ఉత్సవ సమితి వినతి మేరకు వారు సూచించిన వారితో పాటు ఇతరులకూ వాహనాలను అందజేయనుంది. ఇందులో భాగంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, పటాన్ చెరువు, సంగారెడ్డి జిల్లాల పరిధిలో ఏర్పాటు కానున్న సుమారు 70-80 వేలకుపైగా వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించేందుకు పెద్దఎత్తున వాహనాల అవసరం ఉంటుంది. దీంతో వాటిని సమకూర్చే పనిలో రవాణాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత ఆర్టీవోలు, ఎంవీఐలకు దిశానిర్దేశం కూడా చేశారు. సెప్టెంబర్ 17న గణేష్ నిమజ్జనం నేపథ్యంలో గ్రేటర్‌లో అయిదు జిల్లాల పరిధిలోని వాహన యాజమానులకు అందుబాటులో ఉండాలని నోటీసులు పంపించే పనిలో ఉన్నారు. ఈ వాహనాలను వచ్చే నెల 16న మండపాల నిర్వాహకులకు అందజేయనున్నారు. దీనికి సంబంధించిన సమావేశం మంగళవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో రంగారెడ్డి డీటీసీ చంద్రశేఖర్ గౌడ్, ఆర్టీవోలు, భాగ్యనగర్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులతో హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ అధ్యక్షతన సమావేశమయ్యారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, పటాన్‌చెరువు, సంగారెడ్డి వ్యాప్తంగా వినాయక ప్రతిమలను నిమజ్జనానికి తరలిచేందుకు ఈసారి వెయ్యికిపైగా వాహనాలు కేటాయిస్తున్నట్టు జేటీసీ తెలిపారు. ట్రక్, లారీలు, ట్రాక్టర్లు, ట్రాలీలు ఇలా అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచుతామనీ, పదిమంది ఆర్టీవోలు, సుమారు 60 మంది ఎంవీఐ, ఏఎంవీఐలు ఉత్సవ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకుని విధులు నిర్వహిస్తారని తెలిపారు. మండపాల నిర్వాహకులందరికీ వాహనాలు నిమజ్జనం ముందు రోజు అందిస్తామని వివరించారు. నిమజ్జన ఉత్సవాలను తగు జాగ్రత్తలు తీసుకుంటూ..సంతోషంగా జరుపుకోవాలని జేటీసీ రమేష్ విజ్ఞప్తి చేశారు.

వాహనాలు అందుబాటులో ఉండే ప్రాంతాలు..

వినాయక ప్రతిమలు నిమజ్జనం కోసం వాహనాలను నగరంలోని 14 ప్రాంతాల్లో ఆర్టీఏ అధికారులు అందుబాటులో ఉంచనున్నారు. ఇందులో ట్యాంక్‌బండ్(నెక్లెస్ రోడ్), నాగోల్ డ్రైవిం గ్‌టెస్ట్ ట్రాక్, కొంపల్లి, టొలిచౌకి, మలక్‌పేట, ముసారాంబాగ్, కర్మన్‌ఘాట్, తిరుమలగిరి, గచ్చిబౌలి స్టేడియం, మన్నెగూడ, కొల్లూరు, పటాన్‌చెరువు, ఆటోనగర్ కేంద్రాలు ఉన్నాయి. కాగా ఈ 14 కేంద్రాలకు ఆర్టీవో అధికారులను ఇన్‌చార్జిలుగా రవాణాశాఖ ఉన్నతాధికారులు నియమించనున్నారు. వీరికి సహాయకులుగా ఒక్కోక్క ఆర్టీవోకు ఆరుగురు చొప్పున ఎంవీఐ, ఏఎంవీఐలను ఇవ్వనున్నారు. ఇక నెక్లెస్‌రోడ్ వద్ద ఖైరతాబాద్ ఆర్టీవోలు పురుషోత్తం రెడ్డి, సీపీ వెంకటేశ్వర్ రావు, నాగోల్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ పి.రవీందర్ కుమార్, ఉప్పల్ ఆర్టీవో వాణి, మన్నేగూడ సుభాష్ చంద్రారెడ్డి, మలక్‌పేట్ కిష్టయ్య, టొలిచౌకి ఎం.కిషన్, తిరుమలగిరి యర్రిస్వామి, మేడ్చల్ రఘునందన్ గౌడ్, బండ్లగూడ పర్వీందర్ రాజు తదితర కేంద్రాలకు ఇన్‌చార్జిలుగా వ్యవహరించనున్నారు.

వాహనాల అద్దె ఇలా..

వాహన క్యాటగిరి	అద్దె ధర(రూ.)	ఇంధనం, బత్తా
టస్కర్లు లేదా ట్రైలర్స్	33వేలు	ఇంధనం, బత్తా కలుపుకుని
హెచ్‌జీవీ టస్కర్స్(12టైర్లు)	4500	ఇ. బత్తా చార్జిలు అదనం(డ్రైవర్, క్లీనర్)
హెచ్‌జీవీ(6టైర్లు)	3000	ఇ. బత్తా చార్జిలు అదనం(డ్రైవర్, క్లీనర్)
ఎంజీవీ	2000	ఇ. బత్తా చార్జిలు అదనం(డ్రైవర్, క్లీనర్)
ఎల్‌జీవీ	1500	ఇ. బత్తా చార్జిలు అదనం(డ్రైవర్, క్లీనర్)
టాటాఏసీ	1000	ఇ. బత్తా చార్జిలు అదనం(డ్రైవర్, క్లీనర్)

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిద్దాం



- సీపీఐ(ఎం) రాష్ట్ర నేత ఎండీ .అబ్బాస్
- సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యాలయంలో అమరులకు నివాళి..

నవతెలంగాణ-ధూల్‌పేట్

24 ఏండ్లనాటి విద్యుత్ ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాటం మూలంగా నేటికీ ప్రజలు అధిక భారాలు పడకుండా ఉండగలుగుతున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి.అబ్బాస్ గుర్తు చేశారు. విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. సంతోష్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల 24వ పోరాట దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి టీడీపీ ప్రభుత్వ విద్యుత్ ప్రయివేటీకరణ పోరాటంలో అమరులైన బాలస్వామి, విష్ణు వర్ధన్ రెడ్డి, రామకృష్ణ చిత్రపటాలకు ఆయన పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మరో వైపు ఓల్డ్ సిటీలో విద్యుత్ బిల్లుల నిర్వహణను ఆదాని కంపెనీకి ఇవ్వాలని చూస్తుందన్నారు. సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) హైదరబాద్ సౌత్ జిల్లా నాయకులు అబ్దుల్ సత్తార్, పి. నాగేశ్వర్, ఎల్.కోటయ్య, జి.విఠల్, ఎం.మీన, షకీల్, చరణ్, మహబూబ్ ఆలీ, హుస్సేన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలపై జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్లక్ష్యం వహించొద్దు

- డెంగ్యూ ఎంటమాలజీ అధికారులు చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ అనుదీప్ దొరిశెట్టి



నవతెలంగాణ-ముషీరాబాద్

జిహెచ్‌ఎంసి సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య సమస్యల పట్ల అధికారుల సిబ్బంది నిర్లక్ష్యంగా నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి హెచ్చరించారు. దోమల సమస్య వల్ల డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తుందని దీని పరిష్కారానికి ఎంటమాలజీ భాగం అధికారులు పారిశుద్ధ్య విభాగం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బుధవారం ఉదయం రాంనగర్ డివిజన్ లోని ఎస్ ఆర్ టి కాలనీ ఆజామాబాద్ ప్రాంతంలో రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ చారి హుషీరాబాద్ డీఎంసీ మమ్మద్ ఖాదర్ పార్టిసి అధికారులు డాక్టర్ హేమలతతో కలిసి ఆయన సమస్యలను పరిష్కరించారు. స్థానికంగా పారిశుధ్య సమస్యను రాకుండా నిత్యం చెత్తాచెదారం తొలగించాలన్నారు. బస్తీలు కాలనీలో దోమల నివారణ మందులు పిచికారీ చేయాలని ఆదేశించారు.

నేటి నుంచి ఆల్ ఇండియా హార్టీకల్చర్ మేళా

- నెక్లెస్‌రోడ్డులో గ్రాండ్ నర్సరీ ఉత్పత్తుల ప్రదర్శన
- దేశవ్యాప్తంగా ఉద్యాన, వ్యవసాయ ఉత్పత్తులు
- 150 స్టాల్స్ ఏర్పాటు, 5 రోజుల పాటు నిర్వహణ



నవతెలంగాణ-అంబర్‌పేట

అగ్రికల్చర్, హార్టీకల్చర్ ఉత్పత్తులతో గ్రాండ్ నర్సరీ మేళాను ఏర్పాటు చేయనున్నట్లు మేళా ఇన్‌చార్జి ఖలీద్ అహ్మద్ తెలిపారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో గురు వారం నుంచి సెప్టెంబరు 2 తేదీ వరకు 5 రోజుల పాటు ప్రదర్శన ఉంటుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మేళాను సందర్శించవచ్చని చెప్పారు. ఈ మేళాను మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, హార్టీ కల్చర్ డైరెక్టర్ షేక్ యాస్మీన్ బాషా ప్రారంభిస్తారని తెలి పారు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్ వంటి కొత్త పద్ధతులను షోలో ప్రదర్శిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఏపీ, కోల్‌కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, పుణె, షిర్డీ, కడియం, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్లాంట్స్‌తో 150 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నా మని చెప్పారు. మెడిసినల్, కిచెన్, అవుట్ డోర్, బల్బ్స్, సీడ్, సీడ్ లింక్స్, ఇండోర్, ఆడినియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవర్స్, ఇంపోర్టెడ్ ప్లాంట్స్ ప్రదర్శిస్తామని తెలిపారు.

ముస్లిం వ్యతిరేక విధానంలో భాగమే వక్ఫ్ సవరణ బిల్లు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఎన్డీఏ ప్రభుత్వం ముస్లిం వ్యతిరేక విధానంలో భాగమే ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన 'వక్ఫ్ సవరణ బిల్లు-2024' అని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ అజీజ్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పురాని హవేలీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ముస్లింలను సామాజిక, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అధోగతి వైపు నకు నెట్టడానికి ఒక పథకం ప్రకారం పనిచేస్తున్న బీజేపీ ఇప్పుడు మతపరంగా కూడా భారత ముస్లింలకు అన్యాయం చేయడానికి సిద్ధమైందన్నారు. ప్రస్తుత సవరణ బిల్లు వక్స్ ఆస్తుల్ని కబళించడానికి వ్యూహాత్మకంగా వేసిన మరో అడుగు అని ఆయన వ్యాఖ్యానించారు. షరీఅత్ ప్రకారం ఎవరైనా ఒకసారి తమ ఆస్తిని 'వక్స్' చేశారంటే, ఇక అందులో జోక్యం చేసుకునే హక్కు, అధికారం ఎవరికీ ఉండదన్నారు. కానీ విస్తారమైన ఈ సవరణ బిల్లు 'సంస్కరణ' పేరుతో దొడ్డిదోవలో వక్స్ ఆస్తుల్ని కబళించడానికి వీలు కల్పిస్తుందని ఆరోపించారు. ముస్లింలకు జరిగే తీవ్ర అన్యాయమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- జోనల్ కమిషనర్ టీ.వెంకన్న



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ టీ.వెంకన్న సూచించారు. బుధవారం జోనల్ కమిషనర్ వెంకన్న రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ బస్తీ దవాఖాన, రాజేంద్ర నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను సందర్శించి సీజనల్ వ్యాధులు, జ్వరాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే వారికి అవసరమైన మందులను అందజేసి తీవ్రమైన జ్వరంతో బాధపడే వారికి రక్త పరీక్షలు నిర్వహించి.. ఫీవర్ సర్వేలు చెప్పటి అవసరమైతే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మలేరియా అధికారులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలను అరికట్టేందుకు మలేరియా సిబ్బందితో అన్ని ప్రాంతాలలో ఫాగింగ్, నీటి నిల్వలో మందు వేయించి నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ఇంటి పరిసరలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్ర పరచుకోవాలన్నారు. దోమల నివారణ చర్యలపై బస్తీలు, కాలనీలు, పాఠశాలలలో అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేశామన్నారు. ఈ పర్యటనలో రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, మలేరియా విభాగం సీనియర్ ఎంటమాలజిస్ట్ నామాల శ్రీనివాసులు, ఎస్‌డబ్ల్యూ ఎండీ ఈ శ్రీనివాస్, మలేరియా విభాగం సర్కిల్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరైన సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం బోలకపూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంషాబాద్ విమానాశ్రయానికి విచ్చేస్తున్న కవితక్కకు స్వాగతం పలకడానికి బయలుదేరారు. ఈ ర్యాలీని యువ నాయకుడు ముఠా జై సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మహమ్మద్ అలీ, చాంద్ పాషా, కే ఎం సాయి కళ్యాణ్, ఉమాకాంత్, మబ్బులు షకీల్ , ఆర్జీ భాష, ప్రవీణ్, కృష్ణ, అశోక్, పబ్బా కృష్ణ దాదాపుగా డివిజన్ నుంచి సుమారు 200 మంది బయలుదేరారు.
నవతెలంగాణ-ముషీరాబాద్

'మెట్రో పార్కింగ్ ఛార్జీల వసూళ్లు ఆపాలి'

- యువజన సంఘాల డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మెట్రో రైల్ ప్రయాణికుల నుండి పార్కింగ్ ఛార్జీల వసూళ్లను మెట్రో సంస్థ, ఎల్‌అండ్‌టి సంస్థలు వెంటనే ఉపసంహరించుకోవాలని యువజన విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్‌లో యువజన సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసి డెంట్ నెర్లకంటి శ్రీకాంత్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్, కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్.ప్రదీప్ మాట్లాడుతూ మెట్రో ప్రయాణికు లకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రో సంస్థదేనన్నారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎలాంటి కనీస వసతులు కల్పించకుండా ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ ఛార్జీల పేరు తో దండుకోవడం సరికాదన్నారు. ప్రయాణికులు అప్పటికే వందల రూపాయల ఛార్జీలు మెట్రో ట్రైన్‌కు చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో వసూలు చేయడం, అది రవాణా ఛార్జీలతో సమానంగా, అధిక మొత్తంలో వసూలు చేయడం దుర్మార్గమన్నారు. నాగోల్, మియాపూర్ తో సహా మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం హెచ్చరించారు. అందులో భాగంగానే ఆగస్టు 29న నాగోల్ మెట్రో పార్కింగ్ వద్ద సంతకాల సేకరణ, 30న మియాపూర్ మెట్రో స్టేషన్ పార్కింగ్ వద్ద ప్రయాణికులచే సంతకాల సేకరణ చేస్తామని, అనంతరం మెట్రో ఎండీకి వినతి పత్రం అందజేసి, ఈ సమస్యలను వివరిస్తామన్నారు.అయినా వసూళ్లపై వెనక్కి తగ్గక పోతే సెప్టెంబర్ 1న ఛలో నాగోల్ మెట్రో స్టేషన్ పిలుపునిచ్చి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా మెట్రో సంస్థ, సీఎం ఎ.రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నేతలు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్, పివైఎల్ నేతలు ఎం.రవికుమార్, బి.ఎస్.కృష్ణ, మనోహర్, డివైఎఫ్ఐ జావీద్, హష్మీ తదితరు లు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

- ఆర్పీఐను బలోపేతం చేసేందుకు కృషి
- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథావలే) జాతీయ ఉపాధ్యక్షులు బైగళ్ల నాగేశ్వర్‌రావు



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను బడుగు, బలహీన వర్గాల ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథావలే) జాతీయ ఉపాధ్యక్షులు బైగళ్ల నాగేశ్వర్రావు పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్పిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాను బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఇందులో భాగంగా అన్ని జిల్లాల్లో నూతన కార్యావర్గాన్ని ఏర్పాటు చేసి ఆయా జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్లో ఢిల్లీలో జరగబోయే పబ్లిక్ మీటింగ్ కు పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలని ఆయన సూచించారు. ఆర్పిఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రత్నప్రసాద్ మాట్లాడుతూ. తెలంగాణలో జరుగుతున్న హైడ్రా అనేది ఒక నాటకం అనివిమర్శించారు. అయితే చెరువులు, నాలాలు కట్టబెట్టిన మున్సిపల్ అధికారులు, ఐఏఎస్ అధికారులను ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు. ఒవైసీ స్కూల్ను పడగొడితే పిల్లల భవిష్యత్తు ఏమవుతుందని అన్నారు. కోల్ కత్తా డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన సంజీయ్ ను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు కొంపల్లి ప్రభుదాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రావణ్,ఉపాధ్యక్షులు కోరత్ సింగ్, సౌత్ ఇండియా మహిళా అధ్యక్షురాలు దీవా, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు స్నేహలత, తెలంగాణ ఇన్‌చార్జి రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు'

- సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటే తప్ప ప్రజామోదం పొందలేరని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మీనారాయణ అన్నారు. సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరుల 24వ వర్ధంతి సందర్భంగా బుధవారం బషీర్ బాగ్ చౌరస్తా, షాహిద్ చౌక్ వద్ద గల విద్యుత్ అమరవీరుల స్థూపానికి వామపక్ష కమ్యూనిస్టు పార్టీల నేతలతో కలిసి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంధం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బషీర్ బాగ్ కాల్పుల ఘటనకు నేటితో 24 ఏండ్లు పూర్తయిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా వామపక్షాలు చేపట్టిన ఈ ఉద్యమం ఈనాటికి ఎందరికో స్ఫూర్తినిస్తుందన్నారు. గత ఉమ్మడి రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ఒక నియంతల వ్యవహరించారని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ సైతం అరాచక పోకడలతో ఓ నియంతల వ్యవహరించడంతో ప్రజలు ఆయనను చిత్తుగా ఓడించారని గుర్తు చేశారు. దేశం, రాష్ట్రంలో సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు సాగించిన పోరాటాలకు ప్రతీకగా విద్యుత్ ఉద్యమ పోరాటం నిలుస్తుందన్నారు. 2002 సంవత్సరం విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన పోరాటంలో అమరులైన విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఏఐడబ్ల్యూటీయు నాయకులు భీమ్ నాయక్, నవీన్ కుమార్, మహేష్, సురేష్, అన్వర్, యాకయ్య, సంధ్యారాణి, వి.నాగేంద్రమ్మ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

హైడ్రాకు గౌడ కలుగీత సంఘాల సమన్వయ కమిటీ మద్దతు

- కలుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాలరాజు గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

చెరువులు, నాలాలపై అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తూ పర్యావరణాన్ని కాపాడుతున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా)కు గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని కమిటీ చైర్మెన్ బాలగౌని బాలరాజు గౌడ్ అన్నారు. చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మెన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మెన్ యెలికట్టే విజయకుమార్ గౌడ్‌లు మాట్లాడుతూ.. హైడ్రాను ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కమీషనర్ రంగనాథ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు, కక్ష్యాలకు తావు లేకుండా కూల్చివేతలను చిత్తశుద్ధితో పకడ్బందీగా అక్రమ కట్టడాలను కూల్చివేయాలని హైడ్రాకు విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్రలో, తెలంగాణ ఏర్పాటు తర్వాత జరిగిన చెరువులు, నాలాల విధ్వంసంపై ప్రత్యేక విచారణ చేపట్టాలి, ఆక్రమణ దారుల ఇన్నాళ్లుగా అక్రమ సంపాదన, సొమ్మును వారి నుండి బేషరతుగా రికవరీ చేయాలని డిమాండ్ చేస్తున్న హైడ్రాపై ప్రజలలో మరింత విశ్వాసం పెరిగిందని హైడ్రాను బలమైన యంత్రాంగంగా ఏర్పాటు చేసి మరింత సిబ్బందితో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ ఆక్రమణలపై కొరడాను జులిపించాలని కోరారు.

'విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి'

- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

2002 సంవత్సరం విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన పోరాటంలో అమరులైన విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ పిలుపునిచ్చారు. విద్యుత్ పోరాట అమరవీరుల 24వ వర్ధంతి సందర్భంగా బుధవారం బషీర్ బాగ్, షాహిద్ చౌక్ వద్ద విద్యుత్ అమరవీరుల స్థూపానికి వామపక్ష పార్టీల నేతలు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జి.నర్సింహా రావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎంఎల్) కె.గోవర్ధన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ.టి.నరసింహ మాట్లాడుతూ బషీర్ బాగ్ కాల్పుల ఘటనకు నేటితో ఇరవై నాలుగు ఏండ్లు పూర్తయ్యిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా వామపక్షాలు చేపట్టిన ఉద్యమం ఈనాటికీ ఎందరికో స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ప్రపంచంలోని సరళీకరణ, ప్రయివేటీకరణ, సంస్కరణలు పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, బషీర్ బాగ్ వామపక్షాల విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, సీపీఎం నేతలు శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతలు వి.సంధ్య ఝాన్సీ, అరుణ, శ్రీనివాస్, సీపీఐ నేతలు నెర్లకంటి శ్రీకాంత్, ధర్మేంద్ర, సిహెచ్. జంగయ్య, బిక్షపతి యాదవ్, కళ్యాణ్, సిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | ఆగస్టు 29, 2024 | www.navatelangana.com

పార్కును పరిశీలించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక నగర్ డివిజన్ ఎన్.బి.హెచ్ కాలనీలోని చిన్నపిల్లల పార్కును బుధవారం జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ అర్బన్ బయో డైవర్శిటీ మేనేజర్ మహేశ్వరి, సూపర్‌వైజర్ వెంకటేష్‌లతో కలిసి వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిల్లలకు ఆట పరికరాలు, పెద్దలకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు పచ్చదనంతో కూడిన మొక్కలను నాటించాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బకాయిల పేరిట నాగార్జుననగర్ రోడ్ నెంబర్2లోని వీరయ్య కమర్షియల్ కాంప్లెక్స్‌పై జలమండలి అధికారులు తీసుకున్న చర్యల మూలంగా గత పది రోజులుగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీహెచ్ఎంసీ జలమండలి అధికారుల ఆదేశానుసారం సిబ్బంది కమర్షియల్ కాంప్లెక్స్ అవుట్ లెట్‌పై చర్యలు తీసుకోకుండా రోడ్డు పైనున్న ఇన్పుట్ డ్రైనేజీని మూసివేయడం మూలంగా రోడ్డుపై మురుగు నిలిచిఉంది. దీనినుండి వెలువడుతున్న మురుగు వాసనతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. **నవతెలంగాణ - కాప్రా**



'కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం'

- రూ. కోటి నిధులతో డబిల్‌పూర్ ప్రభుత్వ స్కూల్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ- హైదరాబాద్ డెస్క్

ప్రభుత్వ స్కూల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించడమే ఓసాట్ సంస్థ ముఖ్య లక్ష్యమని ఆ సంస్థ ప్రతినిధి నర్సింహారావు అన్నారు. బుధవారం మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్ గ్రామ జెడ్పీ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో ఒక కోటి రూపాయల నిధుల వ్యయంతో ఐదు అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి నర్సింహారావు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్లో ఏ విధంగా సౌకర్యాలు విద్యార్థులకు అందుతున్నాయో ఆ విధంగానే ప్రభుత్వ పిల్లలకు అందించాలనే ఉద్దేశంతో ఓసాట్ సంస్థ పనిచేస్తుందని అన్నారు. స్కూల్ లో చదువుకుంటున్న 400మంది విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఓసాట్ అనే సంస్థను ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఆన్‌లైన్ లో చూసి తమ గ్రామంలోని స్కూల్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అప్లికేషన్ పెట్టడం జరిగిందని మాజీ ఎంపీపీ వీర్లపల్లి రాజమల్లారెడ్డి తెలిపారు.స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య, సమర్పించిన డాక్యుమెంటేషన్‌తో సంతృప్తి చెంది ప్రాజెక్టు చేయడానికి ముందుకు వచ్చారని అన్నారు. మౌలిక వసతులు కల్పించడానికి ముందుకు వచ్చిన సంస్థ ప్రతినిధులకు మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గీత భాగ్యరెడ్డి, దుద్దు సంజీవరావు, హెచ్ఎం వేణు మాధవ్, మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు హరిబాబు, రామోదర్ రెడ్డి, గ్రామస్తులు మల్లేష్, గౌస్, అశోక్ ముదిరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ బన్నాల



నవతెలంగాణ -ఉప్పల్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. చిల్కానగర్ డివిజన్‌లోని మరి చెట్టు నుండి శివాలయం వైపు 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నిర్మాణ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ చిల్కానగర్ డివిజన్‌లో అన్ని ప్రాంతాలకు సమన్యాయిసుం చేస్తున్నామన్నారు. డివిజన్‌ను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, మాస శేఖర్, ఎండి షఫీ, ఎండి హనీఫ్, సుందర్, అనసూయ, శైనజ్ బేగం, శ్యామ్, రాజు, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అధికారులు జవాబుదారిగా వ్యవహరించాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





నవతెలంగాణ-నేరేడ్ మెట్

ప్రజలకు అధికారులు జవాబు దారిగా వ్యవహరించాలని, సమయాన్ని నిర్దేశించుకుని, ప్రతినెల అధికారిక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. మల్కాజిగిరి సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని మని ఎనక్లేవ్, ఓంశ్రీ అపార్ట్మెంట్స్ సభ్యులతో ఎమ్మెల్యే.. డిప్యూటీ కమిషనర్ జి రాజుతో కలిసి పలు సమస్యలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్ల దుస్థితి, శానిటేషన్, ఎలక్ట్రికల్ పలు సమస్యలపై చర్చించి.. అధికారులకు పలు సూచనలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, ఏడీఈ ముత్తయ్య జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్ వెంకటేష్, హార్టికల్చర్ మహేష్, టౌన్ ప్లానింగ్ తుల్జా సింగ్, ఏఈ సృజన, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, జికే హనుమంత రావు, మధుసుదన్ రెడ్డి, జేకే సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో అలసత్వం వీడాలి

- కార్పొరేటర్ సునీత రామ్



నవతెలంగాణ-మల్కాజిగిరి/ నేరేడ్ మెట్

అభివృద్ధి పనుల్లో అలసత్వం వీడాలని గౌతమ్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ అన్నారు. మల్లికార్జున నగరలో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో అధికారులు అలసత్వం వీడాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని కోరారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇందుకోసం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ సిద్ధిరాములు బైరు అనిల్, కిట్టు, మల్లేష్ యాదవ్, నర్సింగ్, శ్రీ రాములు యాదవ్, మర్రి శీను, శంకర్, సతీష్, సూర్య ప్రకాష్, కావాలి శ్రీనివాస్, కృష్ణ యాదవ్, భాను, బాచి, శశిధర్, వాసుదేవ్ రావు, షైక్ హబీబ్, హుస్సేన్ రావి తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి శ్రీ కృష్ణ కన్వెన్షన్‌లో జరిగిన మాజీ మేయర్ బొంతు రాంమోహన్ మేన మరదలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ చెల్లెలు నందిత - ఉపేందర్ వివాహ వేడుకలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..

నవతెలంగాణ - కాప్రా

12 ఏండ్ల బాలుడికి రికెట్సియల్ ఇన్ఫెక్షన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అరుదైన ఇన్ఫెక్షన్ కారణంగా తీవ్రంగా జ్వరం, ఫిట్స్, మెదడులో ప్రెషర్ తగ్గిపోవడం లాంటి సమస్యలు తలెత్తి, చివరకు తన సొంత తల్లిదండ్రులను కూడా గుర్తుపట్టలేని పరిస్థితికి ఓ బాలుడు చేరాడు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ ప్రాంతానికి చెందిన ఈ 12 ఏండ్ల బాలుడిని తొలుత స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రిలో చేర్చి, పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి సమాచారం ఇచ్చారు. ఇక్కడి నుంచి కిమ్స్ కడల్స్ కొండాపూర్ ఆస్పత్రికి చెందిన వైద్యులు చార్టర్డ్ విమానంలో రాయ్‌పూర్ వెళ్లి, అక్కడి నుంచి బాబును ఇక్కడకు తీసుకొచ్చి చికిత్స అందించారు. ఇందుకు సంబంధించిన వివరాలను కిమ్స్ కడల్స్ ఆస్పత్రి కొండాపూర్‌కి చెందిన పీడియాట్రిక్స్ విభాగం క్లినికల్ డైరెక్టర్, పీడియాట్రిక్ ఐసీయూ విభాగాధిపతి డాక్టర్ పరాగ్ శంకర్‌రావు డెకాటే వివరించారు. 'ఆ బాబుకు తీవ్రమైన జ్వరం, ఫిట్స్, మెదడులో ప్రెషర్ తగ్గిపోవడం లాంటి సమస్యలు వచ్చాయి. దాంతో అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం మమ్మల్ని సంప్రదించారు. మేం రాయ్‌పూర్ వెళ్లేలోపు ఆ బాబుకి ఊపిరి కూడా అందని పరిస్థితి వచ్చింది. దీంతో ముందుగా ఆ బాబుకు వెంటిలేటర్ పెట్టి, పరిస్థితిని కొంత మెరుగుపరిచాం. మెదడులో ప్రెషర్, ఫిట్స్ సమస్యలు తగ్గించేందుకు మందులు వాడాం. తర్వాత అక్కడి నుంచి విమానంలో హైదరాబాద్‌కు తీసుకొచ్చాం. ఆ బాబు ఇక్కడ 9 రోజులు ఆస్పత్రిలో ఉన్నాడు. అతడికి వచ్చిన రికెట్సియల్ ఇన్ఫెక్షన్ అనేది రాయ్‌పూర్ ప్రాంతంలో చాలా అరుదు. దీనివల్ల అతడికి మెదడులో మెర్స్ అనే సమస్య వచ్చింది. ఇక్కడ చేరిన నాలుగోరోజే వెంటిలేటర్ తీసేశాం. తొమ్మిదో రోజుకు పూర్తిగా నయం కావడంతో డిశ్చార్జి చేశాం' అని తెలిపారు. డాక్టర్ ప్రభ్‌జోత్, డాక్టర్ జయంత్ కృష్ణ (పీడియాట్రిక్ న్యూరాలజిస్టులు), డాక్టర్ పాండు (పీడియాట్రిక్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు), డాక్టర్ మౌనిక (పీడియాట్రిక్ నెఫ్రాలజిస్టు), డాక్టర్ ప్రతీక్ వై.పాటిల్ (ఇన్ఫెక్షియస్ డిసీజెస్)లతో కూడిన బృందం ఆ బాలుడికి పూర్తి చికిత్స చేసింది.

జవహర్ నగర్‌లో హైడ్రా అధికారుల పర్యటన



నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం హైడ్రా అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 474, 475, 476, 477, 501లలో నిర్మించిన పలు నిర్మాణాలను హైడ్రా ఫీల్డ్ ఆఫీసర్ రోహిత్ రెడ్డి, టీపీఓ స్రవంతి, కాప్రా ఆర్ఐ వీరేంద్ర సాయి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'సీఎం సహాయ నిధి పేదలకు వరం'



నవతెలంగాణ - జవహర్ నగర్

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం అని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్‌లో నివాసముంటున్న లక్ష్మికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 42 వేల రూపాయల చెక్కు మంజూరైంది. ఈ మేరకు బుధవారం కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఆ చెక్కును లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుదూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



నవతెలంగాణ - మేడ్చల్

రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి మేడ్చల్ నుండి చెక్‌పోస్ట్ వైపు వెళ్తున్న బైక్‌ను అశోక్ లేలాండ్ వాహనం వెనుక నుండి ఢీకొట్టింది. కాగా ఈ ఘటనలో సాయి సాత్విక్(14) అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడి తండ్రికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకొని ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత పొందవచ్చని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం తుంకుంట మున్సిపాలిటీ దేవర యంజాల్ మల్లన్న కాలనీలోని హనుమాన్ ఆలయంలో గణపతి, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు, వైస్ చైర్మెన్ పన్నాల వాణి వీరారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు నోముల శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



మల్కాజిగిరిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు నిరుగొండ జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓల్డ్ మల్లాపూర్ లోని శ్రీ సీతా రామంజనేయ స్వామి దేవాలయం పునర్ నిర్మాణం లో భాగంగా ఆలయ గడప పూజకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కాప్రా

నాటి ఎన్నికల హామీ నీటి మూటేనా !

- ముఖ్యమంత్రిని అడిగే దమ్ము కాంగ్రెస్ పార్టీ నేతలకుందా
- జేఏసీ ఊసరవెళ్లిని మించిపోయింది
- 7 వేల కుటుంబాల రోధన మీకు పట్టడం లేదా..?
- కాంగ్రెస్ నేతలను ప్రశ్నించిన బీజేపీ నేతలు



నవతెలంగాణ-బోడుప్పల్

ఓ వైపు వక్ఫ్ బోర్డు చట్ట సవరణను పార్లమెంటులో వ్యతిరేకిస్తూ మరో వైపు బోడుప్పల్‌లో వక్ఫ్ బోర్డు భూములపై నిషేధం ఎత్తివేయాలని జేఏసీ దృష్టికి తీసుకురావడం కాంగ్రెస్ పార్టీ రెండు నాల్కాల దోరణికి నిదర్శనమని బీజేపీ నేతలు మండిపడ్డారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ సామల పవన్ రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్‌లు మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సమావేశంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడి హెూదాలో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జవహర్ నగర్ లో సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వక్ఫ్ స్థలాలపై నిషేధం ఎత్తేస్తామని ఇచ్చిన హమీ నీటి మూటాగా మారిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్నా బోడుప్పల్ లో ఏడువేల కుటుంబాల రోధనను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్ట సవరణ కోసం బిల్లు తీసుకురావాలని ప్రయత్నిస్తే అ బిల్లును కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సాక్షిగా వ్యతిరేకించి.. నేడు బోడుప్పల్ లో ఉన్న వక్ఫ్ బోర్డు భూములపై నిషేధం ఎత్తేయాలని జాయింట్ పార్లమెంటు కమిటీ సభ్యురాలు, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణను కలవడం వెనుక ఉన్న అంతార్యం ఏంటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల కాలంలో బోడుప్పల్ వక్ఫ్ బోర్డు భూ సమస్యకు పరిష్కారం చూపేందుకు మీరు ఎటువంటి కృషి చేశారో సమాధానం చెప్పే దమ్ము కాంగ్రెస్ పార్టీ నేతలకు ఉందా అని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూ సమస్య పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో లేదా అని ప్రశ్నించారు. ఇక వక్ఫ్ బోర్డు భూ బాధితుల జేఏసీ అనేది రోజుకో బాటా పూటకో మాట అన్న చందనంగా మారిందని, ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌తో చేతులు కలిపి ఎన్నికల అనంతరం హస్తం పార్టీ నేతలతో దోస్తాన చేస్తూ ఊసరవెళ్లే సిగ్గు పడేలా రంగులు మారుస్తున్నారని జేఏసీ నేతలపై విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కె.విజయలక్ష్మి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రాసాల నర్సింగ్ యాదవ్, జిల్లా కార్యదర్శి తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీహెచ్‌పీఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) 18వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మల్కాజిగిరి చౌరస్తాలో బుధవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 28 ఆగష్టు 2007న మంద కృష్ణ మాదిగ సంఘంను స్థాపించి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్స్‌ను రూ.200 వందల నుండి 500 వరకు, 500 వందల నుండి 1500 వందల వరకు, 1500 వందల నుండి రూ. 4000 వేల వరకు, వికలాంగుల పెన్షన్ త్వరలో రూ.6000 వేలు పెంపు, వృద్ధులు, వింతంతువుల, ఒంటరి మహిళల పెన్షన్ రూ.4000 పెంపు కృష్ణ మాదిగ ఉద్యమ ఫలితమే అన్నారు. మల్కాజిగిరిలో వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో సదరం క్యాంపు ఏర్పాటు , జీహెచ్ఎంసీ కార్యాలయంలో లిఫ్ట్ ఏర్పాటు, సదరం సర్టిఫికెట్ వారంలో వచ్చే కృషి చేయించిన ఘనత వీహెచ్‌పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి సంఘందేనన్నారు. ఎక్కడ సమస్య ఉంటే వీహెచ్‌పీఎస్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పీఎస్ నాయకులు జి నర్సింహ, సీత మహాలక్ష్మి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలోని సమస్యలు పరిష్కరిస్తా : కార్పొరేటర్



నవతెలంగాణ - కాప్రా

కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ అన్నారు. నాచారంలోని కార్తికేయ నగర్ వీధి నెంబర్ 10లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్‌కు విన్నవించుకున్నారు. స్పందించిన కార్పొరేటర్ బుధవారం ఇంజనీర్ రూప, ఇంచార్జి అసిస్టెంట్ ఇంజనీర్ స్రవంతితో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వాస్తవానికి స్ట్రీట్ నెంబర్ 9, 10లలో సీసీ రోడ్డు నిర్మాణానికి 40 లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్టు తెలిపారు. వివిధ కారణాల వల్ల సుమారు 40 మీటర్లు తక్కువ కావడంతో కాలనీవాసులు ఆందోళన చెంది పనులు నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడి త్వరలోనే మొత్తం రోడ్డు వేయించేలా చూస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయి జన శేఖర్, కాలనీవాసులు మల్లారెడ్డి, శ్రీనివాస్, కెవిన్ ప్రసన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ ఎండీని కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్ మెట్

హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ ఎండి అశోక్ రెడ్డిని బుధవారం కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మౌలాలి డివిజన్ పరిధిలోని పిబి, సూర్య నగర్, ఆర్కే హెచ్, వివి గార్డెన్, సంతోషిమా నగర్, లక్ష్మీ నగర్, సాయినాథపురం తదితర కాలనీలలోని యూజీడీ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ కోరుతూ అశోక్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గతంలో ఉన్న జీఎం సునీల్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరించాలని ఎండిని కోరారు. వినతి అందజేసిన వారిలో శివ గౌడ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | ఆగస్టు 29, 2024 | www.navatelangana.com

నేడు పలు ప్రాంతాల్లో
విద్యుత్ సరఫరాలో అంతరాయం



నవతెలంగాణ - దుండిగల్
రాజీవ్ గృహకల్ప ఫీడర్ 2 లో బహదూర్‌పల్లి రెండు పడకల ఇండ్ల కోసం సూరారం సబ్‌స్టేషన్ నుంచి బహదూర్ పల్లి వరకు కొత్త డెడికేటెడ్ ఫీడర్ ఏర్పాటు కారణంగా గురువారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రాజీవ్ గృహకల్ప బ్లాక్స్, తులసాయి కన్స్ట్రక్షన్స్, గ్రీన్ హిల్స్ కాలనీ.. 60 గజాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డిపిపల్లి విద్యుత్ శాఖ ఏఈ ఎస్ సురేందర్ రెడ్డి తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

హరిహర క్షేత్రంలో కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ - కూకట్ పల్లి
భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రం ఆలయ కమిటీ చైర్మెన్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకష్ణ వేషధారణలతో ఉన్న చిన్నారులు అహూతులను విశేషంగా అలరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ చిన్నారులను అభినందించారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి



- మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
గణేష్ ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి సూచించారు. రానున్న వినాయక చవితి పండుగ దష్ట్యా మేడ్చల్ జోన్ పరిధిలోని పోలీసులు, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, మున్సిపల్, రెవిన్యూ, ఇరిగేషన్, విద్యుత్ ,అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బంది, గణేష్ మండప నిర్వాహకులతో పేట్ బషీరాబాద్‌లోని ఎస్‌పీజీ గ్రౌండ్‌లో డీసీపీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలకు మండప నిర్వాహకులు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు సంబంధిత శాఖల అనుమతులు పొందాలని తెలిపారు. ప్రతి పండుగకూ ఉత్సవాలకు, ఊరేగింపులకు, శోభాయాత్రలకు పోలీసులు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గణేష్ నిమజ్జనానికి కావలసిన అన్ని ఏర్పాట్లను ఆయా చెరువుల వద్ద సంబంధిత శాఖల అధికారులు కల్పిస్తున్నారని తెలిపారు.గణేష్ నిమజ్జన శోభాయాత్రతో ఇతరులకు ఇబ్బంది కలగకుండా సాధ్యమైనంత త్వరగా ముగించాలని డీసీపీ సూచించారు. అలాగే శోభయాత్రలో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల ఏర్పాటు విద్యుత్ దీపాల ఏర్పాట్లతో పాటు ఇతరాత్రా విషయాలలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా సౌండ్ బాక్సులు, సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేయాలని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు మండప నిర్వాహకులతో సమావేశాలను ఏర్పాటు చేసి గణేష్ ఉత్సవాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వీలును బట్టి ప్రతి మండపం వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనానికి ఫిట్‌నెస్ ఉన్న వాహనాలను అనుభవం కలిగిన డ్రైవర్లను మాత్రమే వినియోగించుకోవాలని తెలిపారు. ఇప్పటికే మేడ్చల్ పరిధిలోని చెరువులను పరిశీలించామని నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తున్నామని డీసీపీ అన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా వెంటనే స్థానిక పోలీసులకు గాని సంబంధిత అధికారులకు గాని సమాచారం ఇవ్వాలని తెలిపారు. అద నపు డీసీపీ పురుషోత్తం, ఏసీపీలు రాములు, శ్రీనివాస్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ వి నం"సింహ, మున్సిపల్ కమిషనర్లు సత్యనారాయణ , శ్రీహరి ,స్వామి దుండిగల్ తాసిల్దార్ మతిన్, సిఐలు విజయవర్ధన్, భరత్ కుమార్, సతీష్ , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై నీరు నిల్వకుండా చూడాలి

- నాలాల్లో పూడికలు తీయాలి
- వర్షపు నీరు వెళ్లే మార్గాలను క్లియర్ చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో
సాధారణ వర్షపాతానికి రోడ్లపై నీరు నిలువకుండా, నాలాల పూడికలు తీయడమే కాకుండా వర్షపు నీరు వెళ్లే మార్గాలను క్లియర్ చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోనీ వీసీ హాల్‌లో జరిగిన జిల్లా రహదారి భద్రత సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో కలిసి కలెక్టర్ రోడ్లు, ట్రాఫిక్, మున్సిపాల్టీ, ఆర్అండ్‌బీ, ఎన్‌హెచ్ సంబంధిత అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రోడ్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చిన్నపాటి వర్షానికి రోడ్లపై నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ట్రాఫిక్ అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రమాదాలు జరిగే చోట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు సరైన ప్రణాళిక రూపొందించి తద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 19 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని ట్రాఫిక్ ఏసీపీ తెలుపగా, వాటికి తీసుకోవాల్సిన చర్యలను కలెక్టర్ వివరించారు. ఈ ఏడాది జరిగిన ప్రమాదాలు, మరణాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలకు కారణలైన అధిక స్పీడు, ఇరుకైన రోడ్లు, ట్రాఫిక్ జామ్ వంటి అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. అవసరమైన చోట కల్వర్టులను ఏర్పాటు చేయాలనీ, రోడ్డు పక్కన ఉన్న నాలాలను క్లీయర్ చేసి వర్షపు నీరు ఆగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారుల వెంట వీధి దీపాలను ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగకుండా చూడాలన్నారు. అధిక నిధులు అవసరమైన పనులకు ప్రణాళికలు తయారు చేసి నివేదికలు పంపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. జిల్లా రహదారి భద్రతా అనే అంశంపై పాఠశాల విద్యార్థులతో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసి క్యాంపెయిన్లు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఏసీపీ శ్రీనివాసరావు, ట్రాపిక్ రాచకొండ ఇన్‌స్పెక్టర్ ప్రదిప్ బాబు, ఎన్‌హెచ్-44 పీడీ ఎల్.ఎస్. రావు, ఆర్అండ్‌బీ డీఈఈ సరిత, ఏఈఈ శ్రీనివాసమూర్తి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని జై భారత్ నగర్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్లు వంటి అభివద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రోడ్డును లెవెల్ చేసి వర్షపు నీరు నిలవకుండా ముందస్తు ప్రణాళికతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు మహదేవ్, కాలనీ వాసులు కుమార స్వామి, ప్రసాద్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కవితపై అనుచిత పోస్ట్‌లు పెట్టినవారిపై ఫిర్యాదు

నవతెలంగాణ - కూకట్ పల్లి/బంజారాహిల్స్
ఎమ్మెల్సీ కవిత పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్‌కు మహిళా కార్పొరేటర్లు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎమ్మెల్సీ కవితపై, ఆధారాలు లేని ఆరోపణలు జరిగాయని, బెయిల్ ఇచ్చిందని తెలిపారు. అయినప్పటికి కూడా సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. అలాంటి పోస్ట్ లు పెట్టిన వారిపై యాక్షన్ తీసుకోవాలని కోరారు. వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మాన్నె కవిత రెడ్డి తదితర కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు పొందడం అదృష్టం



- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
ప్రభుత్వ మెడికల్ కళాశాల లో ఎంబీబీఎస్ సీట్ పొందడం అదృష్టమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాం పేట్ కు చెందిన తిమ్మయ్య కుమార్తె బత్తిని గాయత్రి కి కాకతీయ మెడికల్ కాలేజ్ లో ఎంబీబీఎస్ లో సీట్ వచ్చిన సందర్భంగా కాకతీయ సేవ సమితి కూకట్ పల్లి వారి ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరానికి గాను కళాశాల ఫీజు రూ. 29, 000 లను చెక్కు రూపేణా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చెల్లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టినది, తల్లిదండ్రులు ఊర్లో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారన్నారు. డాక్టర్ వృత్తి ని ఎంచుకోవడం గొప్ప విషయం అని కావున మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండలనే ఉదేశం తో కాకతీయ సేవ సమితి కూకట్ పల్లి తరుపున కళాశాల ట్యూషన్ ఫీజ్,ల్యాబ్, అడ్మిషన్ ఫీజులు చెల్లించినట్టు తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ వారి జీవితాలలో వెలుగులు నింపడానికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. డాక్టర్ గా మంచిగా చదువుకొని,భవిష్యత్తు లో పేద వారికి వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుని ఉన్నత శిఖరాలు అందుకోవాలన్నారు. ఎప్పుడు ఏ సహాయం కావల్సిన తన వంతు కృషి చేస్తానని విద్యార్థికి తెలిపారు. దీనికి విద్యార్థి , కుటుంబ సభ్యులు స్పందిస్తూ కళాశాల ఫీజు కోసం ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంచిగా చదువుకొని, పది మందికి ఉపయోగపడేలా ఉంటానని ,తన పై చదువులకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యేను జీవితం లో ఎప్పటికి మర్చిపోనని విద్యార్థిని తెలిపారు. ఈ కార్యక్రమంలో చపరాల శ్రీనివాస దాసు, గాంధీ, ఆనంద్, విద్యార్థి తండ్రి తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ
కూకట్‌పల్లి : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో గల శ్రీ ఓంకారేశ్వర శివాలయం, భక్త మార్కండేయ దేవాలయం ద్వితీయ వార్షిక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి , ప్రభాకర్ పద్మశాలి , గడ్డం రాజేశ్వర్ రెడ్డి, మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి,గంగుల రాజి రెడ్డి,పర్వతాలు యాదవ్,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-బాలానగర్
కూకట్ పల్లి నియోజకవర్గంలో మూసాపేట సర్కిల్ ఫతేనగర్ 118 డివిజన్ వాల్మీకి నగర్‌లో మంచినీటి సమస్య తీవ్రతరంగా మారిందని... రోజు విడిచి రోజు తాగూనీటి సరఫరా చేసే మంచినీరు ప్రెషర్ రాకపోవడంతో బస్తీలో తాగునీటి సమస్య తలెత్తుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని ప్రతి రోజూ తాగునీటి ఇబ్బందులు పడుతున్నా, వాటర్ వర్క్స్ అధికారులు వాల్వ్ వద్ద సమస్యను పరిష్కరించడం లేదన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు హయాంలో ఉన్న సమస్య నేటికీ పరిష్కారం కాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా తాగునీటి లోప్రెషర్ కారణంగా నీటి సమస్య తలెత్తుతోందని స్థానికులు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పాండాల సతీష్ గౌడ్ దష్టికి తీసుకెళ్లారు. ఈ ఈ మేరకు వాల్మీకి నగర్ బస్తీ వాసుల తాగునీటి సమస్యపై తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. ఫతేనగర్ వాటర్ వర్క్స్ కూతవేటు దూరంలో ఉన్నా తాగునీటి సమస్య తీరడం లేదని ఈ విషయమై గతంలో ఉన్నా మంచి నీటి పైప్ లైన్ ను మార్చకపోవడం వల్ల సమస్య నేటికీ పరిష్కారం కావడం లేదన్నారు. మొదట్లో కనెక్షన్ మార్చితే బాగుంటుందని, గత కొన్ని సంవత్సరాల నుండి బస్తివాసులు మంచినీటి సమస్య ఎదుర్కొంటున్నారని, శివాలయం మంచినీటి ట్యాంక్ వాల్మీకి నగర్‌కు ఆనుకుని ఉన్నప్పటికీ తాగు నీటికి ఇబ్బందులు తప్పడం లేదని ఎమ్మెల్యే కష్ణారావు దృష్టికి కార్పొరేటర్ తీసుకెళ్లాలని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా అధికార కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ అధికారులు వెంటనే మంచినీటి సమస్య పరిష్కరించాలని స్థానిక కాంగ్రెస్ నాయకుడు అశోక్ చారి, వెల్ఫేర్ అసోసియేషన్ రాంబాబు, శ్రీహరి చారి, సోను, శ్యామ్, చిన్న పటేల్, రవి, అమిత్ పటేల్, మోహిత్ తదితరులు కోరారు.



ఇరిగేషన్ ఏఈపై విచారణ చేపట్టాలి

- మండల తహశీల్దార్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
కూకట్ పల్లి మండల పరిధిలోని ఇరిగేషన్ ఏఈ విశ్వంపై విచారణ చేపట్టాలని ప్రజాశక్తి సోషల్ ఆర్గనైజేషన్ సభ్యులు ఏకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన కూకట్ పల్లి మండల తహశీల్దార్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి సర్కిల్ 24 , కూకట్ పల్లి మండల రెవెన్యూ పరిధిలో గత కొన్ని సంవత్సరాల నుండి (దశబ్ద కాలంగా) ఇరిగేషన్ ఏఈ గా భాద్యతలు నిర్వహిస్తున్న విశ్వం పరికి చెరువు, అంబీర్ చెరువు, అతని పరిధిలోని చెరువులలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో జరుగుతున్న ఆక్రమణల పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా ఎఫ్టీఎల్ , బఫర్ జోన్ ఆక్రమించుకుంటున్న వారికి సహకరిస్తూ ఎన్ఓసీలు కూడా జారీ చేశారని అనేక ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. స్థానిక కూకట్‌పల్లి తహసీల్దార్‌కు, కూకట్ పల్లి జోనల్ కమిషనర్‌కు, కూకట్ పల్లి డిప్యూటీ కమీషనర్‌కు పిర్యాదు చేసినట్టు తెలిపారు. ఇట్టి పిర్యాదును హైడ్రా కమిషనర్,నార్త్ ట్యాంక్ ఇరిగేషన్ ఎస్ఈకి కూడా అందజేస్తామన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చెరువులు, ఎఫ్టీఎల్ , బఫర్ జోన్ల ఆక్రమణలకు సంబంధించి ఇరిగేషన్ ఏఈ పాత్ర పై విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

భూగర్భ డ్రయినేజీ లైన్ నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ - కూకట్ పల్లి
ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో, జరుగుతున్న రోడ్డు విస్తరణ, భూగర్భ డ్రయినేజీ లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, భూగర్భ పైప్ లైన్ నిర్మాణ పనులు చేపడుతున్న సమయంలో, ప్రమాదవశాత్తు జేసిబి ట్రంక్ తగిలి తాగు నీటి పైప్ లైన్ దెబ్బతినడం జరిగిందని అన్నారు. విజయనగర్, నవోదయ కాలనీలకు తాగు నీరు అందించే ప్రధాన పైప్ లైన్ కావడంతో, రెండు కాలనీల ప్రజలకు తాగు నీటి సమస్య తలెత్తకుండా వెంటనే మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. భూగర్భ డ్రయినేజీ, రోడ్డు విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, ధాతి రమేష్, ఏఈ శ్రావణి, వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, లైన్ మ్యాన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులకు సీపీఐ(ఎం) జోహార్లు



నవతెలంగాణ-దుండిగల్
విద్యుత్ పోరాటం లో అమరులైన అమరవీరులని స్మరించు కుంటూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ ఎలిఫెంట్ సర్కిల్‌లో బుధవారం అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు బాల వెంకటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు బి వెంకట రామయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకంపై విద్యుత్ భారాలను మోపే నాటి ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం), వామపక్ష పార్టీలు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించాయన్నారు. సంస్కరణల పేరుతో విద్యుత్తును ప్రయివేటీకరించి ప్రజలపై మోయలేని భారాలను మోపే విధానాల అమలుకు ప్రయత్నం ఆనాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేసిందన్నారు. కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకమై విద్యుత్ సంస్కరణల ప్రమాదాన్ని ప్రజలకు తెలియజేస్తూ చైతన్యపరిచి అంతిమంగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఆ పోరాటంలో అమరులైన రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి త్యాగాలు చిరస్మరణీయమని, భవిష్యత్ పోరాటాలకు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీ మండల నాయకులు ఎం చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాటి కేంద్ర వాజ్‌పేయి ప్రభుత్వ సరళీకరణ విధానాలకు అనుగుణంగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు జీతగాడిగా వ్యవహరించాడన్నారు. విద్యుత్ సంస్కరణలను త్రిప్పికొడుతూ సాగిన మహత్తర కమ్యూనిస్టుల పోరాటం నేటికీ ఏ ప్రభుత్వము విద్యుత్ సంస్కరణల జోలికి పోనివ్వకుండా చేసిందన్నారు. నేడు రాష్ట్రంలో అమలవుతున్న వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకం నాటి పోరాటం ఫలితమేనన్నారు. నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ఆ పోరాట ఫలితంగానే వచ్చిందన్నారు. ఈమధ్య కాలంలో విదేశీ పర్యటనలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ బ్యాంకు ఉన్నతాధికారులతో రాష్ట్ర అభివృద్ధి కోసం సహకరించాలని చర్చించినట్లు తెలుస్తున్నదని, ప్రపంచ బ్యాంకు ప్రజలపై పన్నుల రూపంలో, సర్వీస్ చార్జీల రూపంలో భారాలు మోపి, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఆంక్షలు విధిస్తుందని ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు ఒత్తిడిలకు ప్రజల జీవితాలను తాకట్టు పెట్టరాదని కోరారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చిందని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు నిర్వహించిన విద్యుత్ పోరాట స్ఫూర్తి నేటి తరాలు అందిపుచ్చుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాలకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి కామ్రేడ్ జి వెంకటరాజం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణయ్య,ఎస్ బాల పీర్ నారాయణ ,మణి, నాగ శేషు, వెంకటమ్మ యాదగిరి,నరసింహ నీలా తదితరులు పాల్గొన్నారు.



గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

- సీఐ కె.క్రాంతికుమార్.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జగద్గిరిగుట్ట సిఐ.కే.క్రాంతికుమార్ అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సోమయ్యనగర్ లోని ఎం.కె.ఆర్.ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన(పీస్) మండప నిర్వాహకుల సమావేశానికి ఆయనతోపాటు డిఐ.అంజయ్య, ఎస్సై.శంకర్‌లు పాల్గొని సలహాలు సూచనలు అందజేశారు. సీఐ మాట్లాడుతూ సంక్షేమ సంఘాలు,ఉత్సవ కమిటీ నిర్వహకులు పోలీస్ స్టేషన్‌లో తగిన వివరాలతో కూడిన సమాచారాన్ని అందించి అనుమతులు పొందాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకొని తమకు సమగ్రంగా సమాచారాన్ని అందించాలని తెలిపారు. మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే సమాచారం అందించాలన్నారు. సౌండ్ సిస్టమ్స్ తో పాటు ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించడం నిషేధం అని తెలిపారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు రాత్రిపూట మండపంలో ఎవరైనా కమిటీ నిర్వాహకులు ఉండాలని, తమ పోలీసు సిబ్బంది వస్తే సహకరించాలని కోరారు.ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది పర్యవేక్షణలో ఉంటారన్నారు. గణేష్ నిమజ్జనం చేసేరోజు తమకు తప్పక సమాచారం అందించాలన్నారు. తాము పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తామని నిర్వాహకులకు తెలిపారు.బీజేపీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే.శేఖర్ యాదవ్, నాయకులు,పలు సంక్షేమ సంఘాల కమిటీ సభ్యులు,ఉత్సవ నిర్వాహకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వెల్ఫేర్ ఎన్నికల్లో గెలిపిస్తే బస్తీని మరింత అభివద్ధి చేస్తా..

- చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ - కూకట్ పల్లి
కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే, బస్తీని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తానని చిట్టి రెడ్డి శ్రీరెడ్డి అన్నారు. ఇటీవల వెల్ఫేర్ కమిటీ కాలపరిమితి ముగియడంతో నూతన కమిటీ ఎన్నుకునేందుకు త్వరలో జరగబోయే ఎన్నికల్లో అధ్యక్ష పదవి పై పోటీ చేసే అభ్యర్థుల పేర్లు శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో నమోదు చేసుకోవాలని ప్రకటించారు. ఈ మేరకు బుధవారం కమిటీ హాల్ లో ఉన్న, కె.వి.రాజు, గంగుల రాజిరెడ్డిల వద్దకు శ్రీధర్ రెడ్డి పెద్ద ఎత్తున బస్తీలోని ఇంటి ఓనర్లతో కలసి వెళ్లి, తన పేరును నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్తీ అభివద్ధి కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే తన ఆలోచన విధానాలతో బస్తీని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, పార్టీలకతీతంగా ఇతర ప్రజాప్రతినిధులతో ,తనకున్న సాన్నిహిత్యం బస్తీ అభివద్ధికి తోడ్పాటు అవుతుందన్నారు. గతంలో పోటీ చేసి ఓడినా నిరుత్సాహ పడకుండా, బస్తీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల అందుబాటులో ఉంటూ, అభివద్ధిలో కీలక పాత్ర వహించిన సందర్భాన్ని, బస్తీ వాసులందరు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఒక్కసారి అధ్యక్షుడిగా గెలిపించి, తన ఆధ్వర్యంలో జరిగే అభివద్ధిని బస్తివాసులు గమనించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బస్తీలోని ఇంటి యజమానులు శ్రీధర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని అన్నారు. గడ్డం రాజేశ్వర్ రెడ్డి, మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి,గంగుల రాజి రెడ్డి,పర్వతాలు యాదవ్,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,బాల నర్సయ్య,దాకురి అక్కి రెడ్డి,తడకల రాజిరెడ్డి,మల్లేష్ యాదవ్,సంపత్ రెడ్డి,వావిళ్ల బుగ్గయ్య,రాజ నర్సింహ రెడ్డి,కర్ల తిరుపతి రెడ్డి,రమేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కమిషనర్‌గా జకియా సుల్తానా బాధ్యతలు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జీహెచ్ఎంసీ సర్కిల్ 19 కు డిప్యూటీ కమిషనర్‌గా జకియా సుల్తానా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎల్బీనగర్ సర్కిల్ 4 నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చినట్టు తెలిపారు. యూసుఫ్ గూడా లో ఉన్న డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ ఎల్బీనగర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా జకియా సుల్తానా మీడియాతో మాట్లాడుతూ 1996లో మండల పరిషత్ లో అధికారిగా చేరి అనేక శాఖల లో పనిచేసినట్టు తెలిపారు. తమ సర్కిల్‌లోని ప్రజలు ఎలాంటి సమస్య ఉన్నా స్వయంగా వచ్చి కలవ వచ్చని, వెంటనే సమస్య పరిష్కరిస్తానని అన్నారు. అందరి సహకారం తీసుకొని సర్కిల్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఖైరతాబాద్ మండల ఆఫీసులో చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

ఖైరతాబాద్ మండల కార్యాలయంలో బోరబండ, రహమత్ నగర్, ఎర్రగడ్డ డివిజన్లకు సంబంధిం చిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.కార్యక్రమానికి రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి , బోరబండ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసిఉద్దీన్ సతీమణి హబీబా సుల్తానాతో కలిసి 263 చెక్కులను రెవెన్యూ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మొహమ్మద్ అజర్, డిప్యూటి తహశీల్దార్ రాజేష్, స్పెషల్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్- రాజ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలను అధికారులు పాటించట్లేదు



- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ - జూబ్లీహిల్స్ .

షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ విషయంలో రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు హైకోర్టు ఆదేశాలను పాటించడం లేదని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. బుధవారం నవోదయ కాలనీలోని గణపతి కాంప్లెక్స్ వద్ద గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొటోకాల్ పాటించకుండా, స్థానిక ఎమ్మెల్యేనైన తనకు తెలియకుండా నేరుగా ఖైరతాబాద్ ఎమ్మార్వో ఆఫీసుకు లబ్దిదారులను పిలిచి, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన కార్పొరేటర్‌తో కలిసి చెక్కులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. అలాగే రూ. 10 వేలు రెవిన్యూ సిబ్బంది వసూలు చేస్తున్నట్టు లబ్దిదారులు ఫిర్యాదు చేశారని..తన వద్ద ఆధారాలు ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో షాదీ ముబారక్ ,కల్యాణ లక్ష్మి చెక్కులను ప్రతి డివిజన్‌లో ఎమ్మెల్యే అయిన తాను స్థానిక నాయకులతో కలిసి లబ్దిదారులకు ఎలాంటి ఖర్చు లేకుండా వారి ఇంటి వద్దకే వెళ్లి ఇచ్చామన్నారు. లబ్దిదారులను మండల ఆఫీసులకు పిలిచి ఇవ్వటం సరైన పద్ధతి కాదన్నారు. ఎంతో దూరం నుండి మహిళలు మండల ఆఫీసులకు తిరగలేక పోతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ఎమ్మార్వోలు పద్ధతి మార్చుకొని చెక్కుల పంపిణీ విషయంలో హైకోర్టు ఆదేశాలు పాటించాలని హెచ్చరించారు .ఈ విషయంపై మూడుసార్లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని, అయినా స్పీకర్ పట్టించుకోలేదని మరొకసారి స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. గతంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులతో తమకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదని కానీ ఇటీవల బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన రెండు డివజన్ల కార్పొరేటర్లు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. వారికి భయపడి రెవిన్యూ అధికారులు చెక్కులను వారితో కలిసి పంచుతున్నారని, అధికారులు కోర్టు ఆదేశాలను ధిక్కరించిన వారు అవుతారని అన్నారు. అధికారులు ఉద్యోగాలు పోగొట్టుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్యరావ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ ముదిరాజ్, అరుణ్ కుమార్, లియాకత్ అలీ ,నాగరాజు ,ఎర్రగడ్డ సంజీవ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణపై డిప్యూటీ మేయర్ సమీక్ష



నవతెలంగాణ-ఓయూ

చెరువుల ఆక్రమణపై తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి తో కలిసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి ఇరిగేషన్ , రెవెన్యూ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. చెరువుల ఆక్రమణ నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చెరువులలో చేరాల్సిన వరద నీరు కాలనీలలో ప్రవహించడంతో ప్రజలను తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని తెలిపారు. నాలా చెరువులలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా తగిన చర్యలను చేపడుతూ అలాగే నిర్మాణాలు చేపట్టిన వారిపై హైడ్రాకు సమాచారం అందించి సహకరించాలని ఆదేశించారు. చెరువులకు సంబంధించిన లేఅవుట్ ను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలిసి తనిఖీ చేసి సర్వే నిర్వహించి చెరువులను కాపాడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మారెడ్‌పల్లి తహసీల్దార్ భీమయ్య గౌడ్, సర్కిల్ ఏసీపీ శ్రీనివాస్ రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, టీపీస్ ప్రకాష్ పాల్గొన్నారు.

పీహెచ్‌డీ కేటగిరి-2 నోటిఫికేషన్ విడుదల చేయాలి

- ఓయూ రిజిస్ట్రార్‌కు ఎస్ఎఫ్ఐ వినతి పత్రం

నవతెలంగాణ-ఓయూ

పీహెచ్‌డీ కేటగిరి-2 నోటిఫికేషన్ విడుదల చేయాలని, అలాగే యూజీసీ నెట్ తప్పనిసరి అనే నిబంధనలను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి కోరారు. ఈ మేరకు బుధవారం ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మి నారాయణకు ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఓయూ పీహెచ్డీ కేటగిరి-2 నోటిఫికేషన్ విడుదల చేయడం లేదు, పాత పద్ధతిలోనే తక్షణం నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. యూజీసీ నెట్ తప్పనిసరి అనే నిబంధనను యూనివర్సిటీ అధికారులు విరమించుకోవాలని అన్నారు. ప్రొఫెసర్ గైడ్ షిప్ 57 సంవత్సరాలకు తగ్గించడాన్ని ఖండించారు. విద్యార్థుల, పరిశోధన , యూనివర్సిటీ భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. నెట్ నిబంధన లేకుండా త్వరలో క్యాటగిరి-2 పీహెచ్డీ నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని రిజిస్ట్రార్ హామీనిచ్చారు.ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్, ఉపాధ్యక్షులు అజయ్,మల్సూర్, నాయకులు శర్మ, అరవింద్, పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.





హైదరాబాద్‌లోని రికాగ్నైజడ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ స్కూల్స్ ఆధ్వర్యంలో బుదవారం రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బంజారాహిల్స్ లోని కమలపురి కాలనీ లో ఉన్న ఇండియన్ బ్లూమ్స్ హై స్కూల్‌కు చెందిన ఎస్ రంజిత్ కుమార్,10 వ తరగతి టాపర్ అవార్డు నుఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి రోహిణి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో 121 పాఠశాలలు పాల్గొన్నాయని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు అవార్డు అందుకునేలా తీర్చిదిద్దుతమని అన్నారు.

నవతెలంగాణ-బంజారా హిల్స్

కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-బేగంపేట్

తమకు మేలు చేసే కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన కార్యాలయంలో బేగంపేట డివిజన్ కు చెందిన 28 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ల కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆడపిల్ల పెండ్లి ఆర్థికంగా ఎంతో భారమన్నారు. ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, పార్టీ నాయకులు శ్రీహరి, ఆరీఫ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



30 రోజుల సంస్కృత భాషా శిక్షణ

నవతెలంగాణ-ఓయూ

ఓయూ సంస్కృత అకాడమీలో 30 రోజుల సంస్కృతభాషా శిక్షణా తరగతులు వచ్చే నెల సెప్టెంబర్ 2 నుంచి ఆరంభం కానున్నాయని అకాడమీ నిదేశకులు ఆచార్య నీలకంఠం తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జులై ఆగస్ట్ మాసాల్లో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఈసారి కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం నుండి అనుమతి రావడం ఆలస్యమైనందున సెప్టెంబర్ 2 నుంచి ఖచ్చితంగా సెలవు దినాలను వదిలి 30 పని దినాలలో సంస్కృత శిక్షణం నిర్వహిస్తామనివివరించారు. 50 మందికి మాత్రమే అవకాశం కల్పిస్తామని ప్రతి ఒక్కరికి వ్యక్తిగతమైన శ్రద్ధతో వివిధరకాల శిక్షణా నియమాలతో సంస్కృతం బోధిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ 30 రోజులయ్యే సరికి సంస్కృతంలో మాట్లాడే విధంగా తీర్చి దిద్దుతామని చెప్పారు. శిక్షణాతరగతుల నిర్వాహకురాలు డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతు. రాయడం, చదవడం, మాట్లాడడం వంటి మూడు విషయాలపై తాము సంపూర్ణ శ్రద్ధ తీసుకుంటామని చెబుతూ ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటలనుండి సంస్కృతంలో విశేషమైన కృషి చేసివ మహా పండితులను రోజకొకరిని ఆహ్వానించి సంస్కృతంలో ఉపన్యాసం ఇప్పించి వారితో పరస్పరసంభాషణం చేసే అవకాశం కల్పిస్తామని ఆమె తెలిపారు. దీనిద్వారా తరగతుల్లో చేరిన వారికి ప్రసిద్ధులైన పండితులను కలిసే గొప్ప అవకాశం కలుగుతుందని భారతీయసంస్కృతి సంప్రదాయాలపట్ల విశేషమైన అవగాహన కలుగుతుందని తెలిపారు. సంస్కృతం నేర్చుకోవాలనే ఉత్సాహవంతులెవరైనా వయస్సుతో నిమిత్తం లేకుండా ఈ శిక్షణ తరగతుల్లో చేరవచ్చని, ప్రవేశనియమాలు తెలుసుకొనుటకు డా. వరలక్ష్మి (9398601140), డాక్టర్ సూర్యప్రకాశ్ (9866498906) లేదా కార్యాలయాన్ని (8331021001) సంప్రదించవచ్చనితెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు శిక్షణం ఉంటుందని, మధ్యాహ్న భోజనసదుపాయంతో పాటు తేనీటి విరామం కల్పిస్తామని ఆచార్య నీలకంఠం తెలిపారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

- తెలంగాణ ఉద్యమకారుల సంఘం



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం వ్యవస్థాపకులు పిడమర్తి రవి మాట్లాడారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇండ్ల స్థలాన్ని కేటాయించి ఉద్యమకారులను గౌరవించాలని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని, మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబునీ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.అదేవిధంగా ఉద్యమకారులు అందరికీ గుర్తింపు కార్డులని ఇవ్వాలని తద్వారా వారికి తెలంగాణ ఉద్యమంలో పనిచేసినందుకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ చెప్పినట్టు ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చి బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సాధన కోసం తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల పరిస్థితి అత్యంత దీనంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రం సిద్ధించిన అనంతరం తగిన గుర్తింపు లభిస్తుందని భావించినా లభించలేదని వాపోయారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి సహాయం చేస్తుందన్న లక్ష్యంతోనే ఉద్యమకారులు కాంగ్రెస్ వెంట నడిచారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం నూతన చైర్మెన్ ఉపేందర్, అధ్యక్షునిగా శ్రీశైలం,కన్వీనర్‌గా ఎండీ రహీంలను నియమించారు.రాబోవు కాలంలో సంఘం ఉద్యమకారుల సమస్యలు, ప్రభుత్వ ఇచ్చిన హామీలపై పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణ ఉద్యోమకారుల సంఘం రాష్ట్ర చైర్మన్‌గా డాక్టర్ ఇనప ఉపేందర్, అధ్యక్షులుగా డి శ్రీశైలం, కన్వీనర్‌గా ఎండి రహీంలను నియమిస్తూ డాక్టర్ పిడమర్తి రవి ప్రకటన విడుదల చేశారు.

బొల్లారం ప్రభుత్వ పాఠశాలలో నెస్లే ఇండియా వార్షికోత్సవం





నవతెలంగాణ-కంటోన్మెంట్

నెస్లే ఇండియా తెలంగాణలో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం బొల్లారం రిసాలా బజార్‌లోని ప్రభుత్వ జీబీహెచ్ పాఠశాలలో వార్షికోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించింది. పిల్లలను ఆటపాటల్లో ఆడించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెస్లే ఇండియా కార్పోరేట్ అఫైర్స్ అండ్ సస్టైనబిలిటీ డైరెక్టర్ శ్రీ సంజయ్ ఖజురియా మాట్లాడుతూ భారతదేశంలో 2009లో నెస్లే హెల్తీ కిడ్స్ ప్రోగ్రామ్ ప్రారంభించినట్టు తెలిపారు. నెస్లే ఇండియా 112 సంవత్సరాలుగా భారతదేశ ప్రయాణంలో అంతర్భాగంగా ఉందని పేర్కొన్నారు విశ్వసనీయమైన బ్రాండ్‌ల శ్రేణి ద్వారా సురక్షితమైన, అధిక-నాణ్యత గల పోషకాహారాన్ని అందిస్తోందని చెప్పారు. భారతదేశంలో విక్రయించే దాదాపు 99 శాతం ఉత్పత్తులు భారత్‌లోనే తయారయ్యాయి అన్నారు. నెస్లే ఇండియాకు భారతదేశంలో 280,000 మంది రైతులు, 4,600 మంది సరఫరాదారులు, 10,000 మంది పంపిణీదారులు, పునః పంపిణీదారులు, 5.2 మిలియన్ల రిటైల్ అవుట్‌లెట్‌లతో భాగస్వామ్యం ఉందని వివరించారు అంతేకాకుండా , దాని సామాజిక కార్యక్రమాలలో భాగంగా, పోషకాహార అవగాహన, గ్రామీణాభివద్ధి, విద్య, నీరు పారిశుధ్యం, పర్యావరణం, విపత్తు నిర్వహణ, జీవనోపాధి రంగాలలో దేశవ్యాప్తంగా 14 మిలియన్ల మంది లబ్దిదారుల జీవితాలను నెస్లే ఇండియా తాకుతోందన్నారు.

ఇలాంటి ముఖ్యమైన సామాజిక కార్యక్రమాలలో 'నెస్లే హెల్తీ కిడ్స్ ప్రోగ్రామ్' ఒకటన్నారు తెలంగాణలో 10 సంవత్సరాల కమ్యూనిటీ ఆధారిత జోక్యాన్ని పూర్తి చేసిందని, కౌమారదశలో ఉన్న పిల్లలకు సమతుల్య ఆహారం, చురుకైన జీవనశైలి గురించి సమాచారం ఎంపికలు చేసుకోవటానికి, తద్వారా సానుకూల అలవాట్లను పెంపొందించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను సమకూర్చుతుందని తెలిపారు. ఎన్జీవో, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో 'నెస్లే హెల్తీ కిడ్స్ ప్రోగ్రాం' తెలంగాణలోని 43,000 మంది యుక్తవయస్కులపై సానుకూల ప్రభావాన్ని చూపిందన్నారు.

సెప్టెంబర్ 4న సగర రాజకీయ చైతన్య సదస్సు



నవతెలంగాణ-బంజారా హిల్స్

సగర కులస్తులను ఐక్యం చేయడంతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన రిజర్వేషన్లు సాధించుకోవడమే లక్ష్యంగా సెప్టెంబర్ 4న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సగర రాజకీయ చైతన్య సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సగర సంగం అధ్యక్షుడు శేఖర్ సగర తెలిపారు.బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో చైతన్య సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను సంఘ ట్రస్ట్ చైర్మెన్ మారుతి సాగర్,అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి సత్యం సాయి,మహిళ నాయకురాలు జయమ్మలతో కలిసి ఆవిష్కరించారు.

అనంతరం వారు మాట్లాడుతూ... సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా తీవ్ర వెనుకబాటు అనుభవిస్తున్న సగర సామాజిక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. గత ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, వైయస్సార్, కేసీఆర్‌లు సగర సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించారని అన్నారు.అదే తరహాలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేయూతను అందించాలని విజ్ఞప్తి చేశారు.రాజకీయ అవకాశాలు ఇవ్వడం ద్వారానే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రానున్న స్థానిక ఎన్నికలలో జనాభా ఆధారంగా తగిన ప్రాధాన్యత కల్పించి అవకాశాలు ఇవ్వాలని కోరారు. చైతన్య సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగర బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు మర్కా సురేష్, ప్రధాన కార్యదర్శి మహేందర్,సాయి గణేష్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సత్యం తదితరాలు పాల్గొన్నారు.



రామంతపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పింజర్ల రఘు యాదవ్ ,సర్వబాబు యాదవ్ ,సర్వ సత్తయ్య యాదవ్,బాలరాజు యాదవ్, యాదవ ,నందకిషోర్ యాదవ్, యాదవ సోదరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ఓయూ

బేసిక్ పే, డీఏ, హెచ్‌ఆర్ఏతో కూడిన పే స్కేల్ ఇవ్వాలి



నవతెలంగాణ-ఓయూ

విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు బేసిక్ పే, డీఏ , హెచ్‌ఆర్‌ఏతో కూడిన పే స్కేల్ వెంటనే అమలుపరచాలని డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ తాళ్లపల్లి వెంకటేష్‌లు అన్నారు. ముఖ్యమంత్రి సోమవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో విశ్వవిద్యాలయాలకు ఉపకులపతుల వెంటనే నియమిస్తామనే ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు కానీ అనేక సంవత్సరాలుగా పరిశోధన, బోధనపై ఉన్న ఆసక్తితో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోవటం అత్యంత విచారకరమన్నారు. బుధవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్నా కాంట్రాక్ట్ అధ్యాపకులకు వెంటనే యూజీసీ పే స్కేల్ అమలు చేయాలని మంత్రిని, ఎమ్మెల్యేలను, ఇతర ప్రభుత్వ పెద్దలను కలిసి మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకపోవడం శోచనీయమన్నారు. విశ్వవిద్యాలయాల్లో అనేక విధులు నిర్వర్తిస్తున్న వారికి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విశ్వవిద్యాలయాలను కావాలనే నిర్లక్ష్యం చేయడంలో భాగంగా వారి రెగ్యులరైజేషన్ ప్రక్రియను విస్మరించారని కాంట్రాక్ట్ అధ్యాపకులు వాపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని యూజీసీపే స్కేల్ అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కొరారు. వర్సిటీ కాంటాక్ట్ అధ్యాపకుల ఉద్యోగాలకు భద్రత కల్పించిన తర్వాతనే ఉద్యోగ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయంలో మొత్తం అధ్యాపక పోస్టుల ఖాళీలు 2205 ఉండగా కాంట్రాక్ట్ వ్యవస్థలో ఏండ్ల తరబడి పనిచేస్తున్న అధ్యాపకులు కేవలం 1445 మాత్రమే అని తెలిపారు. వారి పోస్టులకు రక్షణ కల్పించి వాటిని పక్కకు పెట్టి తర్వాత మిగిలిన ఖాళీ పోస్టులకు ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు ఇస్తే బాగుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రికి తప్పుడు సమాచారంతో కొంతమంది అధికారులు కాంట్రాక్టర్ అధ్యాపకుల సమస్యల ను పక్కదారి పట్టించడం కోసం చేస్తున్న ప్రయత్నాలను, మాటలు వినకుండా వాస్తవాలను గ్రహించి వెంటనే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్కేల్ తో కూడిన ఉద్యోగ భద్రత ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. లేకపోతే యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు దశల వారి ఆందోళనలకు సిద్ధమని తెలిపారు. డా.రేష్మ రెడ్డి , డా.యాదయ్య డా.చిరంజీవి, డా.బుఖ్య రమేష్ , డా.కె.ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

డీ విటమిన్ లోపంతోనే అనారోగ్య సమస్యలు

- ప్రముఖ స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుడు ప్రొఫెసర్ మేజర్ డాక్టర్ భక్తియార్ చౌదరి



నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రపంచంలో లక్షలాది మంది తమ జీవితంలో ఏదో ఒక సమయంలో వెన్ను, మెడ నొప్పితో బాధపడుతూ ఉంటారని, దీనికి 'విటమిన్ డీ' లోపమే కారణమని ప్రముఖ స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుడు ప్రొఫెసర్ మేజర్ డాక్టర్ ఎస్ భక్తియార్ చౌదరి తెలిపారు.బుధవారం నగరంలోని గ్రీన్ పార్కులో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పాఠశాల పిల్లలు, గృహిణులు,సాయుధ దళాల సిబ్బంది,వివిధ వృత్తులలో ఉన్న రోగులకు నలభై ఏండ్లు చికిత్స అందించిన అనుభవంతో పది వేల మందిని అనవసర శస్త్రచికిత్సల నుంచి రక్షించానని అన్నారు. ముందుగా జోక్యం చేసుకోవడం,నివారణ వ్యూహాల ద్వారా శస్త్రచికిత్సలను నిరోధించవచ్చని తాజా అధ్యయనం 'అసోసియేషన్ ఆఫ్ విటమిన్ డీ డెఫిషియెన్సీ విత్ ఫ్రోజెన్ షోల్డర్ సింధ్రోమ్,రిపీటీటివ్ స్ట్రెయిన్ ఇంజురీ ఆన్ స్పైన్' ఇది ప్రచురణలో ఉందన్నారు.ఇందులో అనేక పరిస్థితులను నివారించడానికి వ్యూహాలు అందించనున్నట్లు వెన్ను,మెడ నొప్పికి గల కారణాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ పరిస్థితులకు చికిత్స చేయకుండా వదిలేస్తే రోజువారీ కార్యకలాపాలపై గణనీయమైన ప్రభావం పడుతుందని చెప్పారు.భారతదేశంలో 20 నుంచి 50 సంవత్సరాల స్త్రీలలో సుమారు 79 శాతం మంది దీర్ఘకాలిక నొప్పితో బాధపడుతున్నారని 59 శాతం మంది పురుషుల తో పోలిస్తే నడుము నొప్పి 80 శాతం మంది స్త్రీలను ప్రభావితం చేస్తుందన్నారు.ఇద్దరూ 25 నుంచి 70 శాతం మంది మెడ నొప్పిని అనుభవిస్తున్నారని తెలిపారు.

వెన్ను, మెడ నొప్పి కేసుల్లో ఎక్కువ భాగం (70 నుంచి 80 శాతం) యాంత్రిక కారణాల వల్ల ఉత్పన్నమవు తాయన్నారు. అయితే, జనన లోపాలు, పార్శ్వగూని, క్యాన్సర్‌లు, కణితులు, గాయం తదితర సమస్యలకు (చిన్న శాతం) శస్త్రచికిత్స అవసరమన్నారు.విస్తృతంగా ఎంఆర్ఐ స్కాన్‌లు అందుబాటులో ఉండటంతో పట్టణ ప్రాంతాల్లో చాలా మంది రోగులు శస్త్రచికిత్సను ఎంచుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం మూడు లక్షల నుంచి 3 లక్షల యాభై వేల శస్త్రచికిత్సలు జరుగుతున్నాయన్నారు.

ఇది పరిమితంగా ఉన్న డేటా సూచిస్తుందని చెప్పారు. సాధారణ ప్రక్రియలలో డిస్కెక్టమీ, లామినెక్టమీ, ఫ్యూజన్ సర్జరీ, డిస్క్ రీప్లేస్‌మెంట్ ఉన్నాయన్నారు. వీటిని ప్రధానంగా పట్టణ కేంద్రాలలో నిర్వహిస్తారన్నారు.మానవ శరీర మెకానిక్స్ కొన్ని హాని కలిగించే ప్రాంతాలను (భుజం జాయింట్స్, వెన్నెముక) వ్యాధికి వదిలి వేయబడుతుందని తెలిపారు.అంతర్గత పర్యావరణం (ఆహారం, శోషణ), బాహ్య వాతావరణం (సూర్యకాంతి, విటమిన్ డీ శోషణ) వంటి జీవనశైలి కారకాలు ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన విటమిన్ డీ లోపం (వీడీడీ), ఇతర సూక్ష్మపోషకాలను కలిగిస్తాయన్నారు.ఈ విటమిన్ డీ లోపం సబ్‌క్లినికల్ ఆస్టియోమలాసియా, ఇతర బయోమెకానికల్ అవాంతరాల కారణంగా షోల్డర్ సింధ్రోమ్‌కు దారితీస్తుందన్నారు.ఫ్రోజెన్ షోల్డర్ సింధ్రోమ్ (ఎఫ్ఎస్ఎస్)తో మానవ కార్యకలాపాలు వెన్నుపూస కాలమ్ (వెన్నెముక)పై ఆర్ఎస్ఐ (పునరావృతమైన స్ట్రెయిన్ గాయం)కి కారణమవుతాయని చెప్పారు.ఇది వెన్నెముక నిటారుగా, డిస్క్‌లు ఉబ్బడం, డిస్క్ ప్రొలాప్స్, తీవ్రమైన నొప్పి, వైకల్యం, కొన్నిసార్లు శస్త్రచికిత్స ఉంటుందన్నారు.అనేక వృత్తులలో ఉన్న వారు ఈ సమస్యను ఎదుర్కొంటారని తెలిపారు. కొన్నిసార్లు శస్త్రచికిత్స తర్వాత కూడా పునరావృతమవుతుందని చెప్పారు. పిల్లలు,యువత ఈ సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.లేకపోతే భవిష్యత్తులో ఈ సమస్య మరింత జఠిలమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో ఐఏటీహెచ్ మాజీ జాతీయ అధ్యక్షులు, ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జే విజయారావు, ఎల్ఎల్ఎం,ఇంటీరియర్ డిజైనర్ శాంతి వాసిరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
11
హైదరాబాద్
HMDA
గురువారం | ఆగష్టు 29, 2024 | www.navatelangana.com

'తెలంగాణలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ నిర్వహణ'

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ కె.శివసేన రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత వైభవంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించబోతు న్నామని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ కె.శివసేనారెడ్డి తెలిపారు. బుధవారం బషీర్‌బాగ్, ఎల్బీ స్టేడియం లో ఫిఫా ఇంటర్ కాంటినెంటల్ ఫుట్ బాల్-2024 పోస్టర్, బ్రోచర్‌ను రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ.జితేందర్ రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు-29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్రంలో పలు క్రీడా కార్యక్రమాల ను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నేడు 29వ తేదీ గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవ నిర్వహణ ఘనంగా జరుగుతుందని, 33 జిల్లా కేంద్రాల్లో జిల్లా క్రీడ యువజన శాఖ నిర్వహణలో ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం వైభవంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఆగస్టు 27, 28వ తేదీలలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో అన్ని తరగతుల ఉద్యోగుల మధ్య స్పోర్ట్స్ అథారిటీకి రెగ్యులర్ ట్రైనింగ్‌కు వచ్చే క్రీడాకారుల మధ్య వివిధ క్రీడా సంఘాల ప్రతి నిధులకు క్రీడా పోటీలు నిర్వహించా మని ఆయన వివరించారు. జాతీయ క్రీడా ఉత్సవాలను ప్రోత్స హించడానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ రూపొందించిన పోస్టర్, టీషర్టును ఆవిష్కరించడం క్రీడా పోటీలను ప్రారంభించడం యావత్ తెలంగాణ క్రీడాకారుల్లో ఎంతో ఉత్సాహం నింపిందని, నేటి నుంచి జిల్లా కేంద్రాల్లో మంత్రులతో పాటు కలెక్టర్లు స్థానిక శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు పాల్గొని, ఈ కార్యక్ర మాలను విజయవంతం చేయనున్నారని ఆయన తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో ఇంటర్ కాంటినెంటల్ ఫిఫా కప్-2024కు హైదరాబాద్ నగరం అతిథ్యం ఇవ్వబోతుందని, ఇండియా మారిషస్ దేశాల మధ్య సెప్టెంబర్ 3, 6, 9వ తేదీలలో జీఎంసీబీ స్టేడియం గచ్చిబౌలిలో జరగబోయే ఈ పోటీలకు స్పోర్ట్స్ అథారిటీ తరపున అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని ఆయన వివరించారు. అనంతరం జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని రానున్న రోజుల్లో తెలంగాణ క్రీడ ముఖ చిత్రం మారబోతుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీ లకు హైదరాబాద్ నగరం వేదిక కాబోతోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫుట్‌బాల్ అసోసి యేషన్ సెక్రటరీ జి.పి.ఫాల్గుణ, డిప్యూటీ డైరెక్టర్లు అనురాధ, చంద్రారెడ్డి, రవీందర్, శ్రీలత, సూర్యలత, సుజాత, ఇంజనీర్ అశోక్ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

భవనానికి స్థల పరిశీలన



నవతెలంగాణ సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనం నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నిర్ణయించి గోషా మహల్ స్థలాన్ని వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించినందుకు పోలీసు విభాగానికి ప్రత్యామ్నాయంగా స్థలం కేటాయించాలని ఆదేశించినందున స్థలాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ బహుద్దూర్ పూర పేట్ల బుర్జులో ఉన్న పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, సిటీ పోలీస్ అకాడమీలో గల స్థలాన్ని అడిషనల్ డీసీపీ, ఆర్‌డిఓతో కలసి పరిశీలించారు. త్వరలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎన్.భాస్కర్, ఇన్‌చార్జి ఆర్డిఓ జ్యోతి, తహసీల్దార్ చంద్ర శేఖర్, సర్వేయర్లు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి..

- ఎమ్మెల్యే జఫర్ హుస్సేన్ మేరాజ్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజలకు సమస్య తలెత్తకుండా అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని యాకుత్ పుర నియోజకవర్గం ఎమ్మెల్యే జఫర్ హుస్సేన్ మేరాజ్ అధికారులకు సూచించారు. యాకుత్‌పురా నియోజకవర్గానికి చెందిన అభివృద్ధి నిర్మాణ పనుల పురోగతిపై ఆయన జోనల్ కమిషనర్ టీ. వెంకన్నతో కలిసి బుధవారం చాంద్రాయణగుట్ట నర్కి పూల్‌బాగ్‌లోని జోనల్ కమిషనర్ కార్యాలయంలో కార్పొరేటర్లు, పలు విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి నిర్మాణ పనుల పురోగతి, నాలాల విస్తరణ, ఇంజనీరింగ్, ప్రాజెక్ట్స్, ఆరోగ్యం, పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, అర్బన్ బయోడైవర్సిటీ, వీధి దీపాలు తదితర విభాగాలకు సంబంధించిన అంశాలపై అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు సమస్య తలెత్తకుండా పనులు నిర్వర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నియోజక వర్గంలోని రెయిన్ బజార్, తలాబ్ చంచలం, కుర్మగూడ, సంతోష్‌నగర్, డబీర్‌పురా డివిజన్ లలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నాలాలు, డ్రయినేజీ పూడికతీత పనులను వెంటనే చేపట్టి రానున్న వర్షాలకు వరద నీటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. రోడ్లు, విధి దీపాలు, పారిశుధ్య, చెట్ల కొమ్మలు, డ్రయినేజీ, టౌన్ ప్లానింగ్ సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించాలన్నారు. నిర్మాణ పనులను వేగంగా చెప్పటి స్థానిక బస్తీ ప్రజలకు సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు డాక్టర్ సమీనా బేగం, మహమ్మద్ వసియుద్దీన్, ఆలందార్ వాలా జాహి, ముజాఫర్ హుస్సేన్, సయ్యద్ సోహెల్ ఖాద్రి, నస్రీన్ సుల్తానా సంతోష్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ , వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈలు హరి కిషోర్, ఏకంబరం, రామారావు, టౌన్ ప్లానింగ్ సీ పి మహమ్మద్ అబ్దుల్ మాజీద్, ఏసీపీ, డిఈలు, ఏఈలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మకుంట ప్రయివేట్ ల్యాండ్‌పై కావాలనే తప్పుడు ఆరోపణలు

- హైడ్రా కమిషనర్‌కు వివరాలు అందజేసిన బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట స్థలం విషయమై బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి బుధవారం బుద్ధభవన్‌లో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ని కలిశారు. బతుకమ్మ కుంటపై కాంగ్రెస్ నాయకుడు వి. హనుమంతరావు, ఇతర కాంగ్రెస్ నాయకులు తప్పుడు పత్రాలు సమర్పించి తప్పుడు సమాచారం ఇచ్చారని కమిషనర్‌కు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ స్థలానికి సంబంధించి అసలు వాస్తవాలను క్లుప్తంగా వివరించి తగిన పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఇది ప్రయివేట్, కుష్కి ల్యాండ్ అని, ఈ భూమికి శిస్తు వసూలు చేసేవారని, దీనికి సంబంధించిన రెవెన్యూ డిపార్టుమెంట్ ఇచ్చిన టీఎస్ఎల్ఆర్, సేతువారి కాపీ, 1960 ఆర్ఆర్ మ్యుటేషన్ కాపీ, పట్టా పాస్ బుక్ కాపీలను హైడ్రా కమిషనర్‌కు అందజేయడం జరిగిందన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలించిన డిప్యూటీ కమిషనర్



నవతెలంగాణ - చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని సుబ్రహ్మణ్యం నగర్ కాలనీ వార్డ్ నెంబర్ 38లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి బుధవారం డిప్యూటీ కమిషనర్ శైలజ పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శైలజ మాట్లాడుతూ సానిటేషన్ పనుల పురోగతి, పరిసరాల శుభ్రతపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఈ ప్రాంతంలో సమర్థవంతమైన స్వచ్ఛత చర్యలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బస్తీ దవాఖానను పరిశీలించారు. వర్షాకాల దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు డిపిఎల్ రత్నమ్మ ఆలయ మాజీ చైర్మెన్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మల్లికార్జున్ నగర్ పార్కులో బోరు

నవతెలంగాణ - వనస్థలిపురం



వనస్థలిపురం డివిజన్‌లోని మల్లికార్జున్ నగర్ పార్క్‌లో నూతనంగా బోరు వేస్తున్నారు. ఈ మేరకు బుధవారం కాలనీ సంక్షేమ సంఘం, కాలనీవాసుల ఆహ్వానం మేరకు కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, నిరంజన్, ప్రేమ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

విగ్రహాల కూల్చివేతను ఖండిస్తున్నాం



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్

నవతెలంగాణ - చంపాపేట్

విగ్రహాల కూల్చివేతను సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. హైదరాబాద్ పాత నగరంలోని ఉప్పుగూడ డివిజన్ పరిధిలో ఉన్న రక్షాపురంలో భూలక్ష్మి విగ్రహాన్ని అర్ధరాత్రి దుండగులు కూల్చివేసిన ఘటనతో బస్తీలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ మేరకు ఆ ఘటనా స్థలాన్ని సీపీఐ(ఎం) నాయకుల బృందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ విగ్రహాల కూల్చివేతకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని, విగ్రహాల్ని పునః ప్రతిష్ట చేసి, బస్తీలో సామరస్య వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ ఘటనను కొంతమంది తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తున్నారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

హైదరాబాదు నగరంలో హైడ్రా పేరుతో కూల్చివేతలు కొనసాగుతున్నాయని..అందులో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల, అనుచరుల ఆస్తులు కూడా ఉంటున్నాయని అలాంటి అంశం నుండి దృష్టి మరల్చడం కోసం ఈ ఘటనను రాజకీయంగా వాడుకోవడానికి కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. రాజకీయ పార్టీలు ప్రజల మధ్య శాంతి, సహనం పెంపొందించేలాగా కృషి చేయాలని, విద్వేషాలను పెంచడానికి కాదని హితవు పలికారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన వారిలో సీపీఐ(ఎం) హైదరాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.విఠల్, పి. నాగేశ్వర్, ఎల్. కోటయ్య, ఎం. మీనా, సీనియర్ నాయకురాలు లక్ష్మమ్మ, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ సత్తార్, కృష్ణ నాయక్, శీను తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



- ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-ఎల్బీనగర్

జీహెచ్ఎంసీ పరిధిలో దోమల నివారణ కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నట్లు జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబరు ఒకటి నుండి పది రోజులపాటు దోమల నివారణ కోసం అన్ని సర్కిల్స్, డివిజన్‌లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ,ఎంటమాలిస్టు అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ భాగస్వాములు అవుతున్నట్లు పేర్కొన్నారు. ఎల్బీనగర్ జోనల్ పరిధిలో ఐదు సర్కిల్లో ఈ దోమల నివారణ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఉప్పల్, కాప్రా, ఎల్బీనగర్, సరూర్ నగర్, హయత్ నగర్ సర్కిల్ లో దోమల నివారణ కోసం సిబ్బంది పని చేస్తున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ పరిధిలో గత సంవత్సరం 78 డెంగ్యూ కేసులు నమోదైతే.. ఈ సంవత్సరం 74 కేసులు మాత్రమే నమోదైనట్టు వెల్లడించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం కేసులు తగ్గినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్‌లో డెంగ్యూ చికిత్స కోసం వచ్చిన కేసుల వివరాలను జిల్లా వైద్యాధికారికి వెంటనే వివరాలు అందుతాయని అన్నారు. ఇప్పటివరకు దోమ కాటుకు గురై మృతి చెందిన ఘటనలు లేవని ఆయన తెలిపారు.

జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ పరిధిలో దోమల నివారణ కోసం 436 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. 20 మంది సూపర్వైజర్లు, ప్రతి సర్కిల్ కు ఒక ఏఈ ఉన్నారని అన్నారు. దోమలు నివారణ కోసం ప్రతి సర్కిల్లో రెండు వాహనాలు పనిచేస్తున్నాయని, అదే విధంగా ప్రతి డివిజన్ కు రెండు బైకులు పాగింగ్ కోసం పనిచేస్తున్నాయని చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలోని కుంటలు, చెరువులలో దోమలు పెరగకుండా ఎప్పటికప్పుడు అంటీ లార్వా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తమ ఇండ్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. దోమల నివారణ కోసం జీహెచ్ఎంసీ సిబ్బంది పనిచేస్తున్నారని, ప్రజలు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించి..దోమల నివారణలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చీఫ్ ఎంటమా లిస్ట్ రజని తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున మోడల్ స్కూల్‌లో
విద్యార్థి సంఘం ప్రమాణ స్వీకారోత్సవం



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని సెంట్రల్ కాలనీ సాగర్ రోడ్డులో ఉన్న నాగార్జున మోడల్ స్కూల్లో బుధవారం విద్యార్థి సంఘం ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇటీవల పాఠశాలలో విద్యార్థి సంఘం ఎన్నికలు రహస్య బ్యాలెట్ విధానంలో నిర్వహించి ఓట్ల లెక్కింపు అనంతరం విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ గుమ్మకొండ రజనీ విఠల్ రెడ్డి ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు బ్యాడ్జీలు, క్యాప్‌లను అందజేసి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా రజనీ విఠల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించి.. ఉన్నత విలువలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దేందుకు తమ విద్యాసంస్థలో ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తుందన్నారు. పిల్లల్లో భావ వ్యక్తీకరణ, వ్యక్తిత్వ వికాసానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ కె.విజయకుమార్‌రావు, ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ



నవతెలంగాణ- చంపాపేట్

రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ ఆదేశం మేరకు బుధవారం రోడ్డు ప్రమాదాలు, నివారణలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. తర్వాత హైదరాబాద్ జిల్లా బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏసీపీ జి. శంకర్ రాజు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల విద్యార్థులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ.. బేగంపేట ఫ్లైవర్ మీద హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసిన విలియం రైడర్ మరణించిన విషయం గుర్తుచేశారు. వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మోటారు వాహన చట్టం సెక్షన్ 129 ప్రకారం నాలుగు సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి వ్యక్తి మోటర్ సైకిల్ పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడపకూడదన్నారు. వాహనాలు నడిపినచో తల్లీదండ్రులు, వాహన యజమానికి జైలు శిక్ష పడే అవకాశం ఉందని వెల్లడించారు. అంతేకాదు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కరుణశ్రీ, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

షెడ్డు వేసేయ్..
వ్యాపారం చేసేయ్..
అడ్డెవడోయ్...







- అనుమతి అవసరం లేదు.. చేయి తడిపితే చాలు..
- విచ్చలవిడిగా అనుమతి లేని నిర్మాణాలు..
- మున్సిపల్ ఖజానా నిల్.. స్థానిక నేతలు, అధికారుల గల్లా పెట్టె ఫుల్..
- అనుమతి లేని నిర్మాణాలను వెంటనే తొలగించాలి : కార్పొరేటర్లు

అనుమతి లేని నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి



మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. బాపూర్ చౌరస్తాలో మున్సిపల్ అనుమతి లేకుండా షెడ్లు నిర్మాణం చేసి మున్సిపల్ నిబంధనలు పాటించకుండా వ్యాపారం చేస్తున్నారు. దీంతో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోకుండా ఉండడమే దీనికి ప్రధాన కారణం. బాలాపూర్ చౌరస్తా ఆర్సీఐ రోడ్డు పక్కన మున్సిపల్ అనుమతి తీసుకోకుండా తాజా హెూటల్ పేరుతో నిర్మాణం జరిగింది. వెంటనే మున్సిపల్ అధికారులు అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి.

- ముత్తంగి కరుణానిధి, 14వ డివిజన్ కార్పొరేటర్

అక్రమ నిర్మాణలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం



మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేస్తే చట్టవ్యతిరేకమైన చర్యలు తీసుకుంటాం. బాలాపూర్ చౌరస్తా ఆర్సీఐ రోడ్డు పక్కన అనుమతి లేకుండా తాజా హెూటల్ నిర్మాణం జరిగింది. ఆ హెూటల్ యజమానులకు ఇప్పటికి రెండు నోటీసులు సైతం ఇవ్వడం జరిగింది. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ హెూటల్‌పై చర్యలు తీసుకుంటాం.

- మంజు భార్గవి, టౌన్ ప్లానింగ్ అధికారి(టీపీఎస్), మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్

నవతెలంగాణ - మీర్ పేట్

ప్రభుత్వ అనుమతి లేకుండా పన్నులు చెల్లించకుండా ఓ షెడ్డు వేసుకుని దర్జాగా వ్యాపారం చేసుకొని డబ్బులు సంపాదించుకోవచ్చు.. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో అనుకుంటే పొరపాటే.. ఇది జీహెచ్ఎంసీ పరిధికి అనుకొనిఉన్న మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతుంది. అది ఎక్కడో లోపల కాలనీల్లోని గల్లీలలో కాదు.. ప్రధాన రహదారి నిత్యం వాహనాలు తిరిగే విమానాశ్రయం రోడ్డు పక్కన ఇరువైపులా షెడ్లు నిర్మాణం చేసి యథేచ్ఛగా వ్యాపారం చేసుకుంటున్నారు. ఇక్కడ ప్రభుత్వం, మున్సిపల్, ఇతర ఏ అధికారుల అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు. నెలకు, సంవత్సరానికి కొంత ముట్టజెప్పుకుంటే చాలు డబ్బులు ఆర్జించవచ్చని కొందరు అంటున్నారు. మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా దర్జాగా ఇలాంటి పన్నులు చెల్లించకుండా మార్బుల్ షోరూమ్స్, మిల్క్ డెయిరీలు, ఫంక్షన్ హాల్స్, ఇటుక, ఇసుక, కంకర ఇతర బిల్డింగ్ మెటీరియల్స్, పెద్దగా షెడ్లు వేసుకొని కొందరు వ్యాపారం చేస్తున్నారు. స్థానిక అధికార పార్టీ నేతల, అధికారుల జేబులు నింపి మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. కొందరు ఇష్టానుసారంగా షెడ్ల నిర్మాణం చేసి వ్యాపారం చేస్తున్నారని మీర్‌పేట్ కార్పొరేషన్ ప్రజలు వాపోతున్నారు.

చేయి తడిపితే చాలు..!

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టీకేఆర్ కమాన్ నుండి మందమల్లమ్మ చౌరస్తా మీదుగా బాలాపూర్ శివాజీ చౌక్ వరకు ప్రధాన రహదారికి(ఆర్సీఐ రోడ్డు) ఇరువైపులా ఎలాంటి అనుమతి లేకుండా విచ్చలవిడిగా పెద్ద పెద్ద షెడ్ల నిర్మాణం చేసి పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నారు కొంతమంది. చాలా సంవత్సరాల నుండి అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నోటీసులు ఇచ్చామని చెప్పి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు అంటున్నారు. కొన్ని రోజుల కిందట బాలాపూర్ చౌరస్తాలో రోడ్డు పక్కనే ఓ పెద్ద షెడ్డు వేసి తాజా హెూటల్ నిర్మాణం చేశారు. దానిపై చాలా మంది ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. ఎందుకు పట్టించుకోవడం లేదని ఆరా తీస్తే సదరు హెూటల్ అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులదని తెలిసింది. ప్రతిపక్ష పార్టీల నాయకులకు, అధికారులకు కావాల్సినంత చేతులు తడిపారు. అందుకే జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం అధికారులు బేఖాతరు చేసి అనుమతి లేని తాజా హెూటల్ పై చర్యలు తీసుకోలేదని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అందుకే మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కార్యక్రమాలు చేయటంలో వెనకబడిందని, చేసిన పనులకు బిల్లులు సైతం ఇవ్వడానికి, మున్సిపల్ సిబ్బందికి కూడా జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఉందని స్వయంగా కార్పొరేటర్లు చెపుతున్నారు. ఇటీవల మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీల రవి నాయక్, చెవ్వ మణెమ్మ తదితరులు అక్రమ నిర్మాణాలపై, చెరువులను కబ్జాదారుల నుండి కాపాడి చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు కార్పొరేటర్లు తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య

నవతెలంగాణ-హయత్ నగర్

సీజనల్ వ్యాధులు రాకుండా ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డా. తిప్పర్తి యాదయ్య స్థానిక ప్రజలను కోరారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాలాంటి వ్యాధులు రాకుండా వాటిని అరికట్టేందుకు హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని నాగోల్, మన్సూరాబాద్, హయత్‌నగర్, బీఎన్‌రెడ్డి నాగోలు విలేజ్, మన్సూరాబాద్ వీకర్ సెక్షన్ కాలనీలోనూ, భవాని నగర్ హయత్ నగర్ విలేజ్, బీఎన్‌రెడ్డినగర్‌లోని సచివాలయ నగర్‌లలో బుధవారం ముమ్మర చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఎంటమాలజీలో పనిచేస్తున్న వర్కర్లందరూ ఇంటింటికీ తిరుగుతూ నీటి సంపులను చెక్ చేశారని చెప్పారు. అలాగే చాలా రోజుల నుండి నిల్వ ఉన్న ట్యాంకులలో ఉన్న నీటిని తొలగించినట్టు తెలిపారు. దోమల లార్వాలను నీటి సంపులో పెరుగుతున్న విధానాన్ని ప్రజలకు చూపించినట్టు పేర్కొన్నారు. ఆల్ఫా సైపర్ మాత్రిన్ లిక్విడ్ని గోడలకు స్ప్రే చేయడం, వాటర్ సంపులో టెమోఫస్‌ను వేయడం వలన దోమలను నిర్మూలించవచ్చు అని ప్రజలకు అవగాహన కల్పించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ రవీందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి పురపాలక సంఘం కార్యాలయం ఆవరణంలో ఈఎస్ఐ ఆస్పత్రి వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఉచిత వైద్య శిబిరం చైర్మెన్ అబ్దుల్లా బిన్ అహమ్మద్ తో కలిసి కమిషనర్ వాణిరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో జల్‌పల్లి మున్సిపల్ సిబ్బంది 106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. అవసరమైన వారిని సనత్ నగర్ ఈఎస్ఐ ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం తరలించినట్టు పేర్కొన్నారు.

ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజనల్ వ్యాధులు సోకకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ పమీద అఫ్జల్, శంషోద్దీన్, లక్ష్మీ నారాయణ, శంకర్, కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్లు సొబియా ఆఫ్రోజ్, జూనియర్ రెసిడెంట్ డా. మేఘన రెడ్డి, డా.స్వాతి పాల్గొన్నారు.



మీర్‌పేట్ మున్సిపల్ పరిధిలో
చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్





నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కబ్జాకు గురైన చెరువులను రక్షించాలని కార్పొరేటర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ..మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు(చందన చెరువు, మంత్రాల చెరువు, పెద్ద చెరువు) చెరువులను బుధవారం సాయంత్రం రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుల ఆక్రమాలపై ఆరా తీశారు. తర్వాత ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలను పరిశీలించారు. చెరువుల్లో ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్‌లను పరిశీలించారు. చెరువుల ఆక్రమణలపై వారం రోజుల్లో నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ తహసీల్దార్ ఇందిరా దేవి, మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, మేనేజర్ చంద్ర ప్రకాశ్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీల రవి నాయక్, విజయ్, సీపీఐ(ఎం) నాయకులు యాదయ్య, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం
పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకటేశం

నవతెలంగాణ-హయత్ నగర్

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లం వెంకటేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు బుధవారం మల్లం వెంకటేశంకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లం వెంకటేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడ స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి, మాదగోని శ్రీనివాస్ గౌడ్, పందుల రాజు గౌడ్, బత్తుల మహేష్ గౌడ్ పాల్గొన్నారు.



ట్యాబ్లెట్స్ వాడుతున్నారా.?

తలనొప్పి ప్రతీ ఒక్కరిలో సర్వసాధారణంగా వచ్చే సమస్య. మనలో చాలా మంది ఏదో ఒక సమయంలో తలనొప్పి సమస్యను ఎదుర్కొనే ఉంటారు. నొప్పి రాగానే వెంటనే మందులు వేసుకుంటారు. అయితే ట్యాబ్లెట్ వేసుకుంటే వెంటనే ఉపశమనం లభించినా వాటివల్ల కలిగే దుష్ప్రభావాలు కూడా అదే స్థాయిలో ఉంటాయి. అందుకే తలనొప్పిని వీలైనంత వరకు సహజ మార్గాల ద్వారానే తగ్గించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆ నేచురల్ టిప్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

- ఉదయం నిద్రలేవగానే తలనొప్పిగా ఉండే వెంటనే మనలో చాలా మంది చేసే పని టీ తాగడం. అయితే టీకి బదులు తులసి టీ తాగడం వల్ల మెరుగైన ఫలితం పొందొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం కొన్ని తులసి ఆకులను తీసుకొని నీటిలో మరిగించి తీసుకోవాలి. దీనివల్ల తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.
- ఇక తలనొప్పి రావడానికి డీహైడ్రేషన్ కూడా ఒక కారణంగా చెప్పొచ్చు. తగినంత నీరు తీసుకోకపోతే తలనొప్పి సమస్య వేధిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే కచ్చితంగా ప్రతీ రోజూ 3 నుంచి 4 లీటర్ల నీటిని తీసుకోవాలని సూచిస్తున్నారు.
- నిద్రలేమి కూడా తలనొప్పికి దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి కచ్చితంగా రోజూ 7 నుంచి 8 గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి.
- స్మార్ట్ ఫోన్ వాడకం పెరగడం, గంటలతరబడి కంప్యూటర్ల ముందు కూర్చోవడం కారణం ఏదైనా వీటివల్ల కూడా ఇటీవల తలనొప్పి సమస్య చాలా మందిలో పెరిగిపోయింది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే వాటి వినియోగాన్ని తగ్గించాలి.



కూరల్లో రారాజు

"తాజా కూరలలో రాజా ఎవరండి.. ఇంకా చెప్పాలా? వంకాయేనండి" అన్నట్టుగా.... కేవలం రుచిలో మాత్రమే కాదు.. ఔషధ గుణాల్లో కూడా వంకాయ రాజే! వంకాయతో అనేక రకాల వెరైటీలు తయారు చేసుకోవచ్చు. ఇందులో యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. అలాగే అనేక రకాల పోషకాలుంటాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. కాబట్టి వారంలో ఒక్కసారైనా వంకాయ తినాలని నిపుణులు చెబుతున్నారు. వంకాయతో తయారుచేసే వెరైటీ వంటలను చూద్దాం.

వంకాయ బఠాణి కర్రీ..

కావాల్సిన పదార్థాలు : వంకాయలు - పావుకిలో, పచ్చి బఠాణీలు - కప్పు, పచ్చిమిర్చి - మూడు, అల్లం - అంగుళం ముక్క, వెల్లుల్లి రెబ్బలు - నాలుగు, దనియాలపొడి - 2 టేబుల్ స్పూన్లు,



కారం - టీస్పూను, ఉప్పు - తగినంత, కొత్తిమీర తురుము - టేబుల్ స్పూను, కొబ్బరి తురుము - టేబుల్ స్పూను, ఆవాలు, జీలకర్ర, మినప్పప్పు, ఎండుమిర్చి, ఇంగువ, కరివేపాకు - తాలింపుకు సరిపడేన్ని.

తయారీ విధానం : అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేసుకుని పక్కన పెట్టాలి.. పచ్చిమిర్చి కూడా ముద్దలా చేసి పక్కన పెట్టాలి. ఎండు బఠాణీలను రాత్రే నానబెట్టి కుక్కర్‌లో ఉడికించాలి. పాన్‌లో నూనె వేసి తాలింపు దినుసులన్నీ వేసి వేగిన తర్వాత అల్లంవెల్లుల్లి వేసి పచ్చిమిర్చి ముద్ద, బఠాణీలు వేసి ఓ నిమిషం వేయించాక కొద్దిగా నీళ్ల చిలకరించి మూతపెట్టి కాసేపు మగ్గనివ్వాలి. ఆ తర్వాత వంకాయ ముక్కలు వేసి మూతపెట్టి ఉడికించాలి. ముక్కలు మెత్తబడ్డాక.. చివరగా దనియాలపొడి, కారం, ఉప్పు, కొబ్బరితురుము, కొత్తిమీర తురుమువేసి ఉడికించి దించేయాలి. అంతే ఘుమఘుమలాడే వంకాయ బఠాణీ కర్రీ రెడీ. ఇది చపాతీలోకైనా, రైస్‌లోకైనా ఎంతో బాగుంటుంది.

మలై మసాలా

కావలసిన పదార్థాలు : వంకాయలు - పావుకేజీ, కొత్తిమీర - ఒక కట్ట, నూనె - పావుకప్పు, బిర్యానీ ఆకు - ఒకటి, యాలకులు - నాలుగు, లవంగాలు - నాలుగు, దాల్చినచెక్క - చిన్నముక్క, జీలకర్ర - అర స్పూను, కారం - ఒక స్పూను, వేయించిన జీలకర్రపొడి - ఒక స్పూను, అల్లంవెల్లుల్లి పేస్టు - ఒక స్పూను, దనియాలపొడి: కొద్దిగా, ఉల్లిపాయముక్కలు: కప్పు, జీడిపప్పు: అరకప్పు, పచ్చిమిర్చి: అయిదు, బాదంపప్పు: నాలుగైదు, ఫ్రెష్ క్రీమ్ -అరకప్పు, వెన్న - ఒక స్పూను, ఉప్పు: తగినంత, ఎండుకొబ్బరిపొడి: రెండు చెంచాలు.



తయారీ విధానం: అరగంట ముందు జీడిపప్పు, బాదం గింజల్ని నీళ్లల్లో నానబెట్టుకోవాలి. కాయ విడిపోకుండా వంకాయల్ని నాలుగు ముక్కల్లా కోసి నీళ్లల్లో వేసుకుని ఆ తరువాత రెండు టేబుల్‌స్పూన్ల నూనెలో వేయించుకుని పెట్టుకోవాలి. నానబెట్టుకున్న జీడిపప్పు, బాదం, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, దనియాలపొడి, ఎండుకొబ్బరిపొడి వేసుకుని మెత్తని పేస్టులా గ్రైండ్ చేసుకోవాలి. ఇప్పుడు స్టౌమీద కడాయి పెట్టి మిగిలిన నూనె, వెన్న వేసి బిర్యానీ ఆకు, యాలకులు, లవంగాలు, దాల్చినచెక్క, జీలకర్ర, అల్లంవెల్లుల్లి ముద్ద వేసి వేయించాలి. తరువాత చేసిపెట్టుకున్న మసాలా, జీలకర్రపొడి, కారం, తగినంత ఉప్పు, అరకప్పు నీళ్ల పోసి... వంకాయలు వేయాలి. వంకాయలు ఉడికాక, ఫ్రెష్ క్రీమ్, కొత్తిమీర తరుగు వేసి ఓసారి కలిపి దింపేయాలి.

బిర్యానీ

కావలసిన పదార్థాలు : వంకాయలు - అర కిలో, బాస్మతి రైస్ - రెండు కప్పులు, ధనియాలు - ఒకటిన్నర స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒకటిన్నర స్పూను, నిమ్మరసం - రెండు స్పూన్లు, కొత్తిమీర తరుగు - అరకప్పు, దాల్చిన చెక్క - రెండు ముక్కలు,

తయారీ విధానం : బాస్మతీ బియ్యాన్ని ముందుగానే అరగంట పాటు నానబెట్టాలి. గుత్తి వంకాయ కూర కోసం వంకాయల్ని ఎలా కోసుకుంటారో అలా మధ్యలో నిలువుగా నాలుగు ముక్కలుగా చీరుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. నూనెలో వంకాయలను ఒక్కొక్కటిగా వేసి వేయించాలి. చిన్న మంట మీద వేయిస్తే అవి బాగా వేగుతాయి. అవి రంగు మారేవరకు వేయించాక వాటిని తీసి ఒక ప్లేట్లో పెట్టుకోవాలి. వంకాయలు వేయించాక మిగిలిన నూనెలో సన్నగా తరిగిన ఉల్లిపాయలను వేసి డీప్ ఫ్రై చేయాలి. ఉల్లిపాయలు రంగు మారేదాకా ఉంచి వాటిని కూడా తీసి వేరే గిన్నెలో



వేసుకోవాలి. ఇప్పుడు మ్యారినేట్ చేయడానికి ఒక గిన్నె తీసుకోవాలి. అందులో ముందుగా వేయించిన వంకాయలను వేయాలి. అలాగే కప్పు పెరుగు, కారం, ధనియాలపొడి, జీలకర్ర పొడి, అల్లం వెల్లుల్లి పేస్టు, గరం మసాలా, పసుపు, రుచికి సరిపడా ఉప్పు, నిమ్మరసం, కొత్తిమీర తరుగు, పుదీనా తరుగు, ఉల్లిపాయల తరుగు వేసి కలుపుకోవాలి. ఒక టేబుల్ స్పూన్ నూనె కూడా వేయాలి. అలా 20 నిమిషాల పాటు వదిలేయాలి. మరోపక్క అన్నాన్ని సిద్ధం చేసుకోవాలి. అన్నం వండే గిన్నెలో నీళ్లను వేసి ఉప్పు, నూనె, యాలకులు, బిర్యానీ ఆకులు, దాల్చిన చెక్క, షాజీరా, లవంగాలు వేసి స్టవ్ మీద పెట్టాలి. నీళ్ల మరుగుతున్నప్పుడు ముందుగా నానబెట్టిన బాస్మతి బియ్యాన్ని వేసి 70 శాతం ఉడకనివ్వాలి. ఆ తర్వాత నీటిని వంపేసి ఆ అన్నాన్ని ఒక ప్లేట్లో పొడిపొడిగా వచ్చేలా పెట్టుకోవాలి. ఇప్పుడు బిర్యానీ వండేందుకు మందపాటి బేస్ ఉన్న గిన్నెను తీసుకోవాలి. దాన్ని స్టవ్ మీద పెట్టి ముందుగా మేరినేట్ చేసిన వంకాయల మిశ్రమాన్ని వేసుకోవాలి. ఆ వంకాయలపై కాస్త నీటిని చిలకరించాలి. తర్వాత వండుకున్న అన్నాన్ని పొరలు పొరలుగా వేసుకోవాలి. ఆ పొరలపై ముందుగా వేయించుకున్న ఉల్లిపాయలను కూడా చల్లుకుంటూ ఉండాలి. అలాగే కొత్తిమీర, పుదీనా తరుగును చల్లుతూ ఉండాలి. అలా అయ్యాక పైన మూత పెట్టి పావుగంట చిన్న మంటపై ఉడికించాలి. పావుగంట తర్వాత మూత తీస్తే ఘుమఘుమలాడే వంకాయ బిర్యానీ రెడీ. దీని రుచి అదిరిపోతుంది. ఈ బిర్యానీ పిల్లలు, పెద్దలు అందరికీ నచ్చుతుంది. దీన్ని రైతాతో తింటూ పక్కన ఒక ఉల్లిపాయ పెట్టుకోండి. స్పైసీగా చేసుకుని మధ్య మధ్యలో ఉల్లిపాయ తినడం వల్ల రుచిగా అనిపిస్తుంది.

కశ్మీరీ బైంగన్ మసాలా

కావలసిన పదార్థాలు : గుండ్రటి వంకాయలు: అరకేజీ, ఉల్లిపాయలు: నాలుగు, టొమాటో: ఒకటి, దాల్చినచెక్క: ఒక చిన్న ముక్క, యాలకులు: మూడు, జీలకర్ర: చెంచా, పసుపు: అరచెంచా, కారం: రెండు పెద్ద చెంచాలు, దనియాలపొడి: రెండు చెంచాలు, సోంపు పొడి: రెండు చెంచాలు, చింతపండు గుజ్జు: రెండు టేబుల్‌స్పూన్లు, కొత్తిమీర: కట్ట, నూనె: మూడు టేబుల్‌స్పూన్లు, ఉప్పు: తగినంత.

తయారీ విధానం: కాయ విడిపోకుండా వంకాయల్ని నాలుగు ముక్కల్లా కోసి, నీళ్లల్లో వేసి తరువాత టేబుల్‌స్పూను నూనె వేసి వేయించుకుని తీసుకోవాలి. అదే బాణలిలో చెంచా నూనె వేసి ఉల్లిపాయ ముక్కల్ని వేయించుకుని వాటి వేడి



చల్లారాక మిక్సీలో మెత్తని పేస్టులా గ్రైండ్ చేసుకుని పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో మిగిలిన నూనె వేసి దాల్చినచెక్క, యాలకులు, జీలకర్ర వేయించి పసుపు, కారం, దనియాలపొడి వేసి పావుకప్పు నీళ్ల పోయాలి. రెండు నిమిషాలయ్యాక చేసిపెట్టుకున్న ఉల్లిపాయ పేస్టు, టొమాటో ముక్కలు, చింతపండు గుజ్జు, తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమం చిక్కగా అవుతున్నప్పుడు వంకాయలు, సోంపుపొడి, కొత్తిమీర వేసి బాగా కలిపి అయిదు నిమిషాలయ్యాక దింపేయాలి.

వంకాయ స్పెషల్ వేపుడు

కావాల్సిన పదార్థాలు: వంకాయలు, ఆవాలు, జీలకర్ర, ఎండు మిర్చి, పచ్చి మిర్చి, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, పసుపు, ఉప్పు, ఆయిల్, నెయ్యి, కొత్తి మీర, కరివేపాకు.

తయారీ విధానం: ముందుగా ఒక కడాయి తీసుకుని స్టవ్ వెలిగించి స్టవ్ మీద పెట్టండి. అందులో కొద్దిగా ఆయిల్, కొద్దిగా నెయ్యి వేసి వేడి చేయండి. ఇవి వేడెక్కగానే జీలకర్ర, ఆవాలు వేసి వేయించండి. ఆ తర్వాత ఎండు మిర్చి, పచ్చి మిర్చి, కరివేపాకు వేసి వేగాక.. కట్ చేసిన వంకాయ ముక్కలు కూడా వేసి మెత్తగా అయ్యేంత వరకూ ఉడికించండి. ఇవి దగ్గర పడ్డాక.. దనియాల పొడి, జీలకర్ర పొడి ఉప్పు, కారం, పసుపు వేసి ఓ ఐదు నిమిషాలు వేయించాలి. దించే ముందు కొత్తిమిర తరుగు వేసుకోవాలి. అన్నం, చపాతీ, రోటీ, పుల్క.. దీంతో ఎలా తిన్నా బాగుంటుంది. ■

విద్యుత్ అమరుల స్ఫూర్తితో ఐక్యపోరాటం

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నాడు టీడీపీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై భారాలు మోపిందని చెప్పారు. దానికి వ్యతిరేకంగా పెద్దఉద్యమం సాగిందన్నారు. 2000 సంవత్సరంలో ఇదేరోజు బషీర్‌బాగ్ మరుభూమిగా మారిందని అన్నారు. లాఠీచార్జీ చేశారనీ, భాష్పవాయువు గోళాలను ప్రయోగించారని గుర్తు చేశారు. ఉద్యమకారులు, మహిళలను గుర్రాలతో తొక్కించారని చెప్పారు. సురవరం సుధాకర్‌రెడ్డి, బీవీ రాఘవులు సహా ప్రజలు, పార్టీ కార్యకర్తలు నిర్బంధాలను లెక్కచేయకుండా పోరాటం కొనసాగించారని అన్నారు. ఆ తర్వాత 2004లో జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు ఘోరంగా ఓడిపోయారని చెప్పారు. ఆ పోరాటాన్ని గుణపాఠంగా తీసుకుని పాలకులు ప్రజానుకూల నిర్ణయాలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రాచరిక పోకడలు అనుసరించిందని విమర్శించారు. విద్యుత్ ఉద్యమాన్ని గుణపాఠంగా తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజకంగా పాలన సాగించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వరంగంలోనే విద్యుత్ ఉత్పత్తి చేయాలి : జూలకంటి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు విధానాలు వెనక్కి పోవాలనీ, కరెంటు చార్జీలను పెంచొద్దనీ, ప్రయివేటీకరణ విధానాలను ఆపాలని 2000 సంవత్సరంలో ప్రజా ఉద్యమం జరిగిందని చెప్పారు. ముగ్గురు ప్రాణత్యాగం చేశారని అన్నారు. 24 ఏండ్లుగా ఆ త్యాగాలు మనకు కర్తవ్యాలను గుర్తు చేస్తూనే ఉన్నాయన్నారు. నేడు అవుతున్నా పాలకులు అనుసరిస్తున్న ప్రయివేటీకరణ విధానాల వల్ల విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యాపారంగా మారిందన్నారు. ఇష్టమొచ్చినట్టు ఇతర రాష్ట్రాల నుంచి ఒప్పందం చేసుకుని విద్యుత్‌ను కొనుగోలు చేయడం వల్ల ప్రజలపై భారాలు పడే ప్రమాదముందని చెప్పారు. ప్రపంచబ్యాంకు ఆదేశాలను అమలు చేయొద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో విద్యుత్‌ను ప్రభుత్వరంగంలోనే ఉత్పత్తి చేసుకునేందుకు వనరులున్నాయని వివరించారు. ప్రయివేటు సంస్థల లాభాలు, పాలకుల కమీషన్ల కోసం నిర్ణయాలను తీసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, ప్రజలకు చార్జీలను పెంచకుండా సక్రమంగా కరెంటును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచబ్యాంకు విధానాలను వదులుకోవాలనీ, ప్రయివేటు సంస్థలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. అమరవీరుల స్థూపం వద్ద చెత్తకుప్పలు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థూపం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేసి అమరవీరులను గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీని కోరారు.సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ ప్రజలంతా కలిసి పోరాడినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. విద్యుత్ అమరవీరుల ఆశయాల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఝాన్సీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంఘటిత ఉద్యమాలను నిర్మించాలని చెప్పారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సామ్రాజ్యవాదులకు పాలకులు మోకరిల్లొద్దని కోరారు. అందరికీ ఉచితంగా విద్యుత్‌ను అందించే వనరులు రాష్ట్రంలో ఉన్నాయని చెప్పారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర నాయకులు అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమంలో అమరులై వచ్చే ఏడాది నాటికి 25 ఏండ్లు అవుతాయని చెప్పారు. అమరవీరుల సంస్మరణ సభను పెద్దఎత్తున నిర్వహించాలన్నారు. రాబోయే కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్, జె బాబురావు (సీపీఐ(ఎం)), పల్లా వెంకట్‌రెడ్డి, తక్కళ్లపల్లి శ్రీనివాస్, ఎన్ బాలమల్లేష్, ఈటి నరసింహ, ఛాయాదేవి (సీపీఐ), రమ, అరుణ, ప్రదీప్ (మాస్‌లైన్), గోవర్ధన్, సంధ్య (న్యూడెమోక్రసీ) తదితరులు పాల్గొన్నారు.

పీఎంఎల్‌ఏ కేసులోనూ ఆ సూత్రం వర్తిస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

చేయవచ్చు' అని జస్టిస్ గవాయ్ తన తీర్పులో పేర్కొన్నారు. 'వ్యక్తిగత స్వేచ్ఛ అనేది ఎప్పుడూ నిబంధనే. అది లేకపోవడం ఓ మినహాయింపు' అని బెంచ్ అభిప్రాయపడింది. మనీ లాండరింగ్ కేసులో నిందితుల బెయిల్‌కు సంబంధించి చట్టంలోని సెక్షన్ 45 రెండు షరతులు విధించిందని, అయితే సూత్రాన్ని మాత్రం తిరిగి రాయలేదని గుర్తు చేసింది. నిందితుడైన ప్రేమ్ ప్రకాష్‌కు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది.

జహీరాబాద్‌కు ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ

(మొదటిపేజీ తరువాయి)

కింద ఫేజ్-1లో దేశ వ్యాప్తంగా పది రాష్ట్రాల్లో 12 ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీస్ అభివృద్ధికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఫేజ్-1లో హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రీయల్ కారిడార్‌లో జహీరాబాద్ నోడ్‌లో 3,245 ఎకరాల్లో రూ.2,361 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. ఈ నోడ్‌లో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. 1.74 లక్షల మందికి ఉపాధి లభించనుంది. ఈ నోడ్‌లో ఆటోమొబైల్, ఎలక్ట్రికల్ వస్తువులు, ఫుడ్ ప్రాసెసింగ్, మెషినరీ, మెటల్స్, నాన్-మెటాలిక్ తదితర పరిశ్రమలు పెట్టనున్నారు. తెలంగాణ-కర్నాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటయ్యే ఈ పారిశ్రామిక నోడ్‌లో తెలంగాణతో పాటు కర్నాటకలోనూ పారిశ్రామికాభివృద్ధి మరింత వేగం కానుందని కేంద్రం వెల్లడించింది. సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, ఝరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఈ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ నిర్మాణం జరగనుంది. మొత్తం రెండు దశల్లో దాదాపు 12,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ నోడ్ విస్తరించనుంది. ఎన్ఐసీడీఐటీ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా 3,245 ఎకరాల్లో మొదటి దశలో పరిశ్రమలు పెట్టనున్నారు. ఈ ఇండస్ట్రీయల్ నోడ్ పూణే-మచిలీపట్నం జాతీయ రహదారికి (ఎన్ హెచ్-65) 2 కిలో మీటర్ల దూరంలో ఉండనుంది. దీంతో పాటుగా నిజాంపేట్-బీదర్ రాష్ట్ర రహదారి (ఎస్ హెచ్-16), జహీరాబాద్-బీదర్ రాష్ట్ర రహదారి (ఎస్ హెచ్-14) సమీపంలోనే ఉన్నాయి. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుకు 65 కిలో మీటర్లు, ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డుకు 10 కిలో మీటర్ల దూరంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగనుంది. కీలకమైన గ్యాస్ ట్యాప్ ఆఫ్ పాయింట్ (పెట్రోలియం ఉత్పత్తుల మైన్ పైప్‌లైన్) కూడా జహీరాబాద్-బీదర్ మధ్యలో.. ప్రతిపాదిత ప్రాజెక్టుకు 30 కిలో మీటర్ల దూరంలో ఉండనుంది. దీనికి సంబంధించిన పర్యావరణ అనుమతులన్నీ అటవీ పర్యావరణ శాఖ ఇప్పటికే మంజూరు చేసింది.

10 సిటీల్లో 31 ఎఫ్ఎం ఛానళ్లు

ప్రయివేట్ ఎఫ్ఎం థర్డ్ ఫేజ్ పాలసీలో భాగంగా తెలంగాణలోని 10 సిటీల్లో 31 ప్రయివేట్ ఎఫ్ఎంలకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. తెలంగాణలో ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండ, రామగుండం, సూర్యాపేట్ లో మూడు ఛానెల్స్ చొప్పున, నిజామాబాద్‌లో నాలుగు ఎఫ్ఎం ఛానల్స్ వేలం కోసం ఆమోదించబడ్డాయి.

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఒక సమగ్ర చట్టం తేవాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్ డిమాండ్ చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలందరికీ ఉచితంగా తొమ్మిది రకాల సరుకులను ఇవ్వాలని కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాల్లో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో అనేక మార్పులొస్తున్నాయనీ, కొద్ది మంది చేతుల్లో ఎక్కువ భూమి కేంద్రీకృతం అవుతున్నదని వివరించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ కూలీలు పనిదినాలను కోల్పోతున్నారని చెప్పారు. యాంత్రీకరణ పెరగడంతో కూలీలు అనివార్యంగా ఇతర పనులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ కార్మికులకు రక్షణ కోసం ఒక సమగ్ర చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఆ చట్టాన్ని సమగ్రంగా అమలు చేసేందుకు కేంద్ర బడ్జెట్‌లో ఏటా రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మాట్లాడు తూ..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల చొప్పున ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో దళిత బంధు పథకాన్ని అమలు చేయాలనీ, ప్రతి దళితునికీ ఎకరం భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇండ్ల స్థలాలిచ్చి నిర్మాణం కోసం రూ.5 లక్షలు కేటాయించాలని కోరారు. పేదల స్వాధీనంలో ఉన్న ఇండ్ల స్థలాల ను వారికే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రుణమాఫీ అందని రైతులకు తక్షణమే న్యాయం చేయాలనీ, ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అయ్యేలా చూడాలని కోరారు.

ప్రభుత్వోద్యోగులపై 'యూపీఎస్' వల

(మొదటిపేజీ తరువాయి)

చెందిన ఓ సీనియర్ నేత అంగీకరించారు. ఏకీకృత పెన్షన్ పథకం వారిని శాంతపరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఏడాది నాలుగు రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. హర్యానా, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలకు ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించారు. మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాలకు సంబంధించి షెడ్యూల్ వెలువడాల్సి ఉంది. ఈ నాలుగు రాష్ట్రాల్లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి పోస్టల్ బ్యాలెట్లు బాగానే పడ్డాయి. కానీ ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో అవి బాగా తగ్గిపోయాయి. ప్రభుత్వోద్యోగులు బీజేపీకి దూరమవుతున్నారని దీనిని బట్టి అర్థమవుతోంది. సీనియర్ సిటిజన్లు, వికలాంగులు కూడా పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకుంటారు కానీ ప్రభుత్వోద్యోగులే ఎక్కువ మంది ఉంటారు. ఎన్నికల విధుల్లో ఉండే వారు లేదా అత్యవసర సేవల్లో నిమగ్నమైన వారు లేదా ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించే వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుంటారు. రక్షణ దళాల వారు కూడా పోస్టల్ ఓట్లే వేస్తారు.

హర్యానాలో...

2019 ఎన్నికల్లో బీజేపీ హర్యానాలో క్లీన్‌స్వీప్ చేసింది. రాష్ట్రంలోని మొత్తం 10 లోక్‌సభ స్థానాలనూ గెలుచుకుంది. ఆ రాష్ట్రంలో మొత్తం 53,689 పోస్టల్ బ్యాలెట్లు పోల్ కాగా వాటిలో బీజేపీకి 74 శాతం వచ్చాయి. కాంగ్రెస్‌కు వచ్చింది 16 శాతం మాత్రమే. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు చెరో ఐదు లోక్‌సభ స్థానాలు వచ్చాయి. మొత్తం 51,237 పోస్టల్ బ్యాలెట్లు పోల్ కాగా బీజేపీకి 44.26 శాతం, కాంగ్రెస్‌కు 48.49 శాతం ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్‌కు మూడు రెట్లు అదనంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పడ్డాయి.

జమ్మూకాశ్మీర్‌లో...

జమ్మూకాశ్మీర్ విషయానికి వస్తే 2019 ఎన్నికల్లో మొత్తం 53,737 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పడగా వాటిలో బీజేపీకి 69 శాతం, కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి 16 శాతం ఓట్లు వచ్చాయి. ఇటీవలి ఎన్నికల్లో 42,867 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. వీటిలో కాంగ్రెస్-ఎన్సీ కూటమికి 38.64 శాతం, బీజేపీకి 33.26 శాతం ఓట్లు వచ్చాయి.

మహారాష్ట్రలో...

మహారాష్ట్రలో బీజేపీ-అవిభక్త శివసేన కూటమి 2019 ఎన్నికల్లో పోలైన 2.15 లక్షల పోస్టల్ బ్యాలెట్లలో 54.8 శాతం ఓట్లు సంపాదించింది. కాంగ్రెస్, అవిభక్త ఎన్సీపీ కూటమికి 30.15 శాతం పోస్టల్ బ్యాలెట్లు మాత్రమే వచ్చాయి. అయితే ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో 2.09 లక్షల పోస్టల్ బ్యాలెట్లు పోల్ కాగా ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) అధికార మహాయుతి కూటమిపై పైచేయి సాధించింది. శివసేన, ఎన్సీపీ వర్గాలతో కలిసి పోటీ చేసిన బీజేపీ 39 శాతం పోస్టల్ బ్యాలెట్లు పొందగా కాంగ్రెస్, శివసేన (ఠాక్రే), ఎన్సీపీ (శరద్ పవార్) కూటమి 43.72 శాతం ఓట్లు సంపాదించింది.

జార్ఖండ్‌లో...

జార్ఖండ్‌లో బీజేపీ, దాని మిత్రపక్షమైన ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఏజేఎస్‌యూ) కలిసి 2019 ఎన్నికల్లో 57 శాతం పోస్టల్ బ్యాలెట్లు పొందాయి. కాంగ్రెస్ కూటమి 32.49 శాతం ఓట్లు రాబట్టింది. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి 47 శాతం, బీజేపీ కూటమి 42 శాతం ఓట్లు పొందాయి.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఊరట

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఎంఎల్ఆర్ఐటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కాలేజీలకు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. చిన్న దామెర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలపై ఏడు రోజుల వరకు స్టే విధించింది. సంబంధిత డాక్యుమెంట్లతో ఏడు రోజుల్లోగా తహసీల్దార్‌ను కలిసి వివరణ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. వివరణ తర్వాత చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని తహసీల్దార్‌కు సూచించింది. ఈ ఏడు రోజుల వరకు కూల్చివేత సహా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని చెప్పింది. కాగా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దుండిగల్‌లో ఎమ్మెల్యేకు చెందిన ఇంజినీరింగ్ కాలేజీలకు హైడ్రా బుధవారం నోటీసులు ఇవ్వడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్ వేశారు. భూమిని సర్వే చేయకుండా గండిమైసమ్మ తహసీల్దార్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని మర్రి రాజశేఖర్ రెడ్డి తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. అయితే విద్యార్థుల అకాడమిక్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల భవనాలు, నిర్మాణాలను కూల్చివేయడం లేదని, సెలవుల్లో మాత్రమే చర్యలు తీసుకుంటామని హైడ్రా చేసిన ప్రకటనను న్యాయవాదులు న్యాయస్థానం దృష్టికి తెచ్చారు.

దుండిగల్ పరిధిలో ఉన్న చిన్న దామెర చెరువు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఎంఎల్ఆర్ఐటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కాలేజీలను అక్రమంగా నిర్మించారని రెవెన్యూ శాఖ ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో కట్టారంటూ ఫిర్యాదులు రావడంతో అధికారులు నోటీసులు పంపించారు. దీనిపై ఏడ్రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. చిన్న దామెర చెరువుకు చెందిన 8 ఎకరాల 24 గుంటల భూమి ఆక్రమణకు గురైందనీ, సర్వే నెంబర్లు 489, 485, 458, 484, 492, 489 భూముల్లో భవనాలు, షెడ్స్, వాహనాల పార్కింగ్ చేపట్టారని, రోడ్ల నిర్మాణం కూడా చేపట్టారంటూ రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. కాలేజీలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని, లేని పక్షంలో తగిన చర్యలు తప్పవంటూ 'హైడ్రా' హెచ్చరించింది. దామెర చెరువులో నిర్మించిన మర్రి రాజశేఖర్‌రెడ్డి కాలేజీలను ఇటీవల హైడ్రా బృందం పరిశీలించింది. వాటిని అక్రమంగా నిర్మించారంటూ నిర్ధారణకు రావడంతో ఈ నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో హైడ్రా కూల్చివేతలను ఆపాలంటూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. చిన్న దామెర చెరువులోని బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలను ఏడ్రోజుల్లో తొలగించాలని నోటీసులు ఇచ్చారని, హైడ్రా ఎలాంటి చట్టబద్ధత లేని ఏజెన్సీ అని, కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా సృష్టించబడ్డ సంస్థ మాత్రమేనని మర్రి రాజశేఖర్‌రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. ఉదయం 6 గంటల సమయంలో నిర్మాణాలు కూల్చివేయడం ఏంటని పిటిషనర్ ప్రశ్నించారు. అయితే గతంలో చిన్న దామెర చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన కొన్ని భవనాలను మున్సిపల్ అధికారులు ఇప్పటికే కూల్చివేశారు.

నా కుటుంబం కబ్జా చేసినా కూల్చేయిస్తా..

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించారు. చెరువులు, కుంటల్లో నిర్మాణాలకు అనుమతిచ్చిన అధికారులపై విచారణ చేయనున్నట్టు తెలిపారు. చెరువుల ఆక్రమణలపై నిజనిర్ధారణ కమిటీ వేస్తామని వెల్లడించారు. హరీశ్‌రావు ఒప్పుకుంటే ఆయన నేతృత్వంలోనే కమిటీ వేస్తామని ఎద్దేవా చేశారు. 30 ఏండ్ల క్రితం నిర్మించిన కట్టడాలైనా హైడ్రా చర్యలు తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. కవితకు బెయిల్ ఇవ్వడాన్ని తప్పుపట్టట్లేదనీ, ఐతే ఐదు నెలల్లో బెయిల్ రావడంపై అనేక సందేహాలున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. "మనీశ్ సిసోడియాకు బెయిల్ రావడానికి 15 నెలలు పట్టింది. కేజ్రీవాల్ సంగతేంటి? లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేసింది. ఎన్నికలకు, కవిత బెయిల్‌కు సంబంధముందన్న ప్రచారం జరుగుతోంది" అని సీఎం ఆరోపించారు. ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేశామనీ, మాఫీ కానివారి జాబితాను కేటీఆర్, హరీశ్‌రావు ఇవ్వాలని కోరారు. ఎవరికైనా రుణమాఫీ కాకుంటే నిబంధనల ప్రకారం మాఫీ చేస్తామని తెలిపారు.

నవచిత్రం



కశ్వి, రామ్ కార్తీక్

కలర్‌ఫుల్‌గా ఎన్నెన్నో.. సాంగ్

యువ కథానాయకుడు రామ్ కార్తీక్, కశ్వి జంటగా రూపొందుతున్న చిత్రం 'వీక్షణం'. పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై మనోజ్ పల్లేటి దర్శకత్వంలో పి.పద్మనాభ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.
రీసెంట్‌గా విడుదలైన ఈ సినిమా ఫస్ట్‌లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి 'ఎన్నెన్నో...' అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రేయసి ప్రేమలో మునిగిన ప్రేమికుడి మనసు ఎలా ఉంటుందనే విషయాన్ని చెప్పేలా ఈ సాంగ్ ఉంది. సమర్థ్ గొల్లపూడి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ చిత్రంలోని ఈ పాటను రెహ్మాన్ రాయగా, ప్రముఖ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. యూత్‌కు కనెక్ట్ అయ్యేలా సాంగ్ కలర్‌ఫుల్‌గా ఉంది.
ప్రస్తుతం సినిమా చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఫస్ట్ కాపీ కూడా సిద్ధమైంది. సాయిరామ్ ఉదయ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్‌ను అందిస్తామని మేకర్స్ తెలియజేశారు. ఈ చిత్రానికి జెస్విన్ ప్రభు ఎడిటింగ్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

నయా రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్



త్రిగుణ్, మేఘా చౌదరి

త్రిగుణ్, మేఘా చౌదరి హీరో, హీరోయిన్లుగా రూపొందుతున్న యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ 'జిగేల్'. మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డా. వై. జగన్ మోహన్, నాగార్జున అల్లం నిర్మిస్తున్నారు.
తాజాగా ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేశారు. త్రిగుణ్ కీ సెట్‌ని పట్టుకొని ఇంటెన్స్‌గా చూస్తున్న ఫస్ట్‌లుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్‌లో సినిమాని విడుదల చేయబోతున్నట్లు నిర్మాతలు తెలిపారు.
షాయాజీ షిండే, పోసాని కృష్ణమురళి, రఘు బాబు, పృథ్వీ రాజ్, మధు నందన్, ముక్కు అవినాశ్, మేక రామకృష్ణ, నళిని, జయవాణి, అశోక్, గడ్డం నవీన్, చందన తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి స్టోరీ - స్క్రీన్ ప్లే: నాగార్జున అల్లం, డిఓపీ :వాసు, డైలాగ్స్: రమేశ్ చెప్పాల, నాగార్జున అల్లం, మ్యూజిక్ : ఆనంద్ మంత్ర, ఎడిటింగ్ : కోటగిరి వెంకటేశ్వరరావు, డ్యాన్స్ : చంద్ర కిరణ్, ఫైట్స్ : డ్రాగన్ ప్రకాష్, మల్లి.

రచయిత నడిమింటి నరసింగరావు కన్నుమూత



నడిమింటి నరసింగరావు

ప్రముఖ రచయిత నడిమింటి నరసింగరావు (72) ఇకలేరు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం కన్ను మూశారు. 'పాతబస్తీ, ఊరికి మొనగాడు, కుచ్చి కుచ్చి కూనమ్మ, గులాబీ, అనగనగా ఒక రోజు' వంటి సినిమాలకు డైలాగ్స్ రాశారు. 'బొమ్మలాట' నాటకం ద్వారా గుర్తింపు తెచ్చుకున్న ఆయన దూరదర్శన్‌లో 'తెనాలి రామకృష్ణ', ఈటీవీలో ప్రసారమైన 'వండర్ బాయ్, లేడీ డిటెక్టివ్, అంతరంగాలు' వంటి విశేష ఆదరణ పొందిన సీరియల్స్‌కి మాటలు అందించారు. నడిమింటి నరసింగ రావుకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కథ



త్రికోటి

బ్లాక్‌బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో ఆకట్టుకున్న దేవ్‌గిల్ హీరోగా 'అహో! విక్రమార్క' చిత్రంలో నటించారు. రాజమౌళి వద్ద కో డైరెక్టర్‌గా పని చేసిన పేట త్రికోటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. దేవ్ గిల్ ప్రొడక్షన్స్ మీద నిర్మించిన ఈ చిత్రం ఈనెల 30న విడుదల కానుంది.
ఈ నేపథ్యంలో దర్శకుడు త్రికోటి మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- నేను మగధీరకు కో డైరెక్టర్‌గా పని చేశాను. ఆ టైంలోనే దేవ్‌గిల్‌తో పరిచయం ఏర్పడింది. హీరోగా ఓ సినిమా చేయాలని దేవ్‌గిల్ ఎప్పుడూ అంటూ ఉండేవారు. 'ఆర్ఆర్ఆర్' కోసం పని చేస్తున్న టైంలో దేవ్‌గిల్ ఈ సినిమా ప్రపోజల్ తీసుకొచ్చారు.
- దేవ్‌గిల్‌కు విలన్ ఇమేజ్ ఉంది. అలాంటి ఇమేజ్ ఉన్న వ్యక్తిని హీరోగా తెరపైకి తీసుకురావాలంటే ఎలాంటి జోనర్ చేయాలని చాలా అనుకున్నాం. చివరకు ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రతో కథను నడిపిస్తే బాగుంటుందని ఈ సినిమా చేశాం. విజయేంద్ర ప్రసాద్ వద్ద పని చేసిన వర్మ ఈ కథను అద్భుతంగా రాశారు. దేవ్‌గిల్ కొన్ని ఇన్‌పుట్స్ కూడా ఇచ్చారు. ఓ విలన్ హీరోగా మారితే ఎలా ఉంటుంది అనేది కథ. ఇందులో మదర్ సెంటిమెంట్ కూడా ఉంటుంది. యాక్షన్ ఎపిసోడ్స్ అద్భుతంగా వచ్చాయి. రియల్ సతీష్ ఫైట్స్ బాగా కంపోజ్ చేశారు. సంగీత దర్శకుడు రవి బస్రూర్ అదిరిపోయే ఆర్ఆర్ ఇచ్చారు.
- హీరోయిన్ చిత్రాశుక్లా లెక్చరర్ పాత్రలో కనిపిస్తారు. ఈమె పాత్ర సినిమాలో చాలా కీలకంగా ఉంటుంది. నేను చేసిన 'దిక్కులు చూడకు రామయ్య' బాగా ఆడింది. 'జువ్వా' అంతగా ఆకట్టుకోలేదు. ఇది నాకు మూడో సినిమా. దీంతో ఎలాంటి ఫలితం వస్తుందో చూడాలి.

అందరికీ కనెక్ట్ అయ్యే దీక్ష



కిరణ్, ఆర్.కె.గౌడ్, అక్సాఖాన్

ఆర్.కె. ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'దీక్ష'. పినిశెట్టి అశోక్ కుమార్, మదాడి కృష్ణారెడ్డి నిర్మాతలు. కిరణ్‌కుమార్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్నారు.
తాజాగా జరిగిన కార్యక్రమంలో ఈ చిత్ర ప్రోగ్రెస్‌ను దర్శక, నిర్మాత ఆర్.కె.గౌడ్ మీడియాకి తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మా సినిమా చిత్రీకరణ పూర్తయింది. గ్రాఫిక్ వర్క్, ఇతర పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీక్ష ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్‌తో మూవీని తెరకెక్కించాం. ఈ పాయింట్ ప్రతి ఒక్క ప్రేక్షకుడికీ కనెక్ట్ అవుతుంది. ఎందుకంటే మన లైఫ్‌లో కూడా ఏదో ఒకటి సాధించాలనే తపనతోనే ఉంటాం. ఈ మూవీలో హీరో కిరణ్ నటన ఆకట్టుకుంటుంది. భీముడి గెటప్‌లో ఆయన చెప్పిన నాన్‌స్టాప్ డైలాగ్ హైలైట్ అవుతుంది. ఆయనకు హీరోగా మంచి పేరు తెచ్చే చిత్రమిది. మంచి మ్యూజిక్, పాటలతో మా మూవీ ఆకట్టుకుంటుంది. మా ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ మంచి సపోర్ట్ చేస్తున్నారు. ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన తర్వాత మహిళా కబడ్డీ సినిమాను లాంచ్ చేస్తాం' అని అన్నారు.
'ఈ మూవీతో పాటు మహిళా కబడ్డీలోనూ నటించే అవకాశం ఇచ్చిన ఆర్కే గౌడ్‌కి థ్యాంక్స్. ఈ సినిమాను అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కించారు' అని హీరో కిరణ్ చెప్పారు.
నటి అక్సాఖాన్ మాట్లాడుతూ,'ఇందులో ఓ మంచి పాత్ర చేశాను. ఈ పాత్ర నాకు మంచి పేరుతోపాటు మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలను తీసుకొస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.
ఇందులో నటించిన అనూష, తులసి తదితరులు చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో 'కావేరి' చిత్ర నిర్మాత షేక్ అల్లాబక్షు, కావేరి చిత్రబృందం పాల్గొని 'దీక్ష' సినిమా టీమ్‌కు బెస్ట్ విషెస్ అందజేశారు.

ప్రపంచ బ్యాంకు స్వభావం ప్రజలకు వ్యతిరేకం

- ప్రభుత్వం జరిపిన చర్చల వివరాల్ని ప్రజల ముందుంచాలి
- బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య
- రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ పోరాట వీరులకు సీపీఐ(ఎం) నివాళులు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/విలేకరులు

ప్రపంచ బ్యాంకుతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు, ఒప్పందాల వివరాల్ని ప్రజల ముందు పెట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట వీరుల్ని స్మరిస్తూ రామకృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ బ్యాంకుకు ఒక ప్రయోగశాలగా ఆనాటి ప్రభుత్వం ఉంచి, ప్రయివేటీకరణ విధానాలకు బాటలు వేసిందన్నారు. అనేక ఒప్పందాలు, షరతులకు అంగీకరించిందని, అందులో భాగంగానే విద్యుత్ రంగంలో చేసిన మార్పులు వేగంగా విద్యుత్ చార్జీలు పెంచడానికి దారి తీశాయని తెలిపారు. ఆ చార్జీలకు వ్యతిరేకంగా అప్పట్లో వామపక్షాల ఐక్య ఉద్యమంలో అప్పటి విపక్షాలు సైతం కలిసి పోరాడాయని గుర్తు చేశారు. వేలాది మంది ఉద్యమకారులు హైదరాబాద్ తరలిరావడంతో అప్పటి ప్రభుత్వం పోలీస్ కాల్పులకు పాల్పడటంతో రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి అమరులయ్యారని తెలిపారు. అమరుల్ని స్మరించుకోవడం అంటే ఆనవాయితీ కోసం కాదని వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ మరిన్ని పోరాట ఆశయాలకు అంకితం కావడమేనని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రుల బృందం అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచ బ్యాంకు అధ్యక్షునితో చర్చలు జరిపిందన్నారు. ప్రపంచ బ్యాంకుతో జరిపిన చర్చల వివరాల్ని ఇప్పటివరకు బహిర్గతం చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా ఏం చర్చలు జరిపారో..? ఎలాంటి షరతులు విధించారో..? పూర్తి వివరాలు, ఒప్పందాలను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడిందని చెప్పారని గుర్తు చేశారు. అదే నిజమైతే ప్రపంచ బ్యాంకుతో జరిపిన చర్చల్ని కూడా ప్రజల ముందు పెట్టి ప్రజాస్వామ్య పారదర్శకతను చాటుకోవాలని డిమాండ్ చేశారు. బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట ఫలితంగానే ఆ తర్వాత ఏర్పడిన ప్రభుత్వాలు ఉచిత విద్యుత్, సబ్సిడీ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలో ఉన్న విద్యుత్ రంగాన్ని లాగేసుకుని సంస్కరణలు తీసుకువస్తుందని తెలిపారు. జీఎస్టీతో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి మీద దెబ్బ కొట్టిందన్నారు. పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత సీపీఐ(ఎం)పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల పార్టీ కార్యదర్శులు గొల్లపల్లి జయరాజు, ఎ.మల్లేశం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, అతిమేల మాణిక్, జి.సాయిలు, నర్సమ్మ, బాలమణి, బసవరాజ్, మహేందర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్‌జోన్ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. పాతబస్తీలో విద్యుత్ బిల్లుల నిర్వహణను అదానీ కంపెనీకి ఇవ్వాలని ప్రభుత్వం చూస్తోందని, దాన్ని సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తున్నదని అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. వనపర్తి జిల్లాలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్తు అమరవీరులైన రామకృష్ణ ,విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి పూలు వేసి నివాళులు అర్పించారు. అమలవీరుల ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్‌లో విద్యుత్ ఉద్యమంలో అమరులైన పోరాట వీరులకు ఘనంగా నివాళులర్పించారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలో సత్తెనపల్లి రామకృష్ణ స్థూపం వద్ద సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సీపీఐ(ఎం) నేతలు నివాళులర్పించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో నేలకొరిగిన బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ చిత్రపటాలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. నాటి విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతోపాటు విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేస్తూ ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సుందరయ్య భవన్‌లో విద్యుత్ అమరవీరుల వర్ధంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించి జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మాట్లాడారు. ఆదిలాబాద్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ విద్యుత్ అమర వీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సెప్టెంబర్ 21 నుంచి 'ఎస్ఏ-1' పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చేనెల 21 నుంచి పదో తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎస్ఏ-1) పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అదేనెల 28 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. పాఠశాల విద్యాశాఖ అకడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ) అధికారులు ప్రశ్నాపత్రాల రూపకల్పనలో ఉన్నారు. జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు (డీసీఈబీ) పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నది. ఈనెల 30 వరకు సిలబస్‌ను పూర్తి చేయాలని డీఈవోలు, ఆర్జేడీలకు విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది.

అక్టోబర్ రెండు నుంచి 14 వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలకు దసరా సెలవులుంటాయి.

ఆటలు

ఐసీసీపై జై షా మార్క్?

జై షా.. ఐసీసీ (అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్) చైర్మన్‌గా ఎన్నికైన అత్యంత పిన్న వయస్కుడు. అతి తక్కువ సమయంలోనే ప్రపంచ క్రికెట్‌లో అందరి దష్టిని ఆకర్షించిన కేంద్ర మంత్రి అమిత్ షా తనయుడు ఇక నుంచి ఐసీసీలో తన మార్క్ చూపించేందుకు దృష్టి పెట్టే అవకాశం కనిపిస్తోంది. భారత క్రికెట్‌లో ప్రత్యర్థి వర్గం లేకుండా బీసీసీఐని గుప్పిట పట్టిన జై షాకు ఐసీసీలో కాస్త భిన్నమైన పరిస్థితులు ఎదురు కానున్నా.. ప్రధానంగా మూడు మార్పులపై జై షా ఫోకస్ చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ 1 నుంచి జై షా ఐసీసీ పీఠం ఎక్కనున్నారు.

నవతెలంగాణ క్రీడావిభాగం

- మూడు ప్రధాన మార్పులపై జై షా దృష్టి
- భారత క్రికెట్‌కు మేలు కలిగే అవకాశం



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ వేదిక మార్పు :
2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. ఆర్థికంగా చితికిపోయిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణతో కొన్ని కాసులు వెనకేసుకునే ఆలోచనలో ఉంది. శ్రీలంక క్రికెట్ జట్టు ప్రయాణిస్తున్న బస్సుపై లాహోర్‌లో ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌లో పర్యటించేందుకు ప్రపంచ క్రికెట్ జట్లు పునరాలోచన చేస్తున్నాయి. ఇటీవల కొన్ని జట్లు అక్కడ పర్యటించినా.. టీమ్ ఇండియా పాక్ గడ్డపై ఆడేందుకు ఏమాత్రం సుముఖంగా లేదు. గతంలో జై షా సైతం భారత జట్టు పాక్‌లో ఆడబోదని స్పష్టం చేశాడు. మరోవైపు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సొంతగడ్డపై ఐసీసీ ఈవెంట్ నిర్వహణపై పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో ఐసీసీ చైర్మన్‌గా జై షా పగ్గాలు చేపట్టనుండటంతో ఈ విషయంలో ఓ స్పష్టత రానుంది. చాంపియన్స్ ట్రోఫీ వేదిక కచ్చితంగా మారే అవకాశం ఉంది. యుఏఈ లేదా ఏదైనా ఇతర ప్రత్యామ్నాయ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

డబ్ల్యూటీసీ ఫైనల్ వేదిక సైతం! :
టెస్టు క్రికెట్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌ను తీసుకొచ్చింది. 2021, 2023లలో ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్స్ జరిగాయి. ఈ రెండు ఫైనల్స్‌కు ఇంగ్లాండ్ వేదికగా నిలిచింది. ఈ రెండు ఫైనల్స్‌లోనూ పోటీపడిన టీమ్ ఇండియా రెండు సార్లు సైతం రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఇంగ్లాండ్ పరిస్థితులకు పోలిన స్వదేశీ పరిస్థితులు కలిగిన న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలు భారత్‌పై విజయాలు సాధించి ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ విజేతలుగా నిలిచాయి. గతంలో ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌లను సైతం ఇంగ్లాండ్ వేదికగానే నిర్వహించారు. భారత క్రికెట్‌లో జగన్‌మోహన్ దాల్మియా ఐసీసీపై పట్టు సాధించిన తర్వాత వరల్డ్ కప్ వేదికలు మారాయి. ఇప్పుడు అదే ట్రెండ్‌ను జై షా కొనసాగించే అవకాశం ఉంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ వేదికను ఇంగ్లాండ్ నుంచి తరలించే అవకాశం ఉంది. భారత్ 2025 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకుంటే కచ్చితంగా బీసీసీఐ ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పవచ్చు.

మహిళా క్రికెట్‌కు జోష్ :
రాజకీయ పరంగా విమర్శలను పక్కనపెడితే.. బీసీసీఐ కార్యదర్శిగా జై షా మహిళల క్రికెట్ అభివద్ధికి తన వంతు కషి చేశాడు. సౌరవ్ గంగూలీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)ను ప్రవేశపెట్టడంతో పాటు భారత క్రికెట్‌లో పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు మ్యాచ్ ఫీజులు అందించారు. భారత మహిళల క్రికెట్‌లో ఇదో గుణాత్మక ముందడుగు. ఐసీసీ చైర్మన్‌గా జై షా మహిళల క్రికెట్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టే అవకాశం లేకపోలేదు. ఐసీసీ ఈవెంట్లలోనైనా మహిళా క్రికెటర్లకు మెన్స్ క్రికెటర్లతో సమానంగా మ్యాచ్ ఫీజులు, ప్రైజ్‌మనీ అందించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మెన్స్ క్రికెట్ ఇప్పటికే బాగా వద్ధి చెందింది. మహిళల క్రికెట్‌ను కమర్షియల్‌గా లాభదాయంగా మార్చేందుకు జై షా తనదైన ప్రణాళికలు అమలు చేస్తాడనే అంచనాలు క్రికెట్ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

ముగిసిన పోరాటం



తొలి రౌండ్లోనే షట్లర్ల పరాజయం
కొరియా ఓపెన్ సూపర్ 500

సియోల్ (దక్షిణ కొరియా): 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పతకం లేకుండా తిరిగొచ్చి స్టార్ షట్లర్లు నిరాశపరచగా.. వర్థమాన షట్లర్లు సైతం అదే బాటలో నడుస్తున్నారు. కొరియా ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో తొలి రౌండ్‌లోనే టీమ్ ఇండియా ఆశలు ఆవిరయ్యాయి. భారత షట్లర్లు అందరూ తొలి రౌండ్ మ్యాచ్‌లోనే పరాజయం పాలవగా భారత పోరాటం బుధవారంతో ముగిసింది. మహిళల సింగిల్స్‌లో అష్మిత చాలిహ, మాళవిక బాన్సోద్, ఆకర్షి కశ్యప్‌లు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. వరల్డ్ నం.53 అష్మిత చాలిహ కనీస పోరాటం చేయలేదు. వరల్డ్ నం.17 పొర్నపవీ చోచువాంగ్ చేతిలో 8-21, 13-21తో వరుస గేముల్లో చేతులెత్తేసింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో అష్మిత ఏమాత్రం పోటీతత్వం చూపించలేదు. మరో మ్యాచ్‌లో ఆకర్షి కశ్యప్ 15-21, 15-21తో వరుస గేముల్లో డెన్మార్క్ షట్లర్ లినె క్రిస్టోఫర్సెన్ చేతిలో పరాజయం పాలైంది. వరల్డ్ నం.41 మాళవిక బాన్సోద్ మూడు గేముల ఉత్కంఠ మ్యాచ్‌లో పోరాడి ఓడింది. వరల్డ్‌నం.18 డెన్మార్క్ షట్లర్ చేతిలో 21-18, 15-21, 17-21తో గట్టి పోటీ ఇచ్చినా ఓటమి తప్పలేదు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆయుశ్ రాజ్ గుప్తా, శతి 7-21, 12-21తో కొరియా జోడీ చేతిలో ఓటమి చెందింది. భారత స్టార్ షట్లర్లు సాత్విక్, చిరాగ్ జోడీ సహా పి.వి సింధు, లక్ష్యసేన్‌లు ఒలింపిక్స్ అనంతరం విరామం తీసుకున్నారు. కొరియా ఓపెన్ బరిలో నిలువలేదు. యువ షట్లర్లు పోటీలో నిలిచినా ఎవరూ తొలి రౌండ్ దాటి ముందంజ వేయలేకపోయారు.

లక్నో మెంటార్‌గా జహీర్ ఖాన్

భారత పేస్ వెటరన్ కొత్త ఇన్నింగ్స్



కోల్‌కత : భారత పేస్ బౌలింగ్ దిగ్గజం జహీర్ ఖాన్ 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో కొత్త ఫ్రాంచైజీకి కొత్త బాధ్యతలతో మారనున్నాడు. ముంబయి ఇండియన్స్‌కు సహాయక సిబ్బందిగా కొనసాగిన జహీర్ ఖాన్.. రానున్న సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) మెంటార్ కమ్ బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఈ మేరకు లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయెంకా కోల్‌కతలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 'లక్నో సూపర్‌జెయింట్స్ అతి తక్కువ సమయంలోనే రెండు సార్లు ఐపీఎల్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. ఈ జట్టుకు నేను బౌలింగ్ కోచ్‌గానూ కొనసాగుతాను. ఈ ప్రయాణం నాకు కొత్తగా ఉండనుంది. లక్నో సిటీలో ఎన్నో మ్యాచుల ఆడిన అనుభవం, ఇక్కడ గడిపిన అనుభూతులు ఉన్నాయి. వీలైనంత త్వరగా లక్నోకు చేరుకుని ఈ ప్రయాణం ప్రారంభిస్తాను' అని జహీర్ ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు. 45 ఏండ్ల పేస్ దిగ్గజం భారత్‌కు 92 టెస్టుల్లో, 200 వన్డేల్లో, 17 టీ20ల్లో ప్రాతినిథ్యం వహించాడు. జహీర్ ఖాన్ అన్ని ఫార్మాట్లలో కలిపి 610 వికెట్లు పడగొట్టాడు. లక్నో సూపర్‌జెయింట్స్‌కు గతంలో ప్రస్తుత భారత జట్టు చీఫ్ కోచ్ గౌతం గంభీర్ మెంటార్‌గా వ్యవహరించిన సంగతి తెలిసిందే.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఎస్‌బీఐ చైర్మెన్‌గా శ్రీనివాసులు శెట్టికి బాధ్యతలు

- తెలుగు వ్యక్తికి దిగ్గజ బ్యాంక్ పగ్గాలు



న్యూఢిల్లీ : దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) చైర్మెన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని ఆ బ్యాంక్ మంగళవారం రెగ్యులేటరీ సంస్థలకు తెలిపింది. ఇప్పటి వరకు చైర్మెన్‌గా ఉన్న దినేష్ ఖారా పదవీ విరమణ పొందారు. ఖరా 2020 అక్టోబర్‌లో నియమితులు కాగా.. ఆయన పదవీకాలం 2024 ఆగస్టు 28తో ముగిసింది. కాగా.. 59 ఏండ్ల శెట్టి ఇంతక్రితం అత్యంత సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయన పలు కేంద్ర ప్రభుత్వ కమిటీల్లో పని చేశారు. ఇప్పటి వరకు బ్యాంక్ రిటైల్ అండ్ డిజిటల్ బ్యాంకింగ్ పోర్టుఫోలియో బాధ్యతలను చూశారు.

దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థగా ఉన్న ఎస్‌బీఐ చీఫ్ బాధ్యతలు తొలిసారి ఓ తెలుగు వ్యక్తికి దక్కడం విశేషం. ప్రభుత్వ రంగ సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ల నియామక సంస్థ అయినా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూషన్ బ్యూరో (ఎఫ్ఎస్ఐబీ) ఎస్‌బీఐ తదుపరి చైర్మెన్‌గా శ్రీనివాసులు శెట్టిని ఎంపిక చేస్తూ ఇటీవల సిఫారసు చేయగా.. కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

శ్రీనివాసులు శెట్టి 1988లో ప్రొబిషనరీ ఆఫీసర్‌గా ఎస్‌బీఐలో తన కేరీర్‌ను ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ.. 2020లో ఎస్‌బీఐ బోర్డులో ఎండీగా చేరారు. చైర్మెన్ హోదాకు ముందూ ఆయన ఎస్‌బీఐ అంతర్జాతీయ బ్యాంకింగ్, గ్లోబల్ మార్కెట్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి నాయకత్వం వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించిన శ్రీనివాసులు శెట్టి అగ్రికల్చర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన ఆయన 1988లో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా ఎస్‌బిఐలో తన కేరీర్‌ను ప్రారంభించి.. అంచెలంచెలుగా ఎదిగారు. 36 ఏండ్లకు పైగా సాగిన కెరీర్‌లో కార్పొరేట్ క్రెడిట్, రిటైల్, డిజిటల్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్‌లలోని బ్యాంకింగ్‌లో విశేష అనుభవం కలిగి ఉన్నారు. న్యూయార్క్‌లోని విభాగానికి వైస్ ప్రెసిడెంట్ వంటి కీలక బాధ్యతలను నిర్వహించారు.

రిలయన్స్ - డిస్నీ డీల్‌కు సిసిఐ ఆమోదం

న్యూఢిల్లీ : రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీ ఇండియా మధ్య కుదిరిన మీడియా వ్యాపార విలీనానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదం తెలిపింది. ఈ సంస్థల విలీనం వల్ల ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో పోటీపరంగా ఇబ్బందులు తలెత్తొచ్చని సిసిఐ ఆందోళన వ్యక్తం చేసినట్లు రిపోర్టులు వచ్చిన కొద్ది రోజులకే ఆమోదం లభించడం గమనార్హం. స్వల్ప మార్పులతో ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపినట్లు సిసిఐ ఎక్స్‌లో వెల్లడించింది. "రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, వయాకామ్ మీడియా, డిజిటల్ 18 మీడియా లిమిటెడ్, స్టార్ ఇండియా, స్టార్ టెలివిజన్ ప్రొడక్షన్స్ వంటి సంస్థలకు సంబంధిత ప్రతిపాదిత విలీన ప్రక్రియ స్వచ్ఛంద సవరణకు లోబడి ఆమోదం పొందింది." అని సిసిఐ తెలిపింది. గత ఆరు నెలల క్రితం రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన వయాకామ్, వాల్ట్ డిస్నీ కంపెనీకి చెందిన స్టార్ ఇండియాల మధ్య రూ.71వేల కోట్ల (దాదాపు 8.5 బిలియన్ డాలర్లు) ఒప్పందం జరిగింది. విలీన అనంతర సంస్థలో రిలయన్స్‌కు 63.16 శాతం వాటా, వాల్ట్ డిస్నీకి 36.84 శాతం ఉండనుంది.

టెక్నో పెయింట్స్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ ఏర్పాటు

- అన్ని మెట్రో నగరాల్లోనూ స్థాపిస్తాం : కంపెనీ సిఎండి ఆకూరి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పెయింట్స్ రంగంలో రాణిస్తోన్న టెక్నో పెయింట్స్ హైదరాబాద్‌లో తొలి ఎక్స్‌పీరియెన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. హైటెక్‌సిటీ హెచ్ఐసిసికి సమీపంలో 2,100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. రామ్‌కీ గ్రూప్ చైర్మన్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఐజిబిసి నేషనల్ వైస్ చైర్మన్ సి.శేఖర్ రెడ్డి, క్రెడాయ్ నేషనల్ సెక్రటరీ జి.రాంరెడ్డి, క్రెడాయ్ తెలంగాణ మాజీ ఛైర్మన్ సిహెచ్ రామచంద్రా రెడ్డి తదితరుల సమక్షంలో ఈ సెంటర్‌ను బుధవారం ప్రారంభించారు. అనుబంధ కంపెనీ రిచ్‌వేవ్స్ తయారు చేస్తున్న ఇటాలియన్, లగ్జరీ ఫినిషెస్‌ను ఇక్కడ ప్రదర్శిస్తారు. రిచ్‌వేవ్స్ బ్రాండ్‌లో 200లకుపైగా వెరైటీలను ఆఫర్ చేస్తున్నట్లు టెక్నో పెయింట్స్ సిఎండి ఆకూరి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలిపారు. సంస్థ ఆర్అండ్‌డి, తయారీ సామర్థ్యానికి రిచ్‌వేవ్స్ నిదర్శనం అని అన్నారు. వీటి తయారీకై హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ప్రత్యేకంగా ప్లాంటు ఏర్పాటు చేశామన్నారు. అన్ని మెట్రో నగరాల్లోనూ ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించుకున్నామన్నారు.

గ్లోబల్ ఫార్మా లీడర్‌గా భారత్

- మంత్రి జితిన్ ప్రసాద

న్యూఢిల్లీ : భారత్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ గమ్యస్థానంగా, గ్లోబల్ ఫార్మా లీడర్‌గా ఎదుగుతోందని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద పేర్కొన్నారు. గ్రేటర్ నోయిడాలో ఏర్పాటు చేసిన ఫార్మా అండ్ హెల్త్‌కేర్ ఎగ్జిబిషన్ ఐపెక్స్ 2024 అంతర్జాతీయ ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఇక్కడ 400 పైగా భారత ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. ఔషధ రంగం భారత జిడిపికి గణనీయమైన మద్దతును అందిస్తుందని జితిన్ పేర్కొన్నారు. 2023-24 ఫార్మా ఎగుమతుల్లో 9 శాతం వృద్ధి చోటు చేసుకుందన్నారు.

ఎంఐసి ఎలక్ట్రానిక్స్‌కు రైల్వే ఆర్డర్

హైదరాబాద్ : తమకు రైల్వే శాఖ నుంచి కొత్త ఆర్డర్ దక్కిందని ఎంఐసి ఎలక్ట్రానిక్స్ తెలిపింది. నార్తర్న్ రైల్వే జోన్ లక్నో డివిజన్ నుంచి ఇంటిగ్రేటెడ్ ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌కు సంబంధించిన రూ.2.54 కోట్ల విలువ చేసే లెటర్ ఆఫ్ అక్సెప్టెన్సీ (ఎల్ఓసి) వెల్లడించింది. ఎల్ఇడి వీడియో డిస్‌ప్లేల రూపకల్పన, అభివృద్ధి, తయారీలో ఉన్న ఎంఐసి ఈ కొత్త ఆర్డర్‌లో ఇంటిగ్రేటెడ్ ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అందించడానికి ఒప్పందం కుదుర్చుకుంది. మహాకుంబ్ 2025డిను పిఆర్‌జి, పివైజిఎస్, పిఎఫ్ఎం స్టేషన్స్ సమీకృత సమాచారాన్ని ప్యాసింజర్లకు అందించాల్సి ఉంటుంది.

అందుబాటులోకి పోకో పాడ్ 5జి

న్యూఢిల్లీ : ప్రముఖ ఫోన్ల ఉత్పత్తుల కంపెనీ పోకో కొత్తగా ఆవిష్కరించిన పోకో ప్యాడ్ 5జి అమ్మకాలను బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రారంభించినట్లు తెలిపింది. దీంతో పోకో ఇండియా టాబ్లెట్ మార్కెట్‌లోకి అడుగుపెట్టినట్లయ్యిందని పేర్కొంది. అత్యాధునిక సాంకేతికత, సాటిలేని విలువతో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. 8జిబి ర్యామ్, 128జిబి స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.19,999గా, 8జిబి, 256జిబి ధరను రూ.21,999గా నిర్ణయించింది.

ఆగస్టు 30న గ్రిహ ప్రాంతీయ సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆగస్టు 30న గ్రీన్ రేటింగ్ ఫర్ ఇంటిగ్రేటెడ్ హబిటెట్ అసెస్‌మెంట్ (గ్రిహ) ప్రాంతీయ సదస్సు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ సీనియర్ ప్రాజెక్ట్ అధికారి అధితిదేవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణంలో వస్తున్న మార్పులు, తీసుకుంటున్న చర్యలపై ఈ సదస్సులో చర్చించనున్నారని పేర్కొన్నారు. శీతోష్ణస్థితిని తట్టుకునే మౌలిక సదుపాయాలను సృష్టించడంలో సంఘాలు, సంస్థల మధ్య పరస్పర సహకారంపై సమాలోచనలు చేయనున్నారని తెలిపారు. సదస్సు నాలెడ్జ్ పార్టనర్‌గా గ్రీన్ బిల్డింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఈవెంట్ పార్టనర్‌గాతో ఆసియా సంస్థలు వ్యవహరించనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన తదితరులు పాల్గొంటారని తెలిపారు.

దక్షిణాసియాలో ఏటా పెరుగుతున్న వాయు కాలుష్యం

- 2022లో తగ్గిన కాలుష్య రేటు
- సగటున మూడున్నరేళ్ళు తగ్గుతున్న ఆయుర్దాయం
- ఎక్యుఎల్ఐ హెచ్చరిక



బ్యాంకాక్ : దక్షిణాసియాలో ప్రతి ఏటా వాయు కాలుష్యం పెరుగుతూ వస్తోంది. అయితే 2022లో మాత్రం ఏకంగా ఆశ్చర్యకరమైన రీతిలో 18శాతం మేరకు వాయు కాలుష్యం తగ్గిందని శాటిలైట్ డేటా తెలియచేసింది. ఆ సంవత్సరంలో దక్షిణాసియాలో గాలి నాణ్యత మెరుగుపడడంతో మొత్తంగా అంతర్జాతీయ కాలుష్యం కూడా తగ్గిందని, సానుకూలమైన వాతావరణం నెలకొనడం కూడా ఒక కారణమై వుండవచ్చని బుధవారం విడుదలైన ఒక నివేదిక పేర్కొంది.

అయినప్పటికీ ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన గాలిని దక్షిణాసియా ప్రాంత ప్రజలే పీలుస్తున్నారు. దీనివల్ల సగటున ఇక్కడి ప్రజల జీవిత ఆయుర్దాయం మూడున్నరేళ్ళకు పైగా తగ్గిపోతోందని ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ (ఎక్యుఎల్ఐ) హెచ్చరించింది.

ఇక ప్రపంచవ్యాప్తంగా చూసినట్లైతే అనేక దేశాలకు అసలు కాలుష్య ప్రమాణాలే లేవు, లేదా పెట్టుకున్న వాటిని అందుకోవడంలో విఫలమవుతున్నారు. దీనివల్ల విస్తృత స్థాయిలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. రెండు దశాబ్దాలుగా దక్షిణాసియాలో వాయు కాలుష్యం ప్రతి ఏటా పెరుగుతూ వచ్చింది. కానీ 2022లోనే తగ్గింది. శ్రీలంక కాకుండా ఈ ప్రాంతంలోని ప్రతి దేశంలో కూడా కాలుష్యం తగ్గినట్లు నమోదైందని నివేదిక పేర్కొంది. చికాగో యూనివర్శిటీ ఇంధన విధాన సంస్థ (ఎపిక్) ఈ నివేదికను రూపొందించింది.

దక్షిణాసియాలో పిఎం 2.5 స్థాయిలు తగ్గడానికి కారణాలేంటనేది నిర్ధారించడం కష్టమే కానీ సానుకూలమైన వాతావరణ పరిస్థితులు నెలకొనడం కూడా కీలక పాత్ర పోషించివుండవచ్చని భావిస్తున్నట్లు ఆ నివేదిక పేర్కొంది. 2022లో దక్షిణాసియా వ్యాప్తంగా సగటు కన్నా అధికంగా వర్షపాతం నమోదైంది. అయితే విధానపరమైన మార్పులేవైనా ప్రభావాన్ని చూపిస్తున్నాయా లేదా అనేది కాలమే నిర్ధారిస్తుందని ఆ నివేదిక వ్యాఖ్యానించింది. కాగా సురక్షితమంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధారించిన ప్రమాణాల కన్నా 8రెట్లు ఎక్కువ కలుషితమైన గాలిని దక్షిణాసియా ప్రాంత ప్రజలు పీలుస్తున్నారు.

నిశిత పరిశీలనలను కొనసాగించడం, విధానాలు అమలయ్యే దిశగా కృషి చేయడం, ప్రభావాలను పర్యవేక్షించడం ఇవన్నీ కూడా కాలుష్యం తగ్గుదలను అర్థం చేసుకోవడానికి కీలకంగా మారతాయని ఆ నివేదిక పేర్కొంది.

పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం తగదు

- సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బుధవారం ఈమేరకు ఇదే విషయమై సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఆహార పంటల బదులు పప్పుధాన్యాలను సాగు చేయడం ద్వారా మెరుగైన లాభాలు సాధించవచ్చన్న రైతుల ఆశలు అడియాశలు చేసేలా వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం క్వింటా పెసరకు మద్దతు ధర రూ. 8,682 నిర్ణయించిందనీ, ఆ ధరకు కొనడం లేదని తెలిపారు. వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు క్వింటా రూ.6,000 నుంచి రూ.6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారనీ, ప్రయివేటు వ్యాపారులు ఆడిందే ఆటగా మారిందని తెలిపారు. దీంతో రైతులు క్వింటాకు రూ.2,500 పైగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిందనీ, ఈ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం లేదని విమర్శించారు. ఖమ్మం, మహబూబాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, నారాయణపేట, సూర్యాపేట తదితర జిల్లాలకు చెందిన రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పంట మొత్తం అమ్ముకున్నాక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే దళారులకు ఉపయోగంగా ఉంటుంది తప్ప అన్నదాతలకు కాదని హెచ్చరించారు. ఇప్పటికే రుణమాఫీ, రైతు బంధును అటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్నకు కత్తిమీద సాముగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు రైతులను నట్టేట ముంచుతున్నదని తెలిపారు. ఇప్పటికైనా కండ్లు తెరిచి వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను వీడాలని కోరారు. మార్క్‌ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు కేంద్రాలు జిల్లాల్లో తక్షణమే ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ బీజేపీతో కుమ్మక్కయ్యారా?

- కవిత బెయిల్‌పై అసత్యప్రచారం తగదు : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు కూడా బెయిల్ వచ్చిందనీ, వారు కూడా బీజేపీతో కుమ్మక్కు అయ్యారా? అని కాంగ్రెస్ నేతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు ప్రశ్నించారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కవితకు బెయిల్ వచ్చిన విషయంపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న అసత్యప్రచారాన్ని ఖండించారు. ఇండియా కూటమిలో భాగమైన ఆప్ నేత మనీష్ సిసోడియాకు కూడా వారంక్రితమే బెయిల్ వచ్చిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. ఓటుకు నోటు కుంభకోణంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 2015 నుంచి బెయిల్‌పై ఉన్నారన్న సంగతి కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టాలకోవాలని సూచించారు. ఆ బెయిల్స్ అన్నీ ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాతనే వచ్చాయనీ, వారు ఎన్డీయే భాగస్వాములని అనుకోవాలా? అని ప్రశ్నించారు.

హైకోర్టులో జీవో నెంబర్ 46 బాధితులకు కేటీఆర్ మనోధైర్యం

హైకోర్టులో జీవో నెంబర్ 46పై వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బాధితులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు మనోధైర్యం కల్పించారు. కన్నీటిపర్యంతమైన బాధితులను ఓదార్చారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'అధైర్య పడకండి, మీకు అండగా మేము అండగా బీఆర్ఎస్ ఉంటుంది. జీవో నెంబర్ 46పై సుప్రీం కోర్టుకెళ్దాం. మంచి లాయర్లతో కేసుపై కొట్లాడుదాం' అని బాధితులకు భరోసా కల్పించారు. పార్ట్ టైం ఉద్యోగాలు చేసి పైసాపైసా పోగు చేసి, కోచింగ్ సెంటర్లలో పుస్తకాలతో కుస్తీ పట్టి, కోటి ఆశలతో కనిపెంచిన తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలనీ, ఆత్మగౌరవంతో బతకాలని ఆశపడ్డ నిరుద్యోగుల కలలపై ఆ జీవో గుదిబండగా మారిందని బీఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం సరిదిద్దే లోపే ఎన్నికల నోటిఫికేషన్ రావడం అడ్డంకిగా మారిందని తెలిపారు. ఆ తర్వాత జీవో 46 బాధితులను ప్రచార సామగ్రిగా వాడుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒడ్డెక్కినాక బోడి మల్లన్న అన్నట్టు వాడుకొని వదిలేసిందని విమర్శించారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తామనీ, న్యాయపోరాటం మాత్రం ఆగదని పేర్కొన్నారు. న్యాయం కోసం సుప్రీం కోర్టుకెళ్తామని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో, న్యాయ పరంగా అన్ని రకాలుగా కొట్లాడుతూనే ఉంటామని పేర్కొన్నారు.

జూనియర్ కాలేజీల్లో 2,280 మంది కాంట్రాక్టు, పార్ట్‌టైం, గెస్ట్ లెక్చరర్ల భర్తీకి అనుమతి

- ఆర్థిక శాఖ ఉత్తర్వులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 2,280 మంది కాంట్రాక్టు, పార్ట్‌టైం, మినిమం టైం స్కేల్, గెస్ట్ ప్రాతిపదికన లెక్చరర్ల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా బుధవారం జీవో నెంబర్ 1219 విడుదల చేశారు. 2024-25 విద్యాసంవత్సరంలో 449 మంది కాంట్రాక్టు, 53 మంది పార్ట్‌టైం, 43 మంది పార్ట్‌టైం కన్సాలిడేటెడ్, 78 మంది ఔట్‌సోర్సింగ్, ముగ్గురు మినిమం టైం స్కేల్, 1,654 మంది గెస్ట్ లెక్చరర్లను తీసుకోవాలని తెలిపారు. ఏడాది పాటు వారి సర్వీసు ఉంటుందనీ, వచ్చే ఏడాది మార్చి 31 వరకు వారిని విధుల్లో కొనసాగించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ లెక్చరర్లు వచ్చే వరకు లేదంటే వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఏది ముందు వస్తే అప్పటి వరకు వారు కొనసాగుతారని స్పష్టం చేశారు. అయితే గెస్ట్ లెక్చరర్లను గతనెల 31 వరకు కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వారి సర్వీసు గతనెల 31తో ముగిసింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ఇంటర్ విద్యాశాఖ తిరిగి వారిని విధుల్లోకి తీసుకునే అవకాశమున్నది. ఈ ఉత్తర్వులను విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్ఏ-475) రాష్ట్ర అధ్యక్షులు వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ ధన్యవాదాలు తెలిపారు. గెస్ట్ లెక్చరర్ల నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేయడం పట్ల గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్ హర్షం ప్రకటించారు. ఆర్థిక శాఖ నుంచి ఉత్తర్వులు విడుదల కావడంతో గెస్ట్ లెక్చరర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

- విద్యాశాఖ సంచాలకులకు టీజేఏసీ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని టీజేఏసీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో టీజేఏసీ చైర్మెన్ ఎం మణిపాల్‌రెడ్డి, సెక్రెటరీ జనరల్ పర్వతి సత్యనారాయణ, డిప్యూటీ చైర్మెన్ సి జగదీశ్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. బీఎడ్, డీఎడ్ అర్హత కలిగిన ఎస్జీటీలకు ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్‌గా పదోన్నతులకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు పది వేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి వెంటనే పదోన్నతులు కల్పించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్‌ను వర్తింపజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలనీ, స్కావెంజర్లను నియమించాలని పేర్కొన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలనీ, 010 పద్దు ద్వారా వేతనాలను చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ లోకల్ బాడీ వ్యవస్థను ఏకం చేస్తూ ఉమ్మడి సర్వీసు నిబంధనలను రూపొందించాలని కోరారు.

కాశ్మీరీ వేర్పాటువాదికి ఊరట


- షబీర్ షాను విడుదల చేయాలంటూ ఢిల్లీ కోర్టు ఆదేశాలు



న్యూఢిల్లీ : ఉగ్ర కార్యకలాపాలకు నిధులను సమకూర్చారన్న ఆరోపణలకు సంబంధించి మనీలాండరింగ్ కేసులో కాశ్మీరీ వేర్పాటు వాది షబీర్ షాకు ఊరట లభించింది. ఆయనను విడుదల చేయాలంటూ ఢిల్లీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో నిర్దేశించిన ఏడేండ్ల శిక్షలో గరిష్టంగా షబీర్ షా అనుభవించాడని పాటియాలా హౌజ్ కోర్ట్స్ అదనపు సెషన్స్ జడ్జి జస్టిస్ ధీరజ్ మోర్ అన్నారు. 2017, జులై 26 నుంచి ఆయన జైలులో ఉన్నారని న్యాయమూర్తి తెలిపారు. సీఆర్‌పీసీ సెక్షన్ 436ఎ ప్రకారం ఆయన(షబీర్) విడుదల కావటానికి అర్హుడని చెప్పారు. కాగా, గరిష్ట శిక్షలో సగం కాలం ఆయన జైలులో ఉన్నాడన్న కారణంగా జూన్‌లో జడ్జి.. షబీర్‌కు బెయిల్‌ను మంజూరు చేశారు. షబీర్‌ను విడుదల చేయాలని కోర్టు నుంచి ఆదేశాలు జారీ అయినప్పటికీ.. మరో రెండు కేసులలో ఆయన జైలులోనే ఉండనున్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) లు ఆయనపై ఈ రెండు కేసులను నమోదు చేశాయి.

భయకంపితులవుతున్న నిర్వాసితులు

- గాజాలో స్కూలుపై దాడి
- 8మంది మృతి
- వెస్ట్ బ్యాంక్‌లో కొనసాగుతున్న దాడులు : 9మంది మృతి



(ఫైల్)

గాజా : గాజాలోని తూర్పు డేర్ అల్ బాలాహ్ నగరంలో నిర్వాసితులు తల దాచుకున్న ఒక స్కూలుపై ఇజ్రాయిల్ బలగాలు దాడి చేయడంతో 8మంది పాలస్తీనియన్లు మరణించారు. ఉత్తర జెరూసలేంలోని షు ఫాట్ శిబిరంలోకి ఇజ్రాయిల్ బలగాలు చొచ్చుకువెళ్ళి భయంకరంగా దాడులు జరిపాయి. శిబిరంలోపలకు 150మందికి పైగా సైనికులు చొరబడ్డారని, వెంటనే ప్రవేశ మార్గాలను మూసివేసి మరీ దాడులు చేశారని మీడియా వార్తలు తెలిపాయి. అల్ అక్సా ఆస్పత్రికి కేవలం 300మీటర్ల దూరంలోనే ఈ స్కూలు వుంది. స్కూలుపై భారీగా శతఘ్నుల దాడి జరిగిందని, గాయపడిన వారిని ఆస్పత్రికి తీసుకువచ్చినా అక్కడ సదుపాయాలు, సరఫరాలు లేకపోవడంతో ఏం చేయలేకపోతున్నామని, తీవ్రంగా గాయపడిన వారిని కాపాడే పరిస్థితి కూడా లేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి. సెంట్రల్, దక్షిణ గాజాల్లో ఇజ్రాయిల్ ఆర్మీ వరుసగా కొనసాగుతున్న దాడుల్లో డజన్ల సంఖ్యలో పాలస్తీనియన్లు మరణించగా, పెద్ద సంఖ్యలో గాయపడ్డారు.

మరోవైపు గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని రీతిలో ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని జెనిన్, తుల్కారెమ్ నగరాలపై వందలాదిమంది సైనికులు విరుచుకుపడుతున్నారు. అలాగే వైమానిక దాడులు కూడా ఉధృతంగా కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 9మంది మరణించారు. వెస్ట్ బ్యాంక్‌లోని ఉత్తర ప్రాంతం నుండి పాలస్తీనియన్లందరూ ఖాళీ చేయాలంటూ ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గాజాలో నెలకొన్న పరిస్థితులే వుండగలవని హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో నిర్వాసితులైన పాలస్తీనియన్లు భయకంపితులవుతున్నారు. ఎక్కడ తల దాచుకోవాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో పడుతున్నారు. తుల్కారెమ్ నగరంలోని నూర్ షామస్ శిబిరం వద్ద చెక్‌పాయింట్‌ను ఏర్పాటు చేశారు. అక్కడ నుండి వెళ్ళిపోవాలనుకున్న పాలస్తీనియన్లకు పలు గంటల పాటు సమయం ఇస్తారు, ఈలోగా వారు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాల్సి వుంటుంది.

చెక్కులు పంపిణీ చేయండి: హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సిద్ధిపేట నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయడం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీష్‌రావు వేసిన పిటిషన్‌ను జస్టిస్ శరత్ విచారించారు. సిద్ధిపేట నియోజకవర్గంలో చిన్నకోడూరులో 25, నంగునూరులో 38, సిద్ధిపేట అర్బన్‌లో 1, సిద్ధిపేట రూరల్‌లో 19, నారాయణరావుపేటలో 391 చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయనీయకుండా మంత్రి కొండా సురేఖ అడ్డుపడుతున్నారని పిటిషనర్ వాదించారు. చెక్కులు చెల్లకుండా పోయే ప్రమాదముందన్నారు. వాదనల తర్వాత న్యాయమూర్తి సిద్ధిపేట నియోజకవర్గంలో షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల కింద సిద్ధం చేసిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆదేశించారు.

బెయిల్ పిటిషన్‌పై వివరణ ఇవ్వండి

ఫోన్‌ట్యాపింగ్ కేసులో నాలుగవ నిందితుడిగా ఉన్న అదనపు డీసీపీ తిరుపతన్న బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. మార్చి నుంచి తిరుపతన్న జైల్లో ఉన్నారనీ, బెయిల్ ఇవ్వాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ జువ్వాడి శ్రీదేవి బుధవారం విచారించారు. పోలీసుల వాదనల నిమిత్తం విచారణను సెప్టెంబరు 4వ తేదీకి వాయిదా వేశారు.

వేణుస్వామికి సమన్లపై వివరణ ఇవ్వండి

జ్యోతిషుడు వేణుస్వామి సినీ హీరో నాగచైతన్య, శోభితాలపై చేసిన వ్యాఖ్యలపై స్టేట్ మహిళా కమిషన్ నోటీసులు ఇవ్వడంపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కమిషన్‌కు ఫిర్యాదు చేసిన తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్‌కు, కమిషన్లకు నోటీసులు జారీ చేసింది. విచారణను వచ్చే నెల రెండుకు వాయిదా వేస్తూ జస్టిస్ నంద ఉత్తర్వులు జారీ చేశారు.

పీహెచ్‌డీ అడ్మిషన్లు ఆపండి

కాకతీయ యూనివర్సిటీ ఈ నెల 16న జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాల్ చేసిన కేసులో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పాత నోటిఫికేషన్ ప్రకారం అడ్మిషన్లు చేస్తున్నారనే పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ ప్రతివాదులను ఆదేశించారు. నోటిఫికేషన్ ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, విచారణ వాయిదా వేశారు.

లైబ్రరియన్ అభ్యర్థులకు 31న ధ్రువపత్రాల పరిశీలన

- టీజీపీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్య, సాంకేతిక విద్యలో లైబ్రరియన్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 31న హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యాలయంలో రెండో విడత ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల రెండున రిజర్వ్ డేగా ఉంటుందని వివరించారు. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అభ్యర్థుల షార్ట్‌లిస్ట్ అందుబాటులో ఉందని తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలనకు అవసరమైన అన్ని పత్రాలనూ తీసుకురావాలని సూచించారు. ఎవరైనా అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలను తీసుకురాకపోతే ఆ తర్వాత అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. ధ్రువపత్రాల పరిశీలనకు గైర్హాజరైతే తర్వాత ఈ ప్రక్రియను చేపట్ట బోమని స్పష్టం చేశారు. శుక్రవారం నుంచి వచ్చేనెల రెండు వరకు ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన అభ్యర్థులు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముందని తెలిపారు. విద్యాశాఖ పరిధిలో ఇంటర్ కమిషనరేట్‌లో 40, సాంకేతిక విద్యాశాఖలో 31 కలిపి మొత్తం 71 లైబ్రెరియన్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 31న నోటిఫికేషన్‌ను విడుదల సంగతి తెలిసిందే. ఇతర వివరాలకు అభ్యర్థులు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

సామూహిక వివాహాలు సమానత్వ విలువలకు తార్కాణం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సామూహిక వివాహాలు సామాజిక, సమానత్వ విలువలకు తార్కాణంగా నిలుస్తాయని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేరళలోని అలప్పుజలో కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ నియోజకవర్గంలో బుధవారం 400 మందికి సామూహిక వివాహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి హాజరయ్యారు. సాంప్రదాయాల్లో కేరళ, తెలంగాణ మధ్య సారూప్యత ఉన్నదని చెప్పారు. ఓచిర పరబ్రహ్మ దేవాలయంలో కొన్నేండ్లుగా సామూహిక వివాహాలు జరిపిస్తూ, సమాజంలో సమానత్వం కోసం జరిగిన అనేక ఉద్యమాలను గుర్తుకు తెస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు గౌరవప్రదంగా వివాహాలు చేసుకొనే అవకాశాన్ని కల్పిస్తున్నారని చెప్పారు. సాయుధ రైతాంగ పోరాటాల నుంచి సామాజిక సంస్కరణల దాకా తెలంగాణ ప్రస్థానం అడుగడుగునా స్ఫూర్తిదాయకమైందని అన్నారు. కార్యక్రమంలో కేరళ రెవెన్యూ శాఖ మంత్రి కె రాజన్, పశుసంవర్ధక శాఖ మంత్రి మణి, ఎమ్మెల్యే రమేష్ చెన్నితల తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు జులై డీఏ చెల్లింపు

- 2019 బకాయిలు ఇవ్వండి : టీజీఎస్ఆర్టీసీ ఎన్ఎమ్‌యూ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీజీఎస్ఆర్టీసీ కార్మికులకు రావల్సిన జులై నెల డిఏ బకాయిని బుధవారం చెల్లించారని నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎమ్‌యూ) అధ్యక్ష, కార్యనిర్వాహక అధ్యక్షులు పీ కమాల్‌రెడ్డి, ఎమ్ నరేందర్ తెలిపారు. దీనితో కార్మికుల పెండింగ్ డిఏలు అన్నీ చెల్లించినట్టు అయ్యిందనీ, అందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు చెప్తున్నామని బుధవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. అయితే 2019 నుంచి రావలసిన డిఏ బకాయిలు, 2013 నాటి బాండ్ల సొమ్మును కూడా వెంటనే ఇవ్వాలని కోరారు. వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను పూర్తిచేయాలని కోరారు.

సాఫ్ట్ వేర్ ఎగుమతుల్లో 11.3 శాతం వృద్ధి:

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

సాఫ్ట్ వేర్ ఎగుమతుల్లో జాతీయ సగటు కంటే తెలంగాణా మూడింతల వృద్ధి సాధించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. 2024-25 మొదటి మూడు నెలల్లో జాతీయ ఐటీ ఎగుమతులు కేవలం 3.3 శాతం మాత్రమే పెరగగా, ఏప్రిల్ నుంచి జూన్ మధ్య 11.3 శాతం రాష్ట్ర వృద్ధి నమోదు చేసిందని తెలిపారు. సెప్టెంబర్ 5,6 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న గ్లోబల్ ఏఐ సదస్సుకు కర్టనైజర్‌గా 'నాస్కామ్' బుధవారం గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గత ఏడాది ఐటీ రంగంలో 40,570 కొత్త ఉద్యోగాలు వచ్చాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా నాస్కామ్ రూపొందించిన "ఏఐ అడాప్షన్ 2.0" నివేదికను ఆయన విడుదల చేసారు. కృత్రిమ మేధను వాస్తవ రూపంలోకి తీసుకురావడంలో అనేక సవాళ్లు ఉన్నాయనీ, వాటన్నిటిని ఎదుర్కొని ముందుకు వెళ్తామని చెప్పారు. హెల్త్ కేర్, వ్యవసాయ రంగాల్లో ఏఐ వినియోగం విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేసారు.

పీఆర్టీయూ తెలంగాణ విచ్ఛిన్నానికి కుట్ర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్టీయూ తెలంగాణ విచ్ఛిన్నానికి కొందరు కుట్ర చేస్తున్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది డిసెంబర్‌లో ఎన్నికలు జరిగాయనీ, అధ్యక్షులుగా తాను, ప్రధాన కార్యదర్శిగా బిక్షంగౌడ్ ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయిన పర్వతి సత్యనారాయణ ఈ సంఘానికి ప్రధాన కార్యదర్శి అని చెప్పడం, దానికి కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి సమర్థించడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. పీఆర్టీయూ తెలంగాణ ఎవరి సొంతం కాదనీ, అలా ఎవరు చెప్పినా ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు.

చేవెళ్ల ఎమ్మెల్యే కారుపై కోడిగుడ్లతో దాడి

- సొంత పార్టీ నాయకుల నుంచే నిరసన సెగ
- పదేండ్ల నుంచి కష్టపడ్డ తమను గుర్తించాలని డిమాండ్



నవతెలంగాణ-షాబాద్

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు సొంత పార్టీ నాయకుల నుంచే నిరసన సెగ తగిలింది. బుధవారం ఆయన కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసేందుకు రంగారెడ్డి జిల్లా షాబాద్ ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లగా అక్కడున్న కాంగ్రెస్ నాయకులు ఆయనపై ఒక్కసారిగా తిరగబడ్డారు. ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీమ్ భరత్ గ్రూపుని తన వెంట కలుపుకొని పోవట్లేదంటూ నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి నుంచి పార్టీలో ఉండి కష్టపడ్డామని నేడు ఎమ్మెల్యే అవ్వగానే పార్టీ మారి, పార్టీలో ఉన్న పాత నాయకులను ఎలా మర్చిపోతారంటూ ప్రశ్నించారు. ఈ క్రమంలో ఇరు గ్రూపుల వారు బాహాబాహీకి దిగేందుకు ప్రయత్నించగా.. సమయానికి అక్కడే ఉన్న పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. భీమ్ భారత్ వర్గీయులు ఎమ్మెల్యే కాలె యాదయ్య వాహనంపై కోడిగుడ్లతో దాడి చేశారు. గో బ్యాక్ ఎమ్మెల్యే గోబ్యాక్ ఎమ్మెల్యే అంటూ నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే కారు ముందు బైటాయించారు. తమతో మాట్లాడే వరకు, ఆయన్ను రానిచ్చేది లేదంటూ వాహనానికి అడ్డుతగిలారు. సుమారు గంటకుపైగా కార్యకర్తలు నిరసన తెలుపుతున్నా.. ఎమ్మెల్యే మాత్రం కారు దిగి రాలేదు. పోలీసులు రంగంలోకి దిగి ఆందోళన చేస్తున్న పార్టీ నాయకులను సముదాయించి అక్కడి నుంచి పంపించారు. అనంతరం ఆయన లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

జూరాలకు భారీగా వరద నీరు

- ప్రాజెక్టు 45 గేట్లు ఎత్తివేత
- కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి



నవతెలంగాణ -ధరూరు

ప్రియదర్శని జూరాల ప్రాజెక్టుకు ఆల్మట్టి నారాయణపూర్ డ్యాముల నుంచి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్నది. ఇన్‌ఫ్లో 2,41,000 క్యూసెక్కులు రాగా జూరాల ప్రాజెక్టులో 45 గేట్లు ఎత్తి 2,24,861 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం జలాశయంలోకి వదులుతున్నట్టు పీజేపీ అధికారులు తెలిపారు. జూరాల జల విద్యుత్ కేంద్రంలోని ఐదు యూనిట్ల నుంచి 25,585 క్యూసెక్కులను పవర్‌కు వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టుల ప్రస్తుత నీటిమట్టం 316.770 అడుగులు ఉన్నది. 4.340 టీఎంసీల నీటిని నిల్వ ఉంచుకొని దిగువ ప్రాంతానికి వదిలారు. నెట్టెంపాడుకు 750, కోయిల సాగర్ 613, బీమా2 లిఫ్టు 750, లెఫ్టు కెనాల్‌కు 820, ఎడమ కెనాల్‌కు 658 క్యూసెక్కుల నీరు వదులుతున్నట్టు పేర్కొన్నారు.

ఆక్రమణదారుల్లో హైడ్రా భయం

భూకబ్జాలపై శ్వేతపత్రం ప్రకటించాలి

- సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపాలి
- కవిత బెయిల్‌పై రాజకీయాలొద్దు : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైడ్రా కూల్చివేతల పట్ల ఆక్రమణదారుల్లో భయం పుట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు కొన్న స్థలాల్లోని నిర్మాణాలను కూల్చే ముందు ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. వారికి పునరావాసం కల్పించకుండా ఆ నిర్మాణాలను కూల్చొద్దని చెప్పారు. హైడ్రా కూల్చివేతల విషయంలో గందరగోళం, పేద, మధ్యతరగతి ప్రజల్లో అయోమయం నెలకొందన్నారు. చెరువులు, ప్రభుత్వ భూములు, వక్ఫ్ భూములు, దేవాదాయ భూములు తదితర భూముల్లో కబ్జాలు, ఆక్రమణలకు సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాస్, ఎన్ బాలమల్లేష్‌తో కలిసి కూనంనేని మాట్లాడారు. హైడ్రా చేపడుతున్న కార్యకలాపాల విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయొద్దనీ, బడాబాబులను చూసి భయపడకుండా అడుగు ముందుకు వేయాలని కోరారు. తెలంగాణ ప్రయోజనాలకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా ఆక్రమణలపై ముందస్తు విశ్లేషణ, నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక ఉండాలని సూచించారు. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చి ఫామ్‌హౌజ్ పేరుతో చెరువులు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారి పేర్లను కూడా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి పెద్దవారైనా వదలొద్దనీ, ఏ ఒక్కరిని వదిలినా ఇప్పటి వరకు చేసిన మంచి పని అంతా అప్రతిష్టపాలవుతుందని అన్నారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత విషయంలో 2014లోనే హైకోర్టు ఆదేశాలున్నప్పటికీ పదేండ్లుగా ఆదాయాన్ని నాగార్జున అనుభవిస్తున్నారని చెప్పారు. ఎన్ కన్వెన్షన్ ఒక్కటే కాకుండా ఎవరైతే బఫర్‌జోన్‌లో కట్టడాలు చేపట్టిన బడాబాబులందరూ కచ్చితంగా చెరువు పునర్నిర్మాణానికి, ఇప్పటి వరకు వారికి వచ్చిన ఆదాయంలో ప్రభుత్వానికి కొంత చెల్లించాలని డిమాండ్ చేశారు. బఫర్‌జోన్‌లో అనుమతులు ఇచ్చిన అధికారులు, ఆ శాఖలకు మంత్రులుగా పనిచేసిన వారిపై కేసులు పెట్టాలని కోరారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని చెప్పారు. అమరవీరులను స్మరిస్తూ వచ్చేనెల 11 నుంచి 17 వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఇప్పటి వరకు రూ.18 వేల కోట్ల రుణ మాఫీ జరిగిందంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారని గుర్తు చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.40 వేల కోట్లు అవసరమని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై రాజకీయాలు చేయడం సరైంది కాదని కూనంనేని చెప్పారు. ఆడబిడ్డ అని చూడకుండా రాజకీయ కక్షసాధింపుతో వెంటపడి వేధింపులకు గురిచేయడం తగదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి పోటీ చేస్తామనీ, లేదంటే తమకు బలమున్న చోట ఒంటరిగానే బరిలోకి దిగుతామని చెప్పారు

అద్దె ఇంటి కవితకు వేల కోట్ల ఆస్తులెలా వచ్చాయి

- ఆమె కడిగిన ముత్యం కాదు...రుజువైతే మళ్లీ జైలుకే
- కాంగ్రెస్ నేత గజ్జెల కాంతం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అద్దె ఇంట్లో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వేల కోట్ల రూపాయాలు ఆస్తులెలా వచ్చాయని కాంగ్రెస్ నేత గజ్జెల కాంతం ప్రశ్నించారు. ఆమె కడిగిన ముత్యం కాదనీ, నేరం రుజువైతే మళ్లీ జైల్లో కటకటాలు లెక్కించక తప్పదని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేసి లిక్కర్ కుంభకోణంలో జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. లిక్కర్ స్కామ్‌లో రూ.100 కోట్లు బయటపడిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కొత్త ఇంటి కోసం ఇతర దేశాల నుంచి రూ.50 కోట్ల పర్నిచర్ కొనుగోలు చేసిందని ఆరోపించారు. దుబాయ్‌లో రూ.500 కోట్లతో ప్లాటు కొన్నది వాస్తవం కాదా? అక్కడ పదివేల కోట్ల పెట్టుబడులు పెట్టింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కవితకు పట్టిన గతే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుకు పడుతుందని హెచ్చరించారు. మాజీ మంత్రి కేటీఆర్ రూ.500 కోట్లతో అండర్ గ్రౌండ్ ఇల్లు నిర్మించారనీ, ఆ అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. హైడ్రా దూకుడు పట్ల అణగారిన ప్రజల్లో హర్షాతిరేకలు వెల్లువెత్తుతున్నాయని చెప్పారు. దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు.

కంపెనీల మాయ

'ఆయిల్‌పామ్'.. అరకొరే..!

- నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్న కంపెనీలు
- లక్ష్యం.. లక్ష ఎకరాలు.. సాగు 12,488 ఎకరాల్లోనే..
- పామాయిల్ ఫ్యాక్టరీల ఏర్పాటులోనూ నిర్లక్ష్యం
- రాష్ట్రంలో సాగుచేసే 31 జిల్లాల్లో ఇదే పరిస్థితి
- తీరుమారకపోతే కాంట్రాక్టు రద్దు : మంత్రి తుమ్మల హెచ్చరిక



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఆయిల్‌పామ్ సాగులో కంపెనీలు నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది లక్ష్యం లక్ష ఎకరాలకు గాను ఇప్పటి వరకు కేవలం 12,488 ఎకరాలను మాత్రమే సాగు చేశారు. దశాబ్దకాలంలో 20 లక్షల ఎకరాలకు విస్తరించాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. ఆయిల్‌ఫెడ్ సహా 14 ప్రయివేటు కంపెనీలకు ఆయిల్‌పామ్ సాగు బాధ్యతను అప్పగించింది. 31 జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఇచ్చింది. కానీ ప్రయివేటు కంపెనీలు నిర్దేశిత లక్ష్యానికి చాలా దూరంలో ఉంటుండటంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కంపెనీల తీరు మారకపోతే వాటితో చేసుకున్న కాంట్రాక్టును రద్దు చేస్తామని హెచ్చరించారు.

లక్ష్యానికి సుదూరంలో..

ఆయిల్‌పామ్ సాగు బాధ్యతను 14కు పైగా కంపెనీలకు ప్రభుత్వం అప్పగించింది. వాటికి కావాల్సిన ప్రోత్సాహాన్ని కూడా అందిస్తోంది. కానీ నిర్దేశిత లక్ష్యంలో కంపెనీలు 20శాతం వరకే చేరుకున్నాయి. ప్రభుత్వరంగ సంస్థ ఆయిల్‌ఫెడ్ మినహా ఇతర ప్రయివేట్ కంపెనీల్లో పెద్దగా పురోగతి లేదు. వంటనూనెల జాతీయ పథకం (ఎన్ఎంఈవో) ద్వారా కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని వాటికి జిల్లాలు కేటాయించింది. భూముల సాగు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలు స్థాపించడం, మొక్కల పెంపకం, రైతులను ఒప్పించడం, సాగుకు ప్రోత్సహించడం, దిగుబడి వచ్చాక కొనుగోలు చేయడం వంటి వాటిని కంపెనీలు చేయాల్సి ఉంటుంది. 2020-21లో ఒప్పందం చేసుకున్న కంపెనీలు ఇప్పటి వరకు 4,29,130 ఎకరాల్లో పంటను సాగు చేయించాల్సి ఉండగా కేవలం 1,56,926.66 ఎకరాల్లోనే వేయించాయి. వీటిలో టీఎస్ ఆయిల్‌ఫెడ్ 90వేల ఎకరాలు, మిగిలిన సంస్థలు 66వేల ఎకరాల్లోనే పంటను సాగు చేయించాయి.

ఉద్యానశాఖ నోటీసులు..

సాగు లక్ష్యాన్ని చేరుకోని కంపెనీలతో పాటు ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోని కంపెనీలకు ఉద్యానశాఖ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. సాగుకు రైతులు ముందుకు రావడం లేదంటూ కంపెనీలు వివరణ ఇచ్చినా.. ప్రయివేటు కంపెనీలు తగిన సిబ్బందిని నియమించి, రైతులను ప్రోత్సహించే విషయంలో విఫలమవుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఫ్యాక్టరీల ఏర్పాటు, మొక్కల పెంపకం ఇతరత్రా విషయాల్లో ప్రయివేటు కంపెనీలు నిర్లక్ష్యం వహిస్తుండటంతో పాటు రైతులను ప్రోత్సహించే విషయంలోనూ శ్రద్ధ పెట్టనందునే రైతుల్లో ఆయా కంపెనీల తీరుపై నెగిటివ్ టాక్ ఉంది. కంపెనీల పనితీరుపైనా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల అసంతృప్తితో ఉన్నారు.

వివిధ జిల్లాల్లో సాగు స్థితిగతులు..

టీఎస్ ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో 15 మండలాలు, భద్రాద్రి కొత్తగూడెంలో 19 మండలాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. గోద్రెజ్ ఆధీనంలో ఏన్కూరు, కొణిజర్ల, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, అర్బన్, రఘునాథపాలెం తదితర ఆరు మండలాల్లో 4వేల ఎకరాలు ఈ ఏడాది లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటి వరకు కేవలం వెయ్యి ఎకరాల్లోనే సాగు చేశారు. భద్రాద్రిలో నాలుగు, సంగారెడ్డి జిల్లాలో కలిపి గోద్రెజ్ లక్ష్యం 9వేల ఎకరాల్లో కేవలం 1,095 ఎకరాల్లోనే సేద్యం చేశారు. అలాగే ఆయిల్‌ఫెడ్ కంపెనీకి ఖమ్మంలో 7,500 ఎకరాలు లక్ష్యం కాగా 1,600 ఎకరాల్లోనే సాగైంది. లక్ష్యం 11,500 ఎకరాల్లో కేవలం 2,600 ఎకరాల్లోనే సేద్యం చేశారు. జనగామ, గద్వాల, యాదాద్రి, మహబూబాబాద్, నారాయణపేట, సిద్దిపేట జిల్లాల్లో 36వేల ఎకరాల సాగుకు గాను 33,960 మంది రైతులు పేర్లు నమోదు చేయించుకున్నా కేవలం 4,674 మంది మాత్రమే పంట వేశారు. ప్రియూనిక్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థకు నిర్దేశించిన 17,600 ఎకరాలకు గాను కేవలం 1995 ఎకరాల్లో మాత్రమే సాగు చేసింది. పతంజలి ఫుడ్స్ నల్లగొండ, సూర్యాపేటలో 7,500 ఎకరాలకు 1,471 ఎకరాల్లోనే సాగు చేశారు. ఇలా లక్ష్యానికి దూరంగా సాగు జరుగుతోంది. కంపెనీలు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవడంలో విఫలమవుతున్నాయన్న అభిప్రాయం ఉంది.

సాగు లక్ష్యాన్ని సాధిస్తాం.. : మధుసూదన్, ఖమ్మం జిల్లా ఉద్యాన అధికారి

వచ్చే ఏడాది మార్చి వరకు సమయం ఉంది. కాబట్టి నిర్దేశిత సాగు లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నాం. రైతులకు డ్రిప్ ఇరిగేషన్, అంతరపంటల సాగుకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. మొక్కలు అందుబాటులో ఉంచాం. క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది లక్ష్యాన్ని సాధించగలమనే నమ్మకంతో ఉన్నాం.

వరంగల్ నగరం సుస్థిరాభివృద్ధి సాధించాలి

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- జిల్లాల అభివృద్ధిని వివరించిన వరంగల్, హన్మకొండ కలెక్టర్లు
- గవర్నర్‌ను సన్మానించిన మంత్రి 'పొంగులేటి'



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. బుధవారం హన్మకొండ కలెక్టరేట్‌లో హన్మకొండ, వరంగల్ జిల్లాల అభివృద్ధిపై కలెక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో జిల్లా ముందుండాలన్నారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా సౌర విద్యుత్‌ను వినియోగించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల తీరు తనను ఆకట్టుకుందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించడం తనను ఆకట్టుకున్నదని తెలిపారు. నగరంలోని ఆస్పత్రులు ఎంతో పరిశుభ్రంగా ఉన్నాయని తెలిసి చాలా సంతోషం కలిగిందన్నారు. సౌర విద్యుత్ విషయం ప్రస్తావన సమయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందిస్తూ.. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైతులకు ఉచిత విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వివరించారు.

ఈ విషయమై రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. అంతకుముందు హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద.. జిల్లాల్లో చారిత్రక దేవాలయాలు, ప్రదేశాలు, పార్కులు, స్మార్ట్ సిటీ, జాతీయ రహదారులు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విపత్తుల నిర్వహణ, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, ప్రతిపాదిత కూరగాయల మార్కెట్, పారిశుద్ధ్య నిర్వహణ, బయో మైనింగ్ ప్లాంట్, కాళోజీ కళాక్షేత్రం, ఎంజీఎం ఆస్పత్రి, ఐసీడీఎస్, ఎనుమాముల మార్కెట్ తదితర అంశాలతోపాటు విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు. వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. కాగా, సమీక్ష అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో మంత్రి అనసూయ సీతక్క, శాసనమండలి వైస్ చైర్మెన్ డాక్టర్ బండా ప్రకాశ్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, సంధ్యారాణి, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



- రూ.26వేల కనీసవేతనం అమలుచేయాలి
- తెలంగాణ ఐకేపీ వీవోఏల ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో.. పలు జిల్లాల్లో కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు

నవతెలంగాణ-విలేకరులు

రాష్ట్రంలో వీవోఏలుగా పనిచేస్తున్న అందరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ. 26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తెలంగాణ ఐకేపీ వీవోఏల ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో వీవోఏలు నిరసనలు తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని డీఆర్‌డీఏ పీడీ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం ఏపీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐకేపీ వీవోఏల ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సీహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడారు. అర్హత కలిగిన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులు, యూనిఫామ్, రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట వీవోఏలు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వీవోఏల సంఘం నాయకులు, సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 18వేల మంది వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల మరిన్ని పోరాటాలు తప్పవని హెచ్చరించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఏవో శంకర్‌కి, డీఆర్డీఏ ఏపీడీ జోజయ్యకి వినతిపత్రం ఇచ్చారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వీవోఏల సంఘం జిల్లా కార్యదర్శి ఏ రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాస్య బేగం మాట్లాడుతూ.. లో పనిచేస్తున్న ఐకేపీ, వీవోఏలకు రూ.25 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట పాల కేంద్రం నుంచి కలెక్టరేట్ వరకు వీవోఏలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టరేట్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వీఓఏలు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్‌డీఏ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.

చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
- ఎస్ఎఫ్ఐ జిల్లా సమరభేరి సైకిల్‌యాత్ర ముగింపు సభ



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సమరభేరి సైకిల్‌యాత్ర బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణానికి చేరింది. యాత్రకు విద్యార్థులు స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన ముగింపు సభలో ఎమ్మెల్సీ మాట్లాడారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఎనలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. వారం రోజులుగా విద్యారంగ సమస్యలపై 600 కిలోమీటర్లు సైకిల్‌యాత్ర నిర్వహించిందని, ఈయాత్రలో పాల్గొన్న నాయకులను అభినందించారు. నాలుగేండ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులు కావాల్సినంత కేటాయించకపోవడంతో ప్రభుత్వ విద్యారంగం ఎలా బలపడుతుందని ప్రశ్నించారు. నిధులు లేక ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అత్యవసరమని, ఈ కళాశాల కోసం గతంలో పోరాటం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లావుడ్య రాజు, చింతల శివ, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకష్ణ, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్రకమిటీ సభ్యులు బోదాసు వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, ఈర్ల రాహుల్, వేముల నాగరాజు, కాసుల నరేశ్, జిల్లా కమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్, ఈర్ల కార్తీక్, నరేందర్, మహేశ్, సాయి, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి అక్రమ నిర్మాణాలపై నిగ్గు తేల్చాలి

- ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,మర్రి రాజశేఖరరెడ్డిల అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి : హైడ్రా కమిషనర్‌కు తోటకూర వజ్రేష్ యాదవ్ వినతి
- పరిశీలిస్తామన్న కమిషనర్ రంగనాథ్



నవతెలంగాణ-బోడుప్పల్

చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించి వాటిని కాపాడాలని కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. బుధవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి మేడ్చల్ మండలం నల్లకుంట చెరువు సర్వే నెంబరు 33లోని 13 ఎకరాల్లో మల్లారెడ్డి సీఎంఆర్ మెడికల్ కాలేజీ, సూతారి చెరువు సర్వే నెంబరు 46లోని 29 ఎకరాల విస్తీర్ణంలో సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీ, కోమటికుంట సర్వే నెంబర్ 647లోని 20 ఎకరాల్లో మల్లారెడ్డి యూనివర్సిటీ, నిలా చెరువు సర్వే నెంబరు 428లోని 5.30 ఎకరాల భూమిని కబ్జా చేసి అపర్ణ నిర్మాణాలు, సర్వే నెంబరు 29లో 14.03 ఎకరాల భూమిని కబ్జా చేసి కమర్షియల్ నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు. అలాగే, మల్కాజిగిరి ఎమ్మెల్యే, మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖరరెడ్డి కూడా పలు చెరువులు, కుంటలు కబ్జా చేసి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఘట్‌కేసర్ మండలంలోని వెంకటాపూర్‌లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అనురాగ్ విద్యా సంస్థలు, నీలిమ హాస్పిటల్ కూడా చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. పూడూరులో బీజేపీ నేతకు చెందిన అల్లుడు చెరువును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని చెప్పారు. ఈ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు స్పందించిన కమిషనర్.. పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

భారీగా రిజిస్ట్రేషన్ల ఆదాయం

- 2014-15లో రూ. 2,746 కోట్లు
- 2023-24లో రూ.14,588 కోట్లు
- అత్యధికంగా రంగారెడ్డి జిల్లా నుంచే
- అత్యల్పంగా కుమ్రంభీమ్-ఆసిఫాబాద్
- సర్కారుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నివేదిక



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం పదేండ్ల కాలంలో భారీగా పెరిగింది. అదే సమయంలో దస్తావేజులు సైతం అత్యధికంగా అవుతున్నాయి. 2014-15లో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం రూ.2,746 కోట్లు ఉంటే., 2023-24కు వచ్చేసరికి రూ.14,588 కోట్లకు పెరిగింది. ఒక్క కరోనా ఏడాదిలో తప్ప మిగిలిన కాలంలో వద్ధి కనిపించింది. అదే డాక్యుమెంట్ల విషయానికొస్తే అప్పుడు 8.27 లక్షల మేర రిజిస్ట్రేషన్లు కాగా, గతేడాదికి ఆ మొత్తం 18.41 లక్షలకు చేరాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తమ వార్షిక నివేదికను తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. దీని ప్రకారం పోయిన ఏడాది ఎన్నికల సంవత్సరం కావడంతో అంతకు ముందు సంవత్సరం (2022-23)తో చూస్తే వ్యవసాయ సంబంధ డాక్యుమెంట్లు లక్ష మేర తగ్గాయి. అదే నాన్ అగ్రికల్చర్ విషయానికొస్తే పెద్దగా మార్పు లేదు. పోయినేడు వ్యవసాయేతర ఓపెన్ ప్లాట్లపై జనాలు ఎక్కువ అమ్మకాలు, కొనుగోళ్లు చేశారు. మొత్తంగా 10.50 లక్షల మేర దస్తావేజులు జరిగితే అందులో 3.91 లక్షలు ఓపెన్ ప్లాట్లు, 1.03 లక్షలు ఇండ్లు, ఫ్లాట్లకు 94,884, ఇక వ్యవసాయానికి సంబంధించి 4.60 లక్షల దస్తావేజులు చేసుకున్నట్టు నివేదికలో పేర్కొన్నారు. ఎక్కువగా ఆదాయం తెచ్చిపెడుతున్న జిల్లాల్లో రంగారెడ్డి జిల్లా ముందుస్థానంలో ఉన్నది. ఆ తరువాత మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలు ఉన్నాయి.

రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో 2023-24లో అగ్రికల్చర్, నాన్ అగ్రికల్చర్ కలిపి రూ.4798 కోట్ల ఆదాయం వచ్చింది. ఇక అత్యల్పంగా రూ.13 కోట్ల ఆదాయంతో కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఉన్నది. గత ఏడాది ఒక్క హెచ్ఎండీఏ పరిధిలోనే నాన్ అగ్రికల్చర్ కింద రూ.7476 కోట్లు వచ్చింది. ఎక్కువ ఆదాయం వస్తున్న టాప్ 30 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో మొదటిస్థానం రంగారెడ్డి జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఉంది. ఆ తరువాత గండిపేట నిలిచింది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయంలో దక్షిణ భారతదేశంలో తెలంగాణ నాలుగో స్థానంలో ఉండగా, ముందు మహారాష్ట్ర ఉంది. ఆ తరువాతి స్థానాల్లో కర్నాటక, తమిళనాడు ఉన్నాయి. తెలంగాణ కంటే తక్కువ ఆదాయం ఏపీలో వచ్చినట్టు నివేదికలో పేర్కొనడం గమనార్హం.